RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

epaper.telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న   కరీంనగర్   సంపుటి : 17   సంచిక : 77   శుక్రవారం, జూలై 04, 2025,   పేజీలు -20   వెల : 5/-

## పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా

### ఎమ్మెల్సీ కవితకు మహేశ్ గౌడ్ చురకలు

**హైదరాబాద్,తెలంగాణ దినపత్రిక :** ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు.




- పెట్టుబడుల ఆకర్శణలో ముందున్న తెలంగాణ
- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్





**రంగారెడ్డి,తెలంగాణ దినపత్రిక :** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మిగతా 2లో...

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు



**న్యూఢిల్లీ,తెలంగాణ దినపత్రిక :** భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ ద్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం మిగతా 2లో...

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

- ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ
- వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు




**హైదరాబాద్,తెలంగాణ దినపత్రిక :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. మిగతా 2లో...

## బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**హైదరాబాద్,తెలంగాణ దినపత్రిక :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి-బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ మిగతా 2లో...



## పైరసీపై కఠిన చర్యలు

- ఫ్డీసీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు

**హైదరాబాద్,తెలంగాణ దినపత్రిక :** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టటెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందు కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ మిగతా 2లో...

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్



- ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు

**హైదరాబాద్,తెలంగాణ దినపత్రిక :** తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్ మెంట్ ఇచ్చారు. మిగతా 2లో...

## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**శ్రీనగర్,తెలంగాణ దినపత్రిక :** కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచు లింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మార్గాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది.3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు. అనంతనాగ్ లోని పహల్గాం లో నున్వాల్ శిబిరం నుంచి 48 కిమీ రూటు నుంచి, సెంట్రల్ కశ్మీర్ లోని గండెర్‌బాల్ సోనామార్గ్ మిగతా 2లో...

## అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం

- దుండగుల కాల్పుల్లో నలుగురు హతం



వివరాలు 2లో

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

- చికిత్స కోసం యశోదాలో చేరిక



**హైదరాబాద్,తెలంగాణ దినపత్రిక :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధ‌ప డుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని మిగతా 2లో...

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త




- టీచర్ ప్రమోషన్ల గిర్ష్ట వయోపరిమితి పెంపు

**హైదరాబాద్ తెలంగాణ దినపత్రిక :** అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్ల దాటిన హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేసింది. మిగతా 2లో...

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు



**హైదరాబాద్,తెలంగాణ దినపత్రిక :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్ర రావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

## బాలి సమీపంలో సముద్రంలో ఫెర్రీ మునక

- 43 మంది గల్లంతయినట్లు వెల్లడి



వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

(మొదటి పేజీ తరువాయి)

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయం లో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరా లు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్ర ంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపిక య్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్ల లో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగను ంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోకో విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైరదాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు

## పైరసీపై కఠిన చర్యలు

ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొ ంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ÷-లనైన్ అనుమతుల ప్రొసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్బంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

## బాలి సమీపంలో సముద్రంలో ఫెర్రీ మునక

### - 43 మంది గల్లంతయినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై3 :** ఇండోనేసియాలోని బాలి సమీపంలో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మతి చెందగా.. 43 మంది గల్లంతయ్యారు. 20 మందిని సహాయక సిబ్బంది రక్షించారు. ప్రమాద సమయంలో అందులో 65 మంది ఉన్నట్లు గుర్తించారు. 22 వాహనాలు, 14 ట్రక్కులను అది మోసుకెళ్తున్నట్లు తెలిసింది. తూర్పు జావాలోని కెటాపాంగ్ పోర్టు నుంచి బయలుదేరిన అరగంటకే ఈ ప్రమాదం జరిగింది. 50 కిలోమీటర్ల దూరంలోని గిలిమనుక్ పోర్టుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)



చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళు లర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదాయాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యట నలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశో ధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

(మొదటి పేజీ తరువాయి)




మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరి ంచారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతు న్నాయని చెప్పారు.మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎ స్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

ఏరియా14 కిమీ బల్తాల్ రూటు నుంచి గురువారం తెల్లవారు జామున బయలుదేరారు. యాత్రి కులు 'భంభం బోలే.. హరహరమహాదేవ్' నినాదాలతో ముందుకు సాగారు. ముందుగా భరించలేని వాతావరణంలో కష్టతరమైన మార్గం ఉన్నా వారి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది. యాత్రికులు తమకు కట్టుదిట్టమైన భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యాత్రి కులతోపాటు కేంద్ర మంత్రి శోభ కరంద్లజే కూడా బల్తాల్ రూటులో బయలుదేరారు. బుధవారం జమ్ము లోని భగవతి నగర్ శిబిరం నుంచి మొదటి బ్యాచ్ 5892 మంది యాత్రికులు బయలు దేరారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. యాత్రికులు మధ్యాహ్నం కశ్మీర్ లోయకు చేరుకోగానే అధికారవర్గాలు, స్థానికులనుంచి వారికి ఘనమైన స్వాగతం లభించింది. గత ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడిలో 22 మంది తుపాకీ కాల్పులకు బలైపోయిన దుర్ఘటన దృష్ట్యా భక్తులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉండేందుకు గట్టిభద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీస్, పారామిలిటరీ విభాగాల నుంచి వేలాది మంది భద్రత సిబ్బందిని నియమించారు.

## అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం

### దుండగుల కాల్పుల్లో నలగురు హతం

**న్యూయార్క్,జులై 3:**అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం రేగింది. బుధవారం చికాగోలోని రివర్ నార్త్ ప్రాంతంలోగల ఆర్టిస్ లాంజ్ అనే నైట్ క్లబ్ వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా సుమారు 14 మంది గాయపడ్డారు. రాత్రి సుమారు 11 గంటల సమయంలో వాహనంలో క్లబ్ ముందు నుంచి వెళ్లిన కొందరు అక్కడున్న జనాలపై కాల్పులు జరిపి పారిపోయారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్లు చికాగో పోలీసులు ధ్రువీకరించారు. సుమారు 25 ఏళ్ల వయసున్న ఇద్దరు యువకులు, మరో ఇద్దరు యువతులు మృతిచెందినట్టు తెలిపారు. గాయపడ్డ వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని అన్నారు. అనుమానితుల సమాచారం తెలిసిన వారు వెంటనే తమను సంప్రదించాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక కాల్పులకు కారణమేంటో కూడా ఇంకా తెలియరాలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకునేందుకు పోలీసులు ఘటనాస్థలం సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనాల ఆధారంగా ఘటన మూలాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక నైట్‌లైఫ్‌కు ప్రసిద్ధి గాంచిన రివర్ నార్త్ ప్రాంతంలో తాజా కాల్పుల ఘటన కలకలానికి దారి తీసింది.

## బెడిసికొట్టిన పసికందు అమ్మకం వ్యవహారం

### డబ్బుల దగ్గర తేడా రావడంతో పోలీసులకు తల్లి ఫిర్యాదు

**నిజామాబాద్,జూలై3:**నవ మాసాలు మోసి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఓ తల్లి ఆ పసి కందును అమ్మకానికి పెట్టింది. పురిటి నొప్పుల బాధ తగ్గక ముందే ఆ పసి కందును తన పొత్తిళ్లు దూరం చేసింది. కానీ బేరం బెడిసి కొట్టడంతో కన్న తల్లి ఎదురు తిరిగింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సాక్షిగా సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది గంటల వ్యవధిలో కథకు సుఖాంతం ఇచ్చారు. మొత్తం ఈ వ్యవహారంలో ప్రియుడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిజామాబాద్ నగరంలోని నాగారం మూడువందల క్వార్టర్స్‌లో ఉండే ఓ మహిళ డెలివరీ కోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరింది. మూడు రోజుల క్రితం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లడానికి కొద్ది గంటల ముందే నవ మాసాలు మోసిన తల్లి ప్రియుడి ఒత్తిడితో కర్కషంగా మారింది. ఆ పసికందును అమ్మడానికి సిద్దమైంది. ఓ ముఠాతో రెండు లక్షల రూపాయలకు విక్రయించడానికి ఒప్పందం చేసుకుంది. ఆమె ప్రియుడు నజీర్ మధ్యవర్తిత్వం వహించాడు. పూలాంగ్‌కు చెందిన భార్యభర్తలు పసికందును కొనుగోలు చేశారు. అయితే రెండు లక్షలు ఇస్తామని నమ్మబలికిన ముఠా లక్ష రూపాయలు ఇచ్చి చేతులేత్తేసింది. దీంతో ఆ తల్లి ఎదురు తిరిగి జనరల్ ఆస్పత్రిలో సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. నేరుగా సమీపంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది.

## ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ,జూలై 3:**ఢిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం సెంటర్ లోని ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఎనిమిద్ఫ్గ÷ర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసినట్లు ఢిల్లీ్గ÷ర్ సర్వీసెస్ (ఆఈ÷ూ) అధికారి తెలిపారు. 'మధ్యాహ్నం 3.34 గంటలకు ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో పేలుడు సంభవించి మంటలు చెలరేగినట్లు మాకు కాల్ వచ్చింది.

## యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతే కారణం

### నిల్వ, సరఫరా ప్రణాళికలో వైఫల్యం
### వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం దారుణం
### మండిపడ్డ బిజెపి ఎంపి డికె అరుణ

**హైదరాబాద్,జులై 3:** రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతలే కారణమని బిజెపి ఎంపి డికె అరుణ మండిపడ్డారు. కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో చెప్పాలని అన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహాలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు. రైతుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బస్తాకు రూ.2,236, డీఏపీ బస్తాకు రూ.2,422 సబ్సిడీ ఇస్తోంది. ఒక్క ఎకరా రైతుకు ఒక పంటకు రూ.9,31 6 విలువైన ఎరువుల సబ్సిడీ లభిస్తోందన్నారు. ఏడాదికి రెండు పంటలు పండిస్తే రూ.18,632. దీనికి తోడు పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 కలిపి మొత్తంగా రూ.24,632 మద్దతు కేంద్రం అందిస్తోందని వెల్లడించారు. ఇంతటి మద్దతు అందిస్తున్న కేంద్రంపై తప్పుగా ఆరోపణలు చేయ డం, రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు ఎరువుల కొరత అనేదే లేదు. రాష్ట్ర ప్రభుత్వం సప్లై చైన్‌లో వైఫ ల్యం, అవినీతి, చొరవలేని పాలన కారణంగా రైతులకి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మరోవైపు రూ.268కే ఇవ్వాల్సిన యూరి యాను అధిక ధరకు, రూ.1311కే ఇవ్వాల్సిన డీఏపీను అదనంగా ధర వసూలు చేస్తూ విక్రయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోచుకుం టోందన్నారు.

## రాజరాజేశ్వరి దేవికి ఒడి బియ్యం, చీర, సారే సమర్పణ



**వేములవాడ జులై 3 తెలంగాణ దినపత్రిక** :సూర్యాపేట్ త్రిశక్తి వనిత గ్రూప్ మహిళ సభ్యులు 150 మంది వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరీ దేవికి ఒడి బియ్యం, చీరే, సారే, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించారు. అనంతరం స్వామి వారి భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేద పండితులు మహిళలకు ఆశీర్వచనం అందజేశారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి వేద పాఠశాలలో చతుర్వేద స్మార్త పరీక్షలు

**వేములవాడ జులై 3 తెలంగాణ దినపత్రిక** :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్టు నిర్వహణలో వేద పాఠశాలలో చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 3 నుంచి 6వ తేదీ వరకు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించనున్నట్టు వారు పేర్కొన్నారు.




## వేములవాడ హుండీ ఆదాయం లెక్కింపు



**వేములవాడ జులై 3 తెలంగాణ దినపత్రిక** :వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. లెక్కింపు సందర్భంగా హుండీలో మొత్తం రూ.3,87,817 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ బి.శ్రీనివాస్ ఆలయ ఈవో యన్.శ్రీనివాస్, జీ.మహేందర్ పాల్గొన్నారు.

## ఇంటికి వెళ్తూ ప్రాణాలు కోల్పోయిన ఫిలింనగర్ ఎస్సై





**సంగారెడ్డి జులై 3 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం** :సంగారెడ్డి జిల్లా చేర్యాల విలేజ్ గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిలింనగర్ ఎస్సై రాజేశ్వర్ గౌడ్ మృతి చెందారు. రాజేశ్వర్ గౌడ్ బాల్కంపేటలో బందోబస్తు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో ఆయన కారు లారీని వెనకనుంచి ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. రాజేశ్వర్ గౌడ్ ఫిలింనగర్ ఎస్సైగా వారం రోజుల క్రితమే జై నైనారని తెలిపారు. రాజేశ్వర్ స్వస్థలం సంగారెడ్డి లోని చాణక్యపురి కాలనీ అని తెలిసినది. ఆయనకు భార్యా పిల్లలు మరియు వారి నాన్న కూడా ఉన్నట్లు సమాచారం తెలిసింది. ఈ ప్రమాదంలో రాజేశ్వర్గౌడ్ మృతి చెందడంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. కాలనీవాసులందరూ బ్రిక్ బంతి చెందారు ఆ నోట ఈ నోట మరణం ఎటు నుంచి వస్తుందో తెలియదు కానీ రాజేశ్వర్ గౌడ్ రాత్రి చనిపోవడం కాలనీవాసులందరూ సమయుక్తమయ్యారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి : మాజీ ఎం పి టి సి భరత్ నాయక్

**మఠంపల్లి జూలై 03(తెలంగాణ పత్రిక) :** చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా జూలై 08న మంగళవారం ఒకే రోజు సీత్ల భవాని( గోర్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామ మాజీ ఎం పి టి సి బి. భరత్ నాయక్ కోరారు. లంబాడీలు జరుపుకోనే మొదటి పండుగ,ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండా లని,గోసంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం కానీ రెండవ మంగళ వారం కానీ ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారామ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రాల్(మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల,జాతి పెద్దల, కుల పెద్దల,కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని,కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని నిరూపించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని భరత్ నాయక్ కోరారు.



## వేములవాడలో నేతన్నల సంబరాలు 33 కోట్ల రుణ మాఫీకి కృతజ్ఞతగా పాలాభిషేకం



**వేములవాడ, జూలై,03, తెలంగాణ పత్రిక** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులపై చూపిన సనుభూతి ప్రజలు హర్షంగా స్వాగతిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులకు రూ.33 కోట్లు రుణమాఫీ చేసిన తెలంగాణ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ వేములవాడ పట్టణంలో ఆనందోత్సవాలు నిర్వహించారు.వేములవాడ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక నేతన్నలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలి సభ్యులు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. రుణభారం నుండి విముక్తి లభించడంతో నేతన్నలు ఆనందానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ప్రోత్సాహక కార్యక్రమాలు అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జులై 3 :** సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతారం గ్రామం లో గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ గీత మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.





యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.

గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ కాలనీ లో పారిశుద్ధ్య కార్మికులు తీసిన పూడికను తొలగించ కుండా మోరి దగ్గర వదిలేసిన దృశ్యం

- **కార్యదర్శి గారు జర చూడండి సారు పూడికను తీశారు ఎత్తడం మర్చిపోయారు**

**వాంకిడి జూలై 3 (తెలంగాణ పత్రిక):-** మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో పారిశుద్ధ్యం లోపించింది. పారిశుద్ధ్య కార్మికులు గత 20 రోజుల క్రితం మోరి నుంచి తీసిన పూడికను ఎత్తడం మర్చిపోయారు.దాదాపుగా నెల గడుస్తు న్నా కాని తీసిన చెత్త మొత్తం అలానే ఉన్నదని, వెంటనే చెత్తను తొలగించాలని స్థానికులు మండిపడుతున్నారు. వర్షానికి చెత్త తడిసి ఘోరంగా దుర్వాసన వస్తుందని, చెత్త ఉండటంతోవిపరీతంగా



ఈగలు మరియు దోమలు పెరుగుతున్నాయి. దోమల వలన చుట్టుపక్క వాళ్ళకు మలేరియా, టైఫాయిడ్ మరియు డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అని కాలనీ వాసులు వాపోయారు. అలాగే నెల రోజు ల నుండి కాలనీలోని గల్లీలో కొన్ని వీధి దీపాలు రాత్రిపూట వెలగడం లేదని , ఆ సమయం లో బయటకు వెళ్ళాలంటే చాలా భయంగా ఉన్నదని, పని చేయని వీధి దీపాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త దీపాలు అమర్చాలని కాలనీవాసులు అన్నారు. కావున వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి గారు స్పందించి కాలనీలో ఉన్నా సమ స్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.

# వేములవాడలో అఖిల భారత వేద శాస్త్ర సదస్సు

- **చతుర్వేద స్మార్త పరీక్షల ప్రారంభానికి హాజరైన రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి**

**వేములవాడ జులై 3 తెలంగాణ దినపత్రిక** :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో, దేశవ్యాప్తంగా మొట్టమొదటిసారిగా శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ సదస్సులో భాగంగా, దేశవ్యాప్తంగా వేద విద్యాభ్యాసం చేస్తున్న పండితుల కోసం చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. ఈ పరీక్షల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి హాజరయ్యారు. అనంతరం వారు శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు:**"దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణలో, అది కూడా వేములవాడలో నిర్వహించడం ఎంతో గర్వకారణం. శ్రీ రాజన్న ఆశీస్సులతో ఆలయ విస్తరణ, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే మొదటి దశలో రూ.150 కోట్లు కేటాయించాం. త్వరలోనే వేములవాడలో అధునాతన గోశాల కూడా నిర్మించనున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో 40 ఎకరాల స్థలం కేటాయించాం. వేద యూనివర్సిటీ స్థాపన విషయమై సీఎంని ఇటీవల అసెంబ్లీలో కోరిన విషయం తెలిసిందే.

**పీఠాధిపతి స్వామి మాటల్లో:** "శ్రీ రాజరాజేశ్వర ఆలయం ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం. ఇక్కడ వేద సదస్సులు, పండితుల సమావేశాలు జరగడం శుభ సూచకం. భక్తులకు మెరుగైన వసతులు కల్పించే ప్రయత్నాలు అభినందనీయం.
ఆలయ విస్త రణ కార్యక్రమం విఫలమవకుండా పూర్తి కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం."

# 9న కార్మిక, కర్షక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాంలి

**తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్తంగా ఖర్చుతో సమానమైన జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగ ఉపేందర్ సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్ అన్నారు. కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్ లోని సిపిఎం కార్యాలయంలో దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయడం కోసం జాయింట్ యాక్షన్ సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా %ూxుఖజ% జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, %జxుఖ% జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటినీ రద్దుచేసి యజమానులకు ఎన్డీఏ ప్రభుత్వం తీసు కొస్తున్న నాలుగు లేబర్



కోడులను రద్దు చేయాలని కోరుతూ జూలై 9 జరిగే సమ్మెలో జిల్లా అన్ని రకాల కార్మికులుపాల్గొని జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని విధాన్నిపని దినాన్ని 12 గంటలకు పొడిగించడం, సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగవు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెలో కొమురం భీమ్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు. ప్రభుత్వాల విధా నాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడి దారులకు పారిశ్రామికవేత్తలకు రుణ మాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు 24 గంటల పాటు వైద్య సదుపాయాలు ప్రజలకు అందిస్తున్న స్కీం ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అనేక సంవత్సరాలుగా ప్రజలకు సౌకర్యాలు అందిస్తున్న అంగనివాడి, ఆశ,మధ్యాహ్నం భోజనంలను ప్రభుత్వ2 కార్మికులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీజిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, సత్తయ్య, సిఐ టియు నాయకులు తోట సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

## పాశ మైలారం సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటనలో గాయపడిన వారికి చేయూతగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన

- **కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్ల శేఖర్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 03,(తెలంగాణ పత్రిక):** ఇటీవల పాశ మైలారం లోని సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటన లో తీవ్రంగా గాయపడి హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మదిన గూడా లో గల ప్రణం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న
క్షతగాత్రులను పరామర్శించి, ప్రణం ఆసుపత్రి వైద్యులను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్ల శేఖర్ రెడ్డి,ఈ సందర్భంగా కాట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ పాశ మైలారం సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటన దురదృష్టకరమని, తీవ్ర విచారం వ్యక్తం చేస్తు తనన్ను తీవ్రంగా కలిచివేసింది అని కాట్ల శేఖర్ రెడ్డి, తెలిపారు,
ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఆశాభావం వ్యక్తం చేస్తూ,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరగాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని, దీనిపై ఆరోగ్య శాఖ



పర్యవేక్షించాలని కాట్ల శేఖర్ రెడ్డి, కోరుతూ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు చేయూతగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందించారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్ల శేఖర్ రెడ్డి..

## మండల బిజెపి నూతన కార్యవర్గం నియామకం

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదేశాలనుసారం మండల అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులుగా దుంపటి ఎల్లెందర్, శీతల మోహన్, బిద్ధి నర్సింలు,ఇర్రి గణేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు తోట్ల మల్లేష్ యాదవ్, నామాపురం విగ్నేష్ గౌడ్, కార్యదర్శులు కావేటి దుర్గేష్ యాదవ్, ఎస్ దేవరాజు, తోక స్వామి, బురవేణి మహేష్ యాదవ్ తోపాటు 23 మంది కార్యవర్గ సభ్యులను నియమిస్తున్నట్లు రమేష్ తెలిపారు నూతనంగా నియామకమైన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ తమపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో కాషాయ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తామని
తమ ఎన్నికకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,
మండల అధ్యక్షులు కోడే రమేష్ తో పాటు సీనియర్ నాయకులకు తోటి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు


జై హింద్! జై భారత్ !!
భారతీయ జనతా పార్టీ
గంభీరావుపేట మండల శాఖ
రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ రాష్ట్రం
BHARATHIYA JANATHA PARTY
కోడె రమేశ్
మండల అధ్యక్షులు
సెల్: 9866532374
koderamesh11@gmail.com
తేది: 3-07-2025
పత్రిక ప్రకటన
తేది:02-07-2025 రోజున భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ కార్యవర్గాన్ని గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ రెడ్డబోయిన గోపి గారి ఆదేశానుసారం ఈ క్రింది విధంగా కార్యవర్గ నియామకం కార్యవర్గ నియామకం చేయనైనది.
ఉపాధ్యక్షులు : 1) దుంపటి ఎల్లెందర్ 2) శీతల మోహన్ 3) బిద్ది నర్సింలు 4) ఇర్రి గణేష్ రెడ్డి
ప్రధాన కార్యదర్శి 1) తోట్ల మల్లేష్ యాదవ్ 2) నామాపురం విగ్నేష్ గౌడ్
కార్యదర్శులు 1) కావేటి దుర్గేష్ యాదవ్ 2) ఎస్ దేవరాజు 3) తోక స్వామి 4) బూరవేని మహేష్ యాదవ్
కోశాధికారి. గుర్రం నాగరాజు గౌడ్
మరియు 23 మంది కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది. ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది.
కోడె రమేశ్
బిజెపి మండల అధ్యక్షులు
గంభీరావుపేట

# మహాలక్ష్మి టికెట్ మగవారి దగ్గర వసూలు

- పేరు ఉచితం వసూల్ డబుల్
- గుడిహత్నూర్ నుంచి ఆదిలాబాద్ వరకు ఏకంగా రూ. 20 పెంపు
- ఆర్టీసీ టికెట్ల భారీ పెంచడాన్ని తీవ్రంగా ఖండించినలిబీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ– జులై 03 :– ఒక్క ప్రయాణికుడికి 3 సంవత్సరాలు ఈ ప్రభుత్వంలో రూ. 43,200/– అధిక భారం ఒక్క ప్రయనికుడికే రూ. 43,200/– భారం అయినప్పుడు రాష్ట్రంలో ఎన్నో లక్షల మంది ప్రయాణికులు ఉన్నారు వారిపై ఎంత పడుతుంది.ఇటీవల పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుకే ఉచిత బస్ టికెట్ చేసి మహిళల టికెట్లను మగవారిపై వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు గతంలో రూ. 30 ఉన్న టికెట్టును ఇప్పుడు ఏకంగా రూ. 20 పెంచి రూ. 50 వసూలు చేస్తున్నారని ఇది మహిళల పేరిట ఉచితం అని మగవారి దగ్గర ఇద్దరి డబ్బులను వసూలు చేస్తున్నారని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు ప్రతీ రోజు సుమారు 200 మంది ప్రయాణిస్తే ఒక్కో వ్యక్తిపై రోజుకు రూ. 40/– నెలకు రూ. 1200/– సంవత్సరానికి రూ. 14,400/– 3 సంవత్సరాలకు రూ. 43,200/– ఒక వ్యక్తిపై భారం పడగా సుమారు 200 మంది మాత్రమే ప్రయాణిస్తే రూ. 8,640,000/– ఈ ప్రభుత్వం అదనంగా భారం వేస్తుందని మండిపడ్డారు. ఒక్క ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకే 200 మంది ప్రయాణికులు అయితే ఆదిలాబాద్ జిల్లాలో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారు, రాష్ట్రం మొత్తంలో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారు. ఇలా రాష్ట్రం మంతట ఎన్నో కోట్ల భారం అమాయకమైన ప్రయాణికుల మీద వేస్తుందని అని అన్నారు. ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు ఎలాంటి కొత్త టోల్ గెట్ రాలేదని, రాష్ట్రంలో ఎలాంటి డీజిల్ ధరలు పెరగలేదని అయిన బస్ చార్జీలు ఇంతటి పెద్ద మొత్తంలో పెంచి ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వానికి నిజంగా మహిళలకు ఉచిత బస్సు ఇచ్చే ఉద్యేశం ఉంటే మగవారిపై టికెట్లను పెంచి డబుల్ టికెట్లు వసూలు చేసి ఉండేది కాదని అన్నారు. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వ కపటి ప్రేమ బయటపడిందని అన్నారు. పెంచిన బస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# మౌళిక సదుపాయాలు కల్పించి అడ్మిషన్లు పెంచాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కే.హైమావతి





సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూలై 03 (తెలంగాణ పత్రిక):జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలు, గురుకుల జూనియర్ కళాశాలు, సంక్షేమ వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు సమకూర్చి విద్యార్థుల అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నుండి మంజూరైనా నిధులను కళాశాలలకు పెయింటింగ్, టేబుల్స్, డ్యూయల్ డెస్క, విండోస్ రిపేర్ చేయించుకోవాలని అధికారులకు తెలిపారు. ఇంజనీరింగ్ ఏజెన్సీ నిర్వహించే అన్ని పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. అత్యవసర తాగునీటి వసతి, మరియు మరుగుదొడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని ఇంజనీరింగ్ ఏజెన్సీ కావలసిన వాటికి ఎస్టిమేట్ తయారు చెయ్యాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి కళాశాలకు రావడానికి బస్ సౌకర్యం కోసం ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ అర్టిసి అధికారులతో సమావేశం నిర్వహించి కావలసిన రూట్ల కు బస్ సౌకర్యం మరియు కొన్ని కళాశాలలకు బస్ పరిధి పెంచే ఒదుకు నోట్ తయారు చేసి ఆయా రీజనల్ మేనేజర్ లెటర్ పెట్టాలని తెలిపారు. జూనియర్ కళాశాల మరియు అన్ని హాస్టల్ లలో అన్ని సౌకర్యాలు సమకూర్చి ఒక్క సీటు మిగలకుండా విద్యార్థులు చేరేందుకు చర్యలు తీసుకోవాలి. అధికారులు మరియు ప్రిన్సిపల్స్ విద్యార్థుల పట్ల మాన వీయ కోణంలో ఆలోచించాలని, గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ మరియు కొన్ని కళాశాలలో రాత్రి వేళల్లో ఆకతాయిలు చేరి మద్యం తాగుతూ, కిటికీలు, డోర్, టాయిలెట్స్ ఇతరత్రా ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని తెలపగా సీసీ కెమెరాల పిట్టింగ్ చేసు కోవాలని పోలీస్ అధికారులకు లెటర్ పెట్టీ పికెటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతలో రాజీపడవద్దని... కఠిన చర్యలు తీసు కో వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవీందర్ రె డ్డి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిబిసీడీవో నాగరాజమ్మ, డిఎస్సి డి ఓ కవిత, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటు కలకలం

- 8వ తరగతి విద్యార్థి నవనీత్ కాలుకు రెండు కాట్లు ఉండడంతో కోరుట్ల ఆసుపత్రికి తరలింపు
- కాటేసింది పామా విషపురుగా స్పష్టత లేకపోవడంతో అయోమయంలో విద్యార్థులు, పేరెంట్స్
- పాము కాటుకు గురైన విద్యార్థికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసిన వైద్యులు
- గత ఏడాది పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి. మరో ముగ్గురు విద్యార్థులకు తప్పిన ప్రమాదం





కోరుట్ల( తెలంగాణ పత్రిక) జూలై 3 :జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటు కలకలం సృష్టిస్తుంది. తాజాగా ఓ విద్యార్థి కాలుకు రెండు కాట్లు ఉండడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తుంది. రాత్రి డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్ళిన 8వ తరగతి విద్యార్థి నవనీత్ ను విష పురుగు కాటు వేసింది. కాలుకు నుంచి రక్తం కారడంతో వెంటనే టీచర్స్ కు సమాచారం ఇవ్వగా వెంటనే కోరుట్లలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాలుకు రెండు కాట్లు ఉండడంతో పాము కాటు వేసిందా లేక ఏదైనా విషపురుగు కుట్టిందా అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం ఆ విద్యార్థి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్లినప్పుడు ఏదో కుట్టినట్లు అనిపించిందని వెంటనే టీచర్స్ సమాచారం ఇచ్చానని విద్యార్థి చెబుతున్నారు. డాక్టర్ మాత్రం ఏమి కాటు వేసిందో స్పష్టత లేదని గతంలో జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకొని స్నేక్ బైట్ గా అనుమానిస్తూ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకున్నారు. తాజా ఘటనతో విద్యార్థులు పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు.

# ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీలో మాదిగలకు చోటు కల్పించకపోవడం అవమానం

- ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు





తెలంగాణ పత్రిక–బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ– జులై 03 :– ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం రోజునా జిల్లా కలెక్టర్ నియమించినఎస్సీ, ఎస్టీ, జిల్లా విజిలెన్స్ కమిటీలో ఐదుగురు సభ్యులకు 3 ఎస్టికి, 2 ఎస్సీకి ఇచ్చారు. మాకు అభ్యంతరం లేదు కానీ అందులో దళిత జనాభాలో మెజార్టీ మాదిగలకు అవకాశం కల్పించకుండా తీవ్రమైన అన్యాయం నిర్లక్ష్యం చేశారు. ఇది మా ఆవేదన..జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సాంఘిక అసమానతలతో నిత్యం ఏదో ఒకచోట కుల వివక్షకు,అన్యాయాలకు దౌర్జన్యాలకు, అవమానాలకు, ఈసడింపులకు, గురవుతున్నది క్రైమ్ గణాంకాల ప్రకారం మాదిగలే ఎక్కువ ఉంటారు.. మా వర్గాల పక్షాన ఆ యొక్క కమిటీలో చోటు కల్పించకుండా మా గొంతు వినిపించకుండా న్యాయం ఏ విధంగా చేస్తారో కలెక్టర్ సమాధానం చెప్పాలి..ఇందులో ఎస్టి లంబాడి సామాజిక వర్గం వారికి కూడా అవకాశం రాలేదు కారణమేంది. ఇకనైనా కమిటీలో అవకాశం కల్పించండి లేనిపక్షంలో కమిటీని పూర్తిగా రద్దు చేసి మరో మారు అందరికీ సామాజిక న్యాయం జరిగే విధంగా కమిటీని నియమించండి,, లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్యులకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తప్పకుండా ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నాము.. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ, మండల అధ్యక్షులు, చిట్టి రవి మాదిగ, జన్నారపు సాయి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజు మాదిగ, కాశీపాక విష్ణు మాదిగ, నల్ల గంగన్న మాదిగ, బరుకుంట ఎర్రన్న మాదిగ, దర్శనాల పోశెట్టి మాదిగ, సుంకే అనిల్ మాదిగ, ఆరెపల్లి రవి మాదిగ, గంగాధరీ గంగయ్య మాదిగ,ఆశన్న తదితరులు పాల్గొన్నారు..

# సిరిసిల్లలో ఆటో కార్మికుల భిక్షాటన

- సమస్యలు పరిష్కరించాలంటూ ప్ల కార్డులతో నిరసన





సిరిసిల్ల టౌన్ జూలై 3 (తెలంగాణ పత్రిక) :సిరిసిల్లలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆటో కార్మికులు కదం తొక్కారు. భిక్షాటన చేపట్టి ప్రభుత్వ తీరుపై ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ టి.యు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, అరచేతిలో వైకుంఠం చూపించి ఆటో కార్మికులను రోడ్డుపాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచిందని ఇప్పటివరకు ఆ హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆటో కార్మికులకు 24 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు జీవన ఉపాధి కోల్పోయి కుటుంబాన్ని పోషించుకోలేక ఇంటి కిరాయిలు కట్టలేక పిల్లల చదువులు చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఆటో ఫైనాన్స్ కట్టుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం వచ్చాక 142 మంది ఆటో కార్మికులు ఉపాధి కరువై ఆత్మహత్య చేసుకున్నారన్నారు. వీరికి 25 లక్షల రూపాయలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమానికి 1000 కోట్లు కేటాయించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 10 లక్షల బీమా సౌకర్యం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కనకం శ్రీనివాస్, సలీం, పులి నాగరాజు, గాండ్ల శ్రీనివాస్, చింత విక్కీ, మల్యాల దేవరాజ్, రేగుల రవి పాల్గొన్నారు.

## ఇప్పపెల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 3 :కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో గురువారం పలు సంఘుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు మహిళలు బోనాలతో ఊరేగింపుగా డప్పు చప్పులతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని బోనాలను , నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి ఏడు లాగ ఈ ఏడు కూడా వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని పోచమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకున్నారు పోత రాజుల విన్యాసాలు ఆకట్టుకుంటాయి ఈ కార్యక్రమంలో యాగండ్ల రమేష్ గౌడ్ , నరెందర్ రెడ్డి , నారాయణ, గ్రామస్తులు , వివిధ కుల సంఘాల సభ్యులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ప్రభుత్వం ఆరాటం తప్ప, ఇచ్చిన హామీల మీద లేదు

- బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్



వేములవాడ అర్బన్, జూలై, 03, తెలంగాణ పత్రిక :మద్య మానేరు జలాశయంలో ముంపునకు గురైన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ముంపు నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరించడం విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్ అన్నారు. అర్బన్ మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ పార్టీ నిర్వాసితులను నిండా ముంచిందని, ముంపు గ్రామాల్లో నిర్వాసితులకు అందాల్సిన పరిహారాలను ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ధజమెత్తారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నిర్వాసితులకు ఏదో చేస్తున్నట్లు భ్రమలు కల్పిస్తూ నిర్వాసితులను ఆదుకుంటామని చెప్పడం సిగ్గుచేటని, ఎన్నికల కోసం ఆడుతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆటలు ఇక సాగవని.ముంపు గ్రామాల ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకలు

- కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రేవ వి. యేసయ్య



కోదాడ : జూలై 03( తెలంగాణ పత్రిక ) :స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ కోదాడ నియోజకవర్గ ప్రెసిడెంట్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేసయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ క్రైస్తవ సువార్త నిమిత్తం యేసు ప్రభువు శిష్యులలో ఒకడైన తోమా మన దక్షిణ భారతదేశానికి క్రీస్తుశకం 52వ సంవత్సరంలో విచ్చేసి కేరళ తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో అనేకమంది సత్య సువార్తను బోధించి రోగులను బాగు చేసి దేశమంతా సువార్తను ప్రకటించాడు. మొదటి శతబ్దం 72లో హత సాక్షి అయిన ఇండియన్ క్రిస్టియన్ డే గా జరుపుకుంటున్నారు.ఈ సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ కోదాడ నియోజకవర్గ నాయకులు పాల్గొని క్రీస్తు కొరకు హత సాక్షులైన వారిని గురించి మాట్లాడి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు దైవజనులు యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ కోఆర్డినేటర్ రెవ సుందర్ రావు, కోదాడ నియోజకవర్గ సెక్రెటరీ రెవ. రాజేష్, కోదాడ పట్టణ ప్రెసిడెంట్ రేవ ప్రభుదాస్, అనంతగిరి మండల ప్రెసిడెంట్ రేవ. డానియల్, అసోసియేషన్ మెంబర్స్ రేవ. సామ్యేల్, రేవ నెహెమ్యా, యువరాజ్, బాబు మోజస్ ఇస్మాయిల్, కిరణ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్ కు శంకుస్థాపన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్ జూన్ 03 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలం చిట్టపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి నిధులు తో దాదాపు 1,50,000/– ఒక లక్ష యాబై వెల్ రూపాయలతో నూతన బోర్ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ , మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్ స్థానిక బీఆర్ఏస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి: మాజీ . సర్పంచ్. భూక్యా.అశ్వినీ. హిము.రాథోడ్



అక్కన్నపేట్ మండల్.జూలై 03(తెలంగాణ పత్రిక) : చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా జూలై 08న మంగళ వారం ఒకే రోజు సీత్ల భవాని( గోడ్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని సిద్దిపేటజిల్లా . అక్కన్నపేట. మండలం పంతులు తండా. గ్రామ మాజీ సర్పంచ్ . భూక్యా. అశ్వినీ. హెవము. రాథోడ్ .కోరారు. లంబాడీలు జరుపుకోనే మొదటి పండుగ,ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని,గోసంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం కానీ రెండవ మంగళ వారం కానీ ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారామ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రాల్(మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల,జాతి పెద్దల, కుల పెద్దల,కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని,కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని నిరూపించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని.భూక్యా.అశ్వినీ. హిము.రాథోడ్..కోరారు.

## మొగిలిపేటలో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు



**మల్లాపూర్ జులై 3 (తెలంగాణ పత్రిక)** :మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో గ్రామ దేవత నల్ల పోచమ్మకు ఘనంగా బోనాలు సమర్పించుకున్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జూలై మాసంలో పాడిపంటలు పశువులు పిల్లలు చల్లగా ఉండాలని నల్ల పోచమ్మకు బోనాలు సమర్పించుకుంటామని గ్రామాల్లో అంటు వ్యాధులు రాకుండా కాపాడాలని కోరుకున్నామని పలువురు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజుల విన్యాసాలు అల్లరించారు. దీనిలో గ్రామ యువకులు గ్రామ ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నాయకులతో జాతీయ నాయకుల సమావేశం

### తొలిసారి గ్రామస్థాయి నాయకులతో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి



**నంగునూరు, జులై 03 (తెలంగాణ పత్రిక)**:కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు గ్రామస్థాయి నాయకులతో శుక్రవారం హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో తొలిసారిగా గ్రామ స్థాయి నాయకులతో రే హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశానికి జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొంటారని వివరించారు. దేశంలోనే తొలిసారి గ్రామస్థాయిలో కాంగ్రెస్ జాతీయ స్థాయి అధ్యక్షుడు నిర్వహిస్తున్న ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గిరిజన మహిళా వసతి గృహం ఏర్పాటు వేయాలి



**నంగునూరు జులై 03 (తెలంగాణ పత్రిక)**: సిద్ధిపేట పట్టణంలో గిరిజన మహిళా వసతి గృహం(హాస్టల్) ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు భూక్యా బిక్షపతి నాయక్, ప్రొఫెసర్ హరిబాబు నాయక్, జి.పరశురామ్ నాయక్, మున్నా నాయక్, నితిన్ నాయక్, నవీన్ నాయక్ కోరారు. సిద్దిపేట పట్టణంలో గిరిజన మహిళా వసతి గృహం ఏర్పాటు చాలని కోరుతూ గురువారం సిద్దిపేట కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హైమవతిని కలిసి వినతిపత్రం అందించారు. సిద్దిపేట పట్టణంలో గిరిజన మహిళా వసతి గృహం లేకపోవడంతో గిరిజన విద్యార్థినులు చదువులకు దూరం అవుతున్నారని, ఉన్నత చదువులకు అవకాశం లేకుండా పోతోందని వాపోయారు. వెంటనే గిరిజన మహిళా వసతి గృహం మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హైమవతి గిరిజన మహిళా వసతి గృహం(హాస్టల్) ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని సిద్ధిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూక్యా బిక్షపతి నాయక్ తెలిపారు.

## ఎస్సై రమాకాంత్ నీ సన్మానించిన ఆటో యూనియన్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రమాకాంత్ ని గురువారం రోజున గంభీరావుపేట పట్టణ ఆటో యూనియన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఎస్సై ని కలిసిన వారిలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్, సుందరగిరి శంకర్, కిషన్, స్వామి, బాబా, బద్రి, శ్రీను, కర్నాల ఎల్లయ్య, పెండల బాలయ్య, నర్మాల శ్రీను తదితరులు ఉన్నారు

## వేములవాడ ఉప్పుగడ్డ వీధిలో మూల మలుపులో ముప్పు



**వేములవాడ, జూలై, 03 తెలంగాణ పత్రిక** :వేములవాడ పట్టణం ఉప్పుగడ్డ వీధిలో మూల మలుపులో పురాతనమైన జామే మజీద్ ఉంది దాని ముందు ఒక రాయి చెట్టు కలిగి ఉంది అది కాస్త ముదిరి కొమ్మలు ఎదురుగా ఉన్న మజీద్ మీద, కరెంట్ తీగల మీద కి వెళుతున్నాయి అసలే వాన కాలం నిత్యం మజీద్ లో నమాజ్ చేయడానికి ముస్లిం సోదరులు వస్తుంటారు. ప్రతి శుక్రవారం నాడు జనాలతో నిండి పోతాది ఈ రహదారి పై నిత్యం జనాలు. వాహనాలు రాక పోకలు జరుగుతుంటాయి ఈ రాయి చెట్టు తో ప్రమాదము జరిగే అవకాశం ఉంది కాబట్టి ముందస్తు దీనిపై ఫారెస్ట్. అధికారులు మున్సిపల్,అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో సమన్వయ లోకముతో ఇబ్బందులు పడుతున్న జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు




**జహీరాబాద్ ప్రతినిధి జులై 3 (తెలంగాణ పత్రిక)** :జహీరాబాద్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీరు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది దీనికంతటికి కారణం అధికారుల నిర్లక్ష్యం అలసత్వం అసలు పట్టింపు లేకుండా వ్యవహరించడంతో నెలలో ఎన్నోసార్లు నీరు బంద్ కావడం జరుగుతుంది దీంతో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధులు ఓ కన్ను వేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు నాయకులే నాలుగు గ్రూపులుగా ఉండడమే దీనికి అంతటికి కారణంగా భావిస్తున్నారు. అధికారులకు నాయకుల గ్రూప్ తగాదాలతో ఎవరు పట్టించుకోరు అనే విషయం తెలుసుకున్న అధికారులు దానిని ఆసరాను చేసుకొని జహీరాబాద్ లో అధికారుల నిర్లక్ష్యం చాలా పెద్ద ఎత్తున కనిపిస్తుంది కావున అధికారులను పనితీరుపై జహీరాబాద్ లో లీడర్ లు అని చెప్పుకుంటున్న నాయకులు అధికారుల తీరు పై సమీక్షించాలని కోరుతున్నారు

# ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ పట్టణ సమాఖ్య పరిధిలోని 15 గ్రామ సంఘాలకు రూ. 151863 ఇన్సెంటివ్. ప్రోత్సాహం

- **జిల్లాలోని 7 గ్రామీణ ప్రాంతాల మండలాలలోని మండల మహిళ సమైక్య పరిధిలోని 27 గ్రామ సంఘాలకు ప్రోత్సాహక ఇన్సెంటివి రూ. 352.051 సంఘాలలో ఖాతాలో జమ**
- **అదిలాబాద్ జిల్లా స్త్రీనిది రీజినల్ మేనేజర్ పూర్ణచందర్**



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జులై 03 :-** ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ పట్టణ సమాఖ్య పరిధిలోని 15 గ్రామ సంఘాలకు రూ. 151863 ఇన్సెంటివి ప్రోత్సాహం గ్రామ సంఘాలు ఖాతాలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల 7 మండల మహిళా సమాఖ్య పరిధిలోని 27 గ్రామ సంఘాల ఇన్సెంటివి ప్రోత్సాహం రూ.352.051 గ్రామ సంఘాలలో ఖాతాలలో జమ చేసినట్లు జిల్లా స్త్రీనిది రీజినల్ మేనేజర్ పూర్ణచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆదిలాబాద్ జిల్లాలోని మండలాల వారీగా గ్రామ సంఘాల ఖాతాలలో జమ చేసిన ఇన్సెంటివ్ ప్రోత్సాహక రూపాయలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఆదిలాబాద్ పట్టణ సమాఖ్య పరిధిలోని 15 గ్రామ సంఘాలకు రూ.151863. బజార్ మండల సమాఖ్య పరిధిలోని మూడు గ్రామ సంఘాలకు రూ.18938.బోథ్ మండల మహిళా సమాఖ్య పరిధిలోని 8 గ్రామ సంఘాలకు రూ. 95825 ఇచ్చోడా మండల సమాఖ్య పరిధిలోని 03 గ్రామ సంఘాలకు రూ22696 ఇంద్రవెల్లి మండల సమాఖ్య పరిధిలోని .1 గ్రామ సంఘానికి రూ.20436. నేరేడిగొండ మండల సమాఖ్య పరిధిలోని 06 గ్రామ సంఘాలకు రూ.118461 సిరికొండ మండల సమైక్య పరిధిలోని 1 గ్రామ సంఘానికి రూ.21176. ఉట్నూర్ మండల మహిళా సమాఖ్య పరిధిలోని 06 గ్రామ సంఘాలకు రు.54487. మొత్తం జిల్లాలోని ఆదిలాబాద్ పట్టణ సమాఖ్య తో పాటు గ్రామీణ ప్రాంతాలలోని ఏడు మండల మహిళా సమైక్య పరిధిలోని 42 గ్రామ సంఘాలకు మొత్తం రూపాయలు 503914 స్త్రీనిది ద్వారా మంజూరైన ఇన్సెంటివి ప్రోత్సాహ రూపాయలను గ్రామ సంఘాల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా స్త్రీనిది రీజినల్ మేనేజర్ పూర్ణచందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ నిధి బ్యాంకు నుంచి అప్పు పొందుతున్న స్వయం సహాయక సంఘాలు క్రమం తప్పకుండా ప్రతి నెల నెల అసలు వడ్డీ చెల్లించిన గ్రామ సంఘాలకు ఇన్సెంటివి ప్రోత్స రూపంలో గ్రామ సంఘాల పనితీరు స్త్రీనిది బ్యాంకు నుంచి తీసుకున్న అప్పులు తిరిగి అప్పు చెల్లింపులు పరిగణంలో తీసుకొని గ్రామ సంఘాలకు ప్రోత్సహక రూపంలో డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిది అసిస్టెంట్ మేనేజర్ చిరంజీవి బోథ్ ఏపీఎం మాధవ్ ఎస్ వి ఈ పి ఏపిఎం మాధవి బోథ్ మండల మహిళాఖ్యా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి, మక్క , పసుపు పంటల కోసం యూరియా వాడకంపై అవగాహన సారంగాపూర్ మండల్ వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి



**సారంగాపూర్ మండలం జూలై 3 (తెలంగాణ దినపత్రిక):** సారంగాపూర్ మండలంలోని రైతు సోదరులకు వరి, మక్క మరియు పసుపు పంటలలో యూరియా వంటివి సమతుల్యతగా వాడటం వలన మట్టి ఆరోగ్యం మెరుగవుతుంది, దిగుబడులు పెరుగుతాయి.వరి పంటకు యూరియా మోతాదు: ఎకరానికి 100 కిలోలు (దాదాపు 2 బస్తాలు) ఎప్పుడెప్పుడు వేయాలి 1/3 వంతు నాటే సమయంలో లేదా 20 రోజులు తరవాత 1/3 వంతు మొలక దశ (3540 రోజుల వద్ద)1/3 వంతు గుత్తి ఏర్పడే దశ (5560 రోజుల వద్ద)సూచన నిమ్ పూతల యూరియా వాడితే పోషకాల నష్టం తగ్గుతుంది.మక్క పంటకు యూరియా మోతాదు ఎకరానికి 90100 కిలోలు భాగాలుగా వేయడం విత్తే సమయంలో 20%. 2530 రోజుల వద్ద "నీ-హై" దశలో 40%. 45 50 రోజుల వద్ద పుష్ప దశలో 40% గమనిక: మక్కలో మొదట పాత ఆకులు పసుపు రంగు పడితే ఽ ఇది నత్రజనక లోప సూచన.పసుపు పంటకు యూరియా మోతాదు ఎకరానికి 60 కిలోలు (భాగాలుగా వేయాలి) ఎప్పుడెప్పుడు వేయాలి మొలక వచ్చిన 30 రోజుల తర్వాత మొదటి మోతాదు 6075 రోజుల సమయంలో రెండో మోతాదు .సూచన ఎక్కువ నత్రజనక వాడకం వలన ఆకుల వృద్ధి ఎక్కువై వేర్ల అభివృద్ధి తక్కువవుతుంది. అన్ని పంటలకూ పాటించవలసిన ఉత్తమట్టి పరీక్ష చేయించుకుని తగిన పోషకాల మోతాదు నిర్ధారించుకోండి.యూరియా అతి మోతాదులో వేయడం వల్ల పంటను పురుగు సమస్యలు పట్టుకోవచ్చు.ఏకీకృత పోషకాల నిర్వహణ ( ఐ ఎన్ ఎం) విధానం పాటించండి . సేంద్రీయ, రసాయనిక, మైక్రో పోషకాల సమ్మిళిత విధానం.మీ పొలాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే యూరియా వాడకం కూడా వివేకవంతంగా ఉండాలి. రైతు సోదరులకు మరిన్ని వివరాల కోసం స్థానిక వ్యవసాయ అధికారిని సంప్రదించగలరు.

## నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- **మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఎ చంద్రశేఖర్**



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 3(తెలంగాణ పత్రిక)** :జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమేళనం నిర్వహిచబడుతుంది ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి డా చంద్రశేఖర్ సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేసి ఈ బహిరంగ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ధార సింగ్ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ రామలింగారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాక్సూద్ అహ్మద్ పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ సామెల్ మరియు కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి వేణ ఎగోపాల్ రెడ్డి రచన్న తదితరులు పాల్గొన్నారు

## అపోహాలు వీడండి జూరాల మీదుగా బ్రిడ్జి వస్తుంది కాంగ్రెస్ నాయకులు రైమతుల్లా



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక :** ఆత్మకూరు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం విలేకరుల సమావేశం రైమతుల్లా అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆలోచనలతో గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న బిర్జి గద్వాల కొత్తపల్లి జూరాల ఆత్మకూరు మీదుగా వస్తుందని అందుకు ప్రభుత్వ అధికారులు జీవో విడుదల చేస్తున్నారని ఆయన అన్నారు కొంతమంది రకరకాలుగా వాట్సాప్ గ్రూపులో తప్పుడు కథనాలు చేస్తున్నారని మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఇచ్చిన మాటను తప్పేవారు కాదని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు పరమేష్ వెంకట్ నర్సు గడ్డం శీను తోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాస్టర్ విద్యార్థి చిన్నపాటి స్టోరీ



**సూర్యాపేట జిల్లా** :మాస్టార్ని విద్యార్థి అడిగాడు సర్ మీరు నేర్పించిన విద్యతో మేము చాలా ఎత్తుకి ఎదిగినప్పుడు మీకు గిల్టీ ఫీలింగ్ రాదాసార్ ఎందుకని అడిగారు విద్యార్థి మీరు చేరలేని స్థాయికి మేము చేరుకున్నాం,కానీ మీరు మాత్రం ఇలాగే ఉండిపోతున్నారు కదా. మాస్టారు తనదైన శైలిలో కొంత విడమరిచి చెప్పాల్సి వచ్చింది. ఓ యాభై అంతస్తులున్న బిల్డింగ్ ఎవరు కడతారు.యాభై అడుగుల మనిషి కాదు కదా.ఆరు అడుగుల లోపే ఉన్న మనిషి కడతాడు అంటే ఎంత ఎత్తున బిల్డింగ్ కట్టడానికి అంత ఎత్తున్న మనిషి కావాలి అంటే ఎలా?.ఎందరికో నీడనిచ్చే చెట్టు తనకు నీడ లేదే అని ఆలోచిస్తే ఈ సృష్టిలో ప్రకృతికి అర్థమే లేదు. తను నీడ గురించి ఆలోచించకుండా ఉంటేనే నలుగురికి నీడనివ్వగలదు.

## వేములవాడ లోని ప్రైవేట్ పాఠశాలల పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

- **పర్మిషన్ లేకుండా నిబంధనల కు విరుద్ధంగా నడుస్తున్నా ప్రైవేట్ పాఠశాలలు. బి ఆర్ ఎస్వి.**
- **తాళం వేసి వున్న ఎం ఈఓ ఆఫిస్ కి వినతిపత్రం. పోతు అనిల్**



**వేములవాడ, జూలై, 03, తెలంగాణ పత్రిక :** బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతు గత పది రోజుల క్రితం ఎం ఈఓ కి వేములవాడ పట్టణంలో పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలిని బి ఆర్ ఎస్వి కోరడం జరిగిది ఇప్పటి వరకు ఎం ఈఓ చర్యలు తీసుకోకపోవడం పట్ల తాత్పర్యం ఏవిటిని నిబంధనలకు విరుదంగా విద్యార్థుల తల్లిదం డ్రులను దోచుకుంటుంటే ఎం ఈఓ స్పందించకపోవడం ఎం ఈఓ కు విద్యా సంస్థలకు ఏమైనా ఒప్పందలు ఉన్నాయా ఎన్ని సార్లు ఆఫీస్ కి వచ్చిన ఎం ఈఓ ఉండకపోవడం డి ఈఓ కి అన్ని విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రాలు ఇచ్చినా కూడా ఇప్పటి వరకు ఒక్క పాఠశాలను కూడా సందర్శించకపోవడం పాఠశాలలకు అధికారుల అండ దండలు ఉన్నటుగా మా బి ఆర్ ఎస్వి భావిస్తున్నదిని జిల్లా కలెక్టర్ ఎందుకు ప్రైవేట్ పాఠశాల పై మౌనం పాటిస్తున్నారుని అధికార పార్టీ నాయకుల కనుసన్నలో నడుస్తున్నాయని ఇంత విచ్చలవిడిగా పాఠశాలల పేర్ల బోర్డులు పెట్టి నడిపిస్తున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం. వెంటనే కలెక్టర్ స్పందించి పర్మి షన్ లేకుండా నడుస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలిని

బి ఆర్ ఎస్వి తరపున కోరడం జరుగుతుంది కార్యక్రమంలో తుమ్మల దిలీప్. ఏండి పర్వేజ్. శివ. రాకేష్ లు పాల్గొన్నారు.

## నేడు ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ

- **గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమావేశం**
- **పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 03:** పెబ్బేరు పట్టణం జులై 4 న ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభను గ్రామ స్థాయి నేతలతో నిర్వహించాలన్ని ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షులు నేరుగా సమావేశం కానుండడం ఎంతో విశిష్టమైన విషయం అని తెలియజేశారు. నేడు జరగబోయే సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతె రాముడు,రామన్ గౌడ్, నరసింహ నాయుడు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అడవి బిడ్డలను అరెస్ట్

- **భీమన్న గుడిని కూల్చిన ఫారెస్ట్ శాఖ అధికారులు**



**తెలంగాణ పత్రిక జులై 3 దండేపల్లి** :మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కోలం గూడాలో అనాదిగా అడవి తల్లిని నమ్ముకుని జీవిస్తున్న కోలం ఆదివాసులు వారి యొక్క గుడిసెలను కులదైవమైన భీమన్న దేవుని గుడిపై ఫారెస్ట్ అధికారులు దాడి చేసి ధ్వంసం చేశారు అకారణంగా ఆదివాసి బిడ్డల కుటుంబం పై కక్ష సాధింపు చర్యగా ఫారెస్ట్ అధికారులు తేదీ: 2/ జూలై/ 2025రోజు న జన్నారం మండల కేంద్రంలో పని మీద వచ్చి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆత్రం రాజును తన ఇద్దరు కుమారులైన ఆత్రం రవికుమార్, ఆత్రం సుధాకర్ లను ఫారెస్ట్ అధికారులు అక్రమంగా జీబులో ఎక్కించి తీసుకపోయి అకారణంగా అక్రమంగా అరెస్టు చేసి లక్సెట్టిపేట్ కోర్టుకు హాజరు పరిచి జైళ్ళలో వేయటం సిగ్గుమాలిని చర్యగా భావిస్తున్నామని మంచిర్యాల జిల్లా అదివాసీ సేన జిల్లా అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్ అన్నారు దండేపల్లి మండల కేంద్రంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేసి న వాళ్లని వెంటనే జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అందులోని కార్యక్రమం చేపడతామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో అదివాసీ సేన మంచిర్యాల జిల్లా కోశాధికారి మర్సుకొల్ల సంతోష్, నాయకులు టేకం బీంరావ్,అడై తిరుపతి,అడై భగవంత్ రావ్,రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంద్రం నరేందర్ పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

# క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి,ఓటర్ల వివరాలను పరిశీలించాలి

- రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 02 (తెలంగాణ పత్రిక) :**బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి,ఓటర్ల వివరాలను పరిశీలించాలని,మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రెవి న్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం రోజు బొమ్మలరామారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎలక్షన్ కమిషన్ దేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్. మాట్లాడుతూ..ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు.ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాల న్నారు. పేర్లలో తప్పులను సవరించే ందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఓటర్ల జాబి తాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు.ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు.మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని,మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు .షిఫ్టింగ్,పేరు మార్పిడిలు కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్,అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్, బూత్ లెవెల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# చెడు అలవాట్లతో జీవితాలను పాడు చేసుకోవద్దు రాజగోపాల్ పేట ఎస్సై ఎం.డి. ఆసిఫ్, ఎస్సై




**నంగునూరు, జులై 03 (తెలంగాణ పత్రిక ):** చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకోవద్దని రాజగోపాల పేట ఎస్సై ఆసిఫ్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై ఆసిఫ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని అన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉంటే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని విద్యార్థులు మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానాన్ని వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సామాజిక రుగ్మతలు, వాటి దుష్ఫలితాలను ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, సత్తయ్య, గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, రాజయ్య, రాజు, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుళ్లు మమత, రజని, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్



**హుజురాబాద్ జూలై 03 (తెలంగాణ పత్రిక) :** ఇల్లంతకుంట మండల నూతన ఎస్సైగా ఎం క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండ లంలో శాంతి పద్ధతులకు భద్రతల పరిరక్షణ కొరకై కృషి చేస్తామన్నారు.అసాంఘిక కార్యక్రమాలు,మత్తు పదార్థాలు ,జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు రాబోకాలంలో స్థానిక సంస్థలు ఎన్నికల దృశ్యం గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మేదలాలని విజ్ఞప్తి చేశారు వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మరియు అత్యవసర సమయంలో 100 కి ఫోన్ చేయాలని ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసువారికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బుక్స్ పంపిణీ



- అనాధలకు అభాగ్యులకు పేద పిల్లలకు సేవ చేయాలని సంకల్పంతో పిఎంకె ఫౌండేషన్
- వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ సంస్థ ఏర్పాటు చేసి చేయూతను నందిస్తున్నారు

**జమ్మికుంట జూలై 03 (తెలంగాణ పత్రిక) :** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారికి అండగా మేమున్నామని అభయహస్తం అందిస్తున్నారు పిఎంకె ఫౌండేషన్ నిరా వ్యాహకులు. గతంలో పాఠశాలలో ఇదే తరహాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగిందని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన చిన్నారులకు చేయూతనందిస్తున్న పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్ ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ ,విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు పట్టణ శ్రీ సాయి మెకానిక్ యూనియన్ ప్రత్యేక లోగో జెండాను ఆవిష్కరణ

- మేకానిక్ యూనియన్ లోగోను రూపొందించిన ప్రభుత్వం



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా :**పెబ్బేరు పట్టణ జులై 03: మెకానిక్? యూనియన్?కు ప్రత్యేక లోగోను తయారుచేసి మెకానిక్ యూనియన్‌కు ఓ గుర్తింపు ఇచ్చినందుకు తెలంగాగాలో మొట్టమొదటి సారిగా మోకానిక్ యూనియన్ కు గుర్తింపు ఇచ్చి ప్రత్యేక లోగో రూపొందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పెబ్బేరు మండల శ్రీ సాయి మెకానిక్? యూనియన్? సభ్యులు మోకానిక్ యూనియన్ లోగోను కలిగిన జెండాను ఎగురవేశారు. ఈ సందంర్భంగా మెకానిక్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ మా శ్రేమను మా కష్టాని గుర్తుంచి మాకంటూ ఒక్క గుర్తింపు ఇచ్చిన తెలంగాణ స్టేట్ బాడీకి పెబ్బేరు పట్టణ మెకానిక్? యూనియన్ సంఘం తరుపున ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిజెశారు. ఈ కార్యక్రమంలో జి.భాస్కర్, బి.నరసింహ, ఎండి.ఉషన్, ఎన్.విశ్వానాథ్ రెడ్డి, రామకృష్ణరెడ్డి, ఎస్.మధు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ కేడీసీసీ బ్యాంకులో మేనేజర్ బదిలీ

- సాయికుమార్ స్థానంలో పవన్ బాధ్యతలులి



**వేములవాడ, జూలై, 03, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణ కేడీసీసీ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహించిన సాయి కుమార్ బదిలీపై వెళ్లగా, స్థానంలో నూతన మేనేజర్‌గా పవన్ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మేనేజర్ సాయికుమార్‌కు ఘనసన్మానం నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్రపటం,
శాలువాతో ఆయనను సత్కరించారు.ఈ సందర్భంలో మాట్లాడిన ఏనుగు తిరుపతిరెడ్డి, మేనేజర్ సాయికుమార్ వినియోగదారులకు అందించిన సేవలను కొనియాడారు. బ్యాంకు అభివృద్ధిలో ఆయన పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాన గుణం ఉన్నవారే గొప్పవారు






- దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- చిన్నకోడూరు ఉన్నత
- పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మయ్య

**చిన్నకోడూరు/సిద్దిపేట, జూలై 03 (తెలంగాణ పత్రిక):**ధనవంతులందరికీదానగుణం ఉం డదని,దాతృత్వ హృదయం ఉన్నవారే గొప్పవారని చిన్నకోడూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య అన్నారు. గురువారం మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో లయన్ ఉజ్వల మోదాని పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులందరికీ రూ.5 వేల విలువ గల నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామంచ ప్రాథమిక పాఠశాలలో దాతల సహాయంతో లక్షల రూపాయల కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. దాతలు అందించే చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు చేయూతను అందించిన ఉజ్వల మోదానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భారతమ్మ, ప్రేమలత, వివో పద్మ, ఉపాధ్యాయులు యాంసాని వెంకట సురేశ్ కుమార్, వరప్రసాద్,లలిత, సునీత, నాగమణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ మానేర్ నిర్వాసితుల పట్టా ప్యాకేజీ కొరకు దరఖాస్తుల స్వీకరణ



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,జులై, 03) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఈరోజు 2015 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పట్టా ప్యాకేజీ కోసం దరఖాస్తులను బోయినిపల్లి తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ నిర్వహించడం జరిగింది దరఖాస్తు సేకరణ లో బాగంగా ఆయన మాట్లాడుతూ మిడ్ మానేర్ లో చాలామందికి పట్టా ప్యాకేజీ రాలేదు అనే ఉద్దేశంతో ఈ దరఖాస్తుల తీసుకోవడం జరుగుతుంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులకు పట్ట ప్యాకేజీ ఇప్పించలనే ఉద్దేశంతో అలాగే నిర్వాసితుల సమస్యలు తీర్చాలనే ఉద్దేశంతో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కలెక్టర్ తో మాట్లాడి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించారు.పట్టా వచ్చి ప్యాకేజీ రాకపోయినా ప్యాకేజీ వచ్చి పట్టా రాకపోయినా గెజిట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టా ప్యాకేజీ కోసం.ఈ రోజు కోదురుపాక గ్రామపంచాయతీ లో దరఖాస్తులను స్వీకరించారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ





- మాజీ ఎంపిటిసి జయశ్రీ శ్రీనివాస్

**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక )జులై 3 :**సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నంది కంది మాజీ ఎంపీటీసీ జయశ్రీ శ్రీనివాస్ సొంత ఖర్చులతో పాఠశాలల్లోని వంద మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ జయశ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగులు పంపించడంలో తమకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేయడం ద్వారా తమ మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో మం డల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతాం



**మందమర్రి టౌన్ జులై 0 3 (తెలంగాణ పత్రిక):**మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ హాజరై పలువురు యువకులకు కండువా కప్పి బహుజన్ సమాజ్ పార్టీలోకి ఆహ్వానించారు,బి ఎస్ పి లో చేరిన వారు షేక్ రహీం బాబా, ఎస్ కే వాజీద్, షేక్ సర్ఫే అలం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్ పాల్గొన్నారు. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ
రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో జడ్పీటీసీ ఎంపీటీసీ లు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులను ఇప్పటికే సంసిద్ధం చేశామని, జడ్పీ చైర్పర్సన్ ఎన్నికలో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

# ఘనంగా ప్రపంచ మెకానిక్ డే దినోత్సవం



**మందమర్రి టౌన్ జూలై 03 (తెలంగాణ పత్రిక) :**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జూలై 3న జరుపుకుంటారు. మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో మెకానిక్ యూనియన్ సభ్యులందరూ కలిసి జెండా ఎగరవేసి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి యూనియన్ అధ్యక్షుడు చిరుత మల్లేష్, యూనియన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఆయన మాట్లాడుతూ..ఈ రోజున, వాహనాలు, యంత్రాలు మరియు ఇతర సాంకేతిక పరికరాలను సరిచేయడంలో మరియు నిర్వహించడంలో నైపుణ్యం కలిగిన మెకానిక్ల కృషిని, ప్రాముఖ్యతను గుర్తిస్తారు. ఆ మెకానిక్స్ డేను జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యత మెకానిక్ల పాత్రను గుర్తించడం.
వాహనాలు,యంత్రాలు సజావుగా పనిచేయడానికి మెకానిక్ల కృషి ఎంతో అవసరం .ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెకానిక్ల కృషిని గుర్తించి,అభినందించడానికి ఈ రోజున జరుపుకోవడం జరుగుతుందని మెకానిక్స్ రోజు అనేది సాంకేతిక పరిజ్ఞానం మరియు మెకానికల్ నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.సమాజానికి సేవనందించే విధంగా
మెకానిక్ సేవలు మన జీవితాలను సులభతరం చేస్తాయిని మన కృషి లేకుండా మనం వాహనాలను లేదా ఇతర య
ఈరోజు మెకానిక్లకు అందరికీ ధన్యవాదాలు తెలుపుదాంఅని మన జీవితాలను సులభతరం చేయడానికి చేసే కృషిని గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రోజు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ముత్యం పల్లి భాస్కర్, మర్రి రాము,
మెరుగు కిషన్, కస్తూరి సత్యం, కుమార్,ఓ శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్,సురేష్, మున్నా, ఓదెలు,శ్రీను, జగదీష్, శంకర్,
తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేత






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 03 (తెలంగాణ పత్రిక) :**బీజేవైఎం ఆధ్వర్యంలో ఆలేరు మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కంతుల శంకర్ గారు మాట్లాడుతూ ఆలేరు మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు,ఫౌండేషన్ కోర్సుల పేరుతో అదనపు చార్జీలు, పుస్తకాలు,నోట్‌బుక్స్ తదితరాలపై భారీ ధరలు వసూలు చేస్తున్నాయి.ఇది మధ్యతరగతి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక అనేక పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు,బోధన సిబ్బంది అర్హతలు వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం సర్వసాధారణమైందని పేర్కొన్నారు.ఈ విషయాలపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలంటూ బీజేవైఎం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు నంద గంగేశ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలువల వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,బీజేవైఎం పట్టణ కార్యదర్శి ఆలేటి ప్రదీప్,ఓబీసీ పట్టణ అధ్య క్షులు ఎగ్గిడి సంపత్,దాసి మహేష్,జన్నె శ్రీను, పరశు రాములు,సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెలతాడు చోరీ గుర్తుతెలియని వ్యక్తి తెంపుకొని పారిపోయాడు



**సిరిసిల్ల టౌన్ జూలై 3 (తెలంగాణ పత్రిక):** సిరిసిల్ల పట్టణం సాయి నగర్ లో గురువారం వేకువజామున ఒక మహిళ మెడలోని



పుస్తెలతాడును గుర్తుతెలియని వ్యక్తి తెంపుకొని పారిపోయాడు. సాయి నగర్ కు చెందిన వెలగం సుజాత( 40 ) ఉదయం నాలుగున్నర గంటల ప్రాంతంలో పన్ను నొప్పితో ఇంటి బయటకు వచ్చింది. ఇంటి గేటు లోపలే కొద్దిసేపు నిల్చుని మళ్లీ ఇంట్లోకి వెళుతున్న క్రమంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వెనక నుండి వచ్చి కర్చీఫ్ తో ముక్కు మూయడంతో కింద పడిపోయినట్లు తన మెడ లోని పుస్తెలతాడును ఎత్తుకెళ్లినట్లు సుజాత భర్త శ్రీనివాస్ తెలిపాడు. 5 గంటల ప్రాంతంలో తాను ఇంట్లో నుండి బయటకు రాగా తన భార్య అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్నట్లు గుర్తించానని తెలిపారు. మత్తు తో కూడిన కర్చీఫ్ వల్ల ఆమె పడిపోయినట్లు గుర్తించానని పుస్తెలతాడు మూడు తులాల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.
పోలీసులకు ఫిర్యాదు చేయగా సిఐ కృష్ణ, చోరీ జరిగిన ప్రతి ప్రదేశాన్ని నిశితంగా పరిశీలించారు. సీసీటీవీల ఫుటేజులు చూశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

- దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



హుజురాబాద్ జూలై 03 (తెలంగాణ పత్రిక) :జూలై 4వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నందున ఎల్బి స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,అన్ని శాఖల మంత్రులు హాజరుకానున్నారు. కావున 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు రావాలని పిలుపునిచ్చారు. జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనంకు రావాలని కాంగ్రెస్ పార్టీ చరిత్రలో గ్రామ శాఖ అధ్యక్షులు కలవడం సువర్ణ అవకాశం అన్నారు. కేంద్రంలో మరియు మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఇప్పటినుండే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం అధికారంలోకి తేవడానికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు గోడిషాల పరమేష్, చిరంజీవి, గోపాల్ రెడ్డి ,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కోలా శంకర్ ఆశయాలను కొనసాగిద్దాం ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు జన్నే మల్లేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 03 (తెలంగాణ పత్రిక) :యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరులోని సి పి ఐ(ఎం ఎల్)ఎన్ డి ఆర్ కార్యాలయంలో పి డి ఎస్ యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు కోలా శంకర్ 35 వర్ధంతి పార్టీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి %గూ% రాములు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి బాలమల్లేష్ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి,నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థి సమస్యల పరిష్కారంకోసం నిరంతరం ఉద్యమిస్తున్న క్రమంలో అదిచూసి ఓర్వని అతివాద రాడికల్స్ శంకరును గొడ్డలతో అతికిరాతకంగా నరికి చంపారని తెలియజేశారు.శంకర్ ను భౌతికంగా నిర్మూలించి 35సంవత్సరాలు గడిచినప్పటికీ ఆయన ఆశయాలు మాత్రం నిరంతరం విద్యార్థి ఉద్యమంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తెలిపారు.కామ్రేడ్ శంకర్ ను హత్య చేసిన కిరాతకులు చెత్తబుట్టలో కలిశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి,ఐ ఎఫ్ టి యూ రాష్ట నాయకులు పంగ అంజయ్య,పి ఓ డబ్ల్యూరాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి,పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులుటి.శ్రవణ్, పి.సాయిలు,పి.సునీల్ పాల్గొన్నారు.

## రవికుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెల్పిన ఎస్సీ మోర్చ నూతన అధ్యక్షులు పత్తి బసవ శివ



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 03,(తెలంగాణ పత్రిక) : శేరిలింగంపల్లి నియోజక బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు , శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ మారబోయిన రవిక ుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపిన మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ, మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కు చెందిన పత్తి బసవ శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి పార్టీ కి నేను అందించిన సేవలను గుర్తించి మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్ష పదవి బాధ్యత ఇచ్చిన సందర్భంగా ఇంచార్జీ మార బోయిన రవి కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపి శాలువతో సత్కరించి,
సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ కాలనీ వాసులు కులపెద్దలుచల్ల నరసింహ,కళ్లెం వెంకన్న, కళ్లెం బ్రహ్మానందం బిజెపి కార్యకర్తలు గరుడ సురేష్ కుమార్ గరుడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## కేటీఆర్ సేన గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
### భాస్కర్ గౌడ్ ఆధ్వర్యం లో మండేపల్లి గ్రామ శాఖ కమిటీ ఏర్పాటు



తెలంగాణ పత్రిక తంగళ్ళపల్లి జూలై 03 :తంగళ్ళపల్లి మండలం మండెపల్లి గ్రామ కేటీఆర్ సేన కమిటీని భాస్కర్ గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కేటీఆర్ సేన గ్రామ శాఖ అద్యక్షులు బండి ప్రశాంత్ మాట్లాడుతూ.. అధికార పార్టీ చేస్తున్న మోసలను ప్రజాల కు వివరస్తూ ప్రభుత్వ వైకరిని ఎండగట్టి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ది పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి మల్లోకసారి పార్టీ ని అధికారం తెచ్చేవరకు నిరంతరం పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గ్రామ శాఖ నక్క రవి,మండల ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, బుస్సా లింగం,పోతరాజు తిరుపతి, ప్రభుదాస్,బండి కృష్ణ బాబు, కృష్ణ ప్రసాద్, అజయ్,రమేష్, రాజేష్,మల్లేశం, ఎల్లయ్య, బన్నీ,అనుష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన పుల్గర్ చర్ల కాంగ్రేసు పార్టీ యువ నాయకలు



వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం జులై 03: పుల్గర్ చర్ల కాంగ్రేసు పార్టీ సీనియర్ నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి ఆదేశానుసారం మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన పుల్గర్ చర్ల కాంగ్రేసు పార్టీ యువ నాయకలు ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు సుభాన్, ప్రధాన కార్యదర్శి పుష్పరాజు, అలకుంట మోహన్, అలకుంట మద్దిలేటి, దండు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ మండల స్థాయి నేతలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ సమావేశం

- నేడే హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమ్మేళనం
- వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 03: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ (టీపిసిసి) ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమ్మేళన కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేస్తూ నియోజకవర్గంలోని గ్రామస్థాయిలోని గ్రామ కమిటీలను ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధానం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయి నాయకుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తోపాటు రాష్ట్రంలోని మంత్రులు శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్లు. గ్రంథాలయ కమిటీ చైర్మన్ లు. ఇతర అనుబంధ సంఘాల నాయకులు గ్రామస్థాయిలోని గ్రామ కమిటీ అధ్యక్షులు మండల స్థాయి కమిటీ అధ్యక్షులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఒక వేదిక కాబోతుందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం 90% పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అందులో భాగంగానే ప్రతిపక్షాలకు చుక్కలు చూపించే విధంగా కాంగ్రెస్ పార్టీ సమ్మేళనం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 వేల మంది పైచిలుకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరవుతున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ. రైతు సంక్షేమం కోసం ఖర్చుపెట్టిన 80 వేల కోట్ల రూపాయలతో పాటు. ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలు. రైతు భరోసా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన విషయంతో పాటు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం. ఇతర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల లో కీలకమని అన్నారు. ప్రతిపక్ష పార్టీలను ప్రధాన ఆస్త్రాలుగా తీసుకొని ప్రతి కార్యకర్త వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయుటకు నిరంతరం పని చేయాలని అందుకోసమే ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు అంశాలు చర్చించడం జరుగుతుందని శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిత తనిఖీ

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి





తెలంగాణ పత్రిక (న్యూస్) జులై 3:ఆళ్లపల్లి మండలం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారి జయలక్ష్మి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ అనంతోగు (ఏజీ హెచ్ ఎస్) మర్కోడు (ఏ హెచ్ ఎస్) హాస్టల్లో విద్యార్థులకు సికిల్ సెల్ వ్యాధి పరీక్షలను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వర్షకాలంలో వచ్చు సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టి పరిష్కారం చూపాలని ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాలని తెలియజేశారు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి గురించి అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఆళ్లపెల్లి మండల ప్రజలు ఇంటి చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని టైఫాడ్ డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉండటం వల్ల డెంగ్యూ దోమలు ఏర్పడి అనారోగ్య సమస్యలు చుట్టూ ముడుతాయని మండల ప్రాథమిక వైద్య సిబ్బందికి తెలియజేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల ప్రాథమిక వైద్యులు డాక్టర్ కె వి సంఘమిత్ర,డాక్టర్ రేవంత్,సి ఎచ్ ఓ సోమ్లా నాయక్,ఎస్ యు ఓ హరికృష్ణ,హెల్త్ ఎడ్యుకేటర్ టి రామా దేవి,హెల్త్ అసిస్టెంట్ నరేష్, శ్రీధర్ బాబు,ఎమ్మెల్ హెచ్ పి రేవతి, ఏఎన్ఎం సుగుణ,రమణ,ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయండి : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 02 (తెలంగాణ పత్రిక) :హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో నేడు జరిగే సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయి లయ్య పిలుపునిచ్చారు.ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ సభ కు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న హాజరుకావాలన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు కు వెళ్తున్న తరుణంలో నేడు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా,ఈ మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో మోడీ చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తూ కేంద్రం మెడలు వచ్చి బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో 42% శాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసి ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

## రాజాసింగ్ మా పార్టీలోకి వస్తానంటే సాదరంగా ఆహ్వానిస్తాం

- శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే



తెలంగాణ పత్రిక జులై 3 :శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ గోషామహల్ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకుడు రాజసింగ్ తెలంగాణ యుబిటి శివసేన పార్టీ లోకి వస్తానంటే శివసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం సాదర స్వాగతం తెలుపుతామని తెలిపారు రాష్ట్రంలో హిందుత్వ పార్టీ ఏదైనా ఉంది అంటే అది శివసేన యుబీటి పార్టీగా రాజసింగ్ గుర్తించారు కాబట్టి తను శివసేన పార్టీలోకి వస్తానను కోవడంలో తప్పు లేదన్నారు భారతీయ జనతా పార్టీలో హిందుత్వం వాదులకు స్థానం లేదని మరోసారి రుజువైంది రాజసింగ్ లాంటి నాయకుడే భారతీయ జనతా పార్టీలో ఉన్న సమస్యల్ని స్వయంగా చెప్పడమే దానికి నిదర్శనం ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, ఏంఐఎం పార్టీలతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నారు, అందుకే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ఒక మాట కేంద్రంలో ఒక మాట మాట్లాడుతున్నారు జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తాను అని చెప్పిన వాళ్లు ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దీపక్ రెడ్డి, ఇలా రెడ్డిల పార్టీగా భారతీయ జనతా పార్టీ అని చెప్పుకోవాల్సిన అవసరం వస్తుందని రాజసింగ్ లాంటి ఒక హిందుత్వాది బహిరంగంగానే చెప్పడం జరిగింది అని గుర్తు చేశారు

## ప్రధాన రహదారికి అడ్డుగా భారీ వృక్షం ప్రమాదకరంగా మారుతుందా

- వర్షాకాల ఈదురు గాలులకు ఎప్పుడు కూలుతుందో
- భయాందోళనలకు గురవుతున్న వాహనదారులు ప్రమాదం జరగకముందే సంబంధిత
- అధికారులు స్పందించాలని స్థానికుల ఆవేదన



ముస్తాబాద్ ప్రతినిధి జూలై 3 (తెలంగాణ పత్రిక) : కొన్ని సంవత్సరాల నాటి భారీ వృక్షం రోడ్డు మీదకి విరిగి పడిపోయే పరిస్థితి ఉండటం వల్ల ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు,పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. ముస్తాబాద్,నామాపూర్ వెళ్లే ప్రధాన రహదారి రైస్ మిల్ దగ్గరలో ఏటవాల ుగా ఉన్న వృక్షం క్రమంగా ఈదురు గాలులకు రోడ్డుమీదికి విరిగి పడిపోయే పరిస్థితిలో ఉంది.ప్రస్తుత వానాకాలం ఈదురు గాలుల దృష్ట్యా ఆ వృక్షం ఎప్పుడు రోడ్డుపై విరిగి పడుతుందో అని రహదారిపై వెళ్లే వాహనదారులు,పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు.ఎటువంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు ఈ సవ ుస్యపై చొరవ చూపి ప్రమాదం జరగకుండా చూడాలని వాహనదారులు, స్థానికులు కోరుచున్నారు.

## వైద్య శాఖలో పెండింగ్ వేతనాలు చెల్లించాలి




సంగారెడ్డి జూలై 3 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి వైద్య శాఖలో పనిచేస్తున్న ఎన్ఎంహెచ్ఎం ఉద్యోగులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఈవో శ్రీవాణి కిగురువారం వినపత్రం సమర్పించారు. మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ వేతనాలు సరిగ్గా రాకపోవడంతో కాంట్రాక్టు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి వేతనాలు చెల్లించి వేగవంతం చేయాలని ఆయన కోరారు. పెండింగ్ లేకుండా బిల్లులను
ప్రతినెలా ఇచ్చేలా చూడాలని జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో తెలపడం జరిగినది కాబట్టి ఇక నుంచి ప్రతి నెల వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన డివిజనల్ అధికారి ఉమారాణి






నర్సంపేట జులై 03 తెలంగాణ పత్రిక :దుగ్గొండి మండలమునకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులకు బి ఎల్ వో లకు గురువారం రోజు జడ్పీఎస్ఎస్, దుగ్గొండి నందు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమము ఏ ఎల్ ఎం టి ఎస్ చే నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమము లో నర్సంపేట ఈఆర్ఓ రెవెన్యూ డివిజనల్ అధికారి, పి. ఉమారాణి, , తహశీల్దార్, ఎ. రాజేశ్వర్ రావు. బి ఎల్ ఓ సూపర్ వైజర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణి మాట్లాడుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాపూరిత వాతావరణంలో నిర్వహించాలంటే తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలన్నారు. ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల(బీఎల్వో) పాత్ర చాలా కీలకం అన్నారు.బీఎల్వోలు ఓటరు జాబితా సవరణను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్క ఓటరు పేరును జాబితాలో నమోదు చేయాలన్నారు. బీఎల్వోలకు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


# 12వ వార్డులో పులిమామిడి రాజు చొరవతో ప్రజల దాహార్తిని తీర్చిన బోరు బావి



**సదాశివపేట,జులై 3, (తెలంగాణ పత్రిక ) :** సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం, పాతకేరి, 12వ వార్డు ప్రజలు ఎన్నో రోజులుగా కలలు కంటూ ఎదురు చూస్తున్నటువంటి బోరు బావిని ప్రజల కోరిక మేరకు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధుల సహకారంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు చొరవతో 12వ వార్డు ప్రజలకు బోరు బావిని వేయించారు. ఇట్టి సందర్భంగా వార్డు ప్రజలు తమ సంతోషాన్ని వక్త పరుస్తూ పులిమామిడి రాజుకు తమ వార్డు ప్రజలందరి తరపున కృతజ్ఞతలను తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో పి.ఎం.ఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, రాగం అనిల్, సోమ శంకర్, షేర్అలీ మరియు వార్డు ప్రజలందరు కలిసి బోరు మోటర్ కు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, కొబ్బరి కాయలు కొట్టి తదనంతరం బోర్ మోటార్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు నర్సమ్మ, జయమ్మ, రాణి, స్వరూప, సరోజ, ఎండీ ఆజామ్, గాలెమ్మ సురేష్, వేణు, శివ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రతి రోజు విద్యార్థుల హాజరు ఆన్ లైన్ లో పూర్తి చేయాలి

**-ఎన్.శంకర్ మండల విద్యాధికారి**
**సదాశివపేట మండలం**






**సదాశివపేట, జూలై 3, (తెలంగాణ పత్రిక) :** గురువారం సదాశివపేట మండలంలోని ముభారక్ పూర్(బి) మరియు నాగ్సాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ముబారక్ పూర్(బి) పాఠశాలలో విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా తెలుగు మరియు ఇంగ్లీష్ చదివించి, వ్రాయించడం జరిగిందని, నాగ్సాన్ పల్లి పాఠశాలలో గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని విద్యార్థులు చక్కగా సులభంగా చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. మన మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థుల యొక్క హాజరు ఆన్ లైన్ ఉదయం మే పూర్తి చేయాలని, ఎంతమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారో కూడా ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు మమత, రాంరెడ్డి సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు మమత, రాంరెడ్డి సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## నేటి చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

- **చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ అధ్యక్షులు బంక చిరంజీవియాదవ్**



**చిన్నకోదూరు / సిద్ధిపేట, జూలై 03 (తెలంగాణ పత్రిక):** ఈ నెల 4న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ గురువారం పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4న ఎల్బీ స్టేడియంలో జరగబోయే టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరుగనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులందరూ, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ విభాగాల రాష్ట్ర చైర్మన్లు పాల్గొంటారని.., సిద్దిపేట నియోజక వర్గ మరియు చిన్నకోడూరు మండల ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మైనార్టీ సెల్, ఓబీసీ సెల్ కిసాన్ సెల్, మరియు మహిళా కాంగ్రెస్ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయలని కోరారు. కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ మేకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు, మేకల పోచమల్లు, కూన శ్రీనివాస్, కాముని కనకరాజు, కాముని స్వామి , కూన సంతోష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ హంసిని డీజీ హై స్కూల్లో ఆరోగ్యంపై అవగాహన సదస్సు

- చెవి, ముక్కు, గొంతు సమస్యలపై విద్యార్థులకు ప్రయోగాత్మక అవగాహన కార్యక్రమం
- కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ ఈ ఎన్ టి స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట్



**వేములవాడ, జూలై, 03, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణంలోని హంసిని డీజీ హై స్కూల్లో చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఈ ఎన్ టి స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్ విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతుతో సంబంధించిన సాధారణ సమస్యలు, వాటి నివారణ, ప్రాథమిక చికిత్సల గురించి వివరించారు. సదస్సు అంతటా పలు ప్రయోగాత్మక డెమోలను కూడా నిర్వహించడంతో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు, వారు స్వీయ శ్రద్ధ తీసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని డాక్టర్ వెంకట్ అభిప్రాయపడ్డారు. శుభ్రమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, రోజువారీ దైనందిన పరిశుభ్రత పాటించడం వలన చాలా సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. సదస్సులో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొని ప్రశంసలు తెలిపారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## ప్లాస్టిక్ ను వ్యతిరేకిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం




**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 3(తెలంగాణ పత్రిక) :** ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి,తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా ఉద్యమించడం హర్షించదగ్గ విషయం అన్నారు.ప్లాస్టిక్ ను వ్యతిరేకిస్తూ ఒకపక్క ఉద్యమిస్తూ మరోపక్క వీలైనంతగా ఉచిత క్లాత్ బ్యాగులను పంపిణీ చేయడం వారికి పర్యావరణం పట్ల ఉన్న శ్రద్ధకు నిర్వచనం అన్నారు.వారితో పాటు మనం కూడా ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకొని ప్లాస్టిక్ బ్యాగులను వాడకుండా కేవలం క్లాత్ బ్యాగులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా మండల కన్వీ నర్,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు తీరనున్న ప్రయాణ ఇబ్బందులు

- **ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**





**నర్సంపేట జులై 03 తెలంగాణ పత్రిక :** నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట, నల్లబెల్లి మండలాలలో పలు రోడ్లకు, వంతెనలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనగా నిర్మించ నున్న రోడ్లు,వంతెనలతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగుతా యని,వీలైనంత త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు .వివరాలు.
...మహే శ్వరం నుండి కోనాపురం రోడ్డుపై గురిజాల వద్ద 3 కోట్ల 20 లక్షలతో వ్యయంతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన గురిజాల నుండి కోనాపురం వరకు రూ.3 కోట్ల 10 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.
ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి అడ్డబాట తండా వరకు రూ.1 కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.
ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతగడ్డ తండా వరకు రూ.60 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.ఇటికాలపల్లి ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి మేడిపల్లి వరకు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.రుద్రగూడెం నుండి గుండ్లపహాడ్ వయా గాంధీ నగర్ వరకు రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.

## ఏకు శ్రీవాణి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు




**పరకాల నియోజకవర్గం జులై 03 తెలంగాణ పత్రిక :** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.గత మూడు రోజుల క్రితం బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి గల కారణాలను పాఠశాల ఉపాధ్యాయులను నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... అనుకోని సంఘటన జరగడం బాధాకరమని,పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లోపాలని గుర్తించి ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటా మన్నారు. అనంతరం శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న దళారులను కఠినంగా శిక్షించాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**



**పినపాక,, జులై 3(తెలంగాణ పత్రిక) :** ఓ ఆదివాసి యువకుని ప్రైవేట్ సెక్యూరిటీ గా ఉద్యోగం ఇప్పిస్తామని దళారులు డబ్బులు దండుకోవడంతో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందటం బాధాకర విషయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు.గురువారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడుతూ పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి యువకుడు పూణెం సప్రీట్ ను కొంతమంది దళారులు మణుగూరు సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి 1,50,000 దండుకున్నారన్నారు. ఉద్యోగం రాకపోవడం, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇస్తారో లేరో అనే భయంతో ఆ యువకుడు తీవ్ర మనస్థాపానికి గురైన ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందడం ఇది బాధాకర విషయం అన్నారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న దళారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం ప్రభుత్వ విప్

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తుర్కపల్లి, జూలై 3( తెలంగాణ పత్రిక) :** గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం సుక్య తండాలో,బబ్లు నాయక్ తండాలో ,ధర్మారం , ములకలపల్లి గ్రామాల్లో అంగన్వాడి భవనాలకు . బిలియా నాయక్ తండాలో ఎస్టి కమ్యూనిటీ భవనం, మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, వాటర్ ఫిల్టర్ను ప్రారంభించారు. దత్తాయపల్లిలో గౌడ కమ్యూనిటీ భవనం, గుజ్జవానికుంట తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను సందర్శించారు. ధర్మారం నుండి బిలియా నాయక్ తండకు వేస్తున్న బీటీ రోడ్డును పరిశీలించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు . అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీలను విడుదలగా అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఆలేరు నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు, వాసాలమర్రి గ్రామంలో అదనంగా 130 ఇండ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటిగా పూర్తి చేసుకున్న బాల మల్లయ్య గృహప్రవేశానికి మంత్రి తో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో మొదటిగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని గృహప్రవేశం చేసే వారికి యాటతోపాటు కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలను అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మొదటగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారి గృహప్రవేశానికి వెళ్లి యాటను, పట్టు వస్త్రాలను దంపతులకు అందజేస్తానని అన్నారు. ఇతరులు గృహప్రవేశానికి పిలిస్తే దంపతులకు పట్టు వస్త్రాలను సొంతంగా అందజేస్తానని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. 10 ఏళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇండ్లు, ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. విద్యా, వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. పేదలు చదువుకోవడానికి రెసిడెన్షియల్, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యార్థులకు హాస్టల్లో సన్నబియ్యంతో పాటు మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పంచినా ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఐదేళ్లలో గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఇండ్లను అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఒక వైపు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి తో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నామని అన్నారు .10 ఏళ్ల పేదోడి కల నెరవేరిందని అన్నారు. రోజు గ్రామము, మండలాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం చూపుతున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశీర్వదించాలని అన్నారు. ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పనులు చేసుకుంటూ పోతుంటే ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మరో నెల రోజుల్లో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు? అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందేంతవరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య ,దొనికేన వెంకటేష్ యాదవ్, రామగోని వెంకటేష్ గౌడ్, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, ఎలగల వెంకటేశ్వర్లు, గడ్డమీది నిఖిల్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,ఎరుకల వెంకటేష్ గౌడ్, భూక్య సంతోష్ నాయక్, కొడారి మల్లేష్, గోనె మధు,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలి

- **గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్**



**(తెలంగాణ పత్రిక ప్రతినిధులు ఖమ్మం జిల్లా జులై 3) :** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ఈ నెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియంలో (ఎల్బి స్టేడియం) ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..గ్రామ స్థాయి అధ్యక్షులతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని నాయకులకు, మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, చెరుకుమల్లి రవి, పల్లపు కొండలు, పణితి శ్రీను, శ్రీరామనేని తిరుప తిరావు, కోసూరి శ్రీను, పాలేటి నరసింహారావు, దర్నా రాజశేఖర్, గరిడేపల్లి కిషోర్, తోటకూర గోపి, వీరంశెట్టి సీతారాములు, పల్లం రాజు, అది ఆనందరావు, పణితి సైదులు, తెళ్ళురి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్ వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే పట్టించుకోండి మహాప్రభో అంటూ ప్రజల ఆవేదన






**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 3** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి గాంధీ చౌక్ వద్ద గల పబ్లిక్ టాయిలెట్స్ దుర్వాసన వెదజల్లుతున్నది అందులోకి పోవాలి అనుకుంటే ముక్కు మూసుకొని వెళ్లి లేని రోగాలు కొని తెచ్చుకోవడమే అంటున్నారు స్థానికులు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించిన కనీసం కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గంభీరావుపేటకు ప్రధాన కూడలిగా గాంధీ చౌక్ ని పిలుస్తారు ముఖ్యంగా ఇక్కడినుండే సిద్దిపేట కామారెడ్డి సిరిసిల్ల తో పాటు పట్టణాలకు వెళ్లేవారికి బస్టాండ్ ఆవరణలో ఉంటుంది ఇక్కడ రోజువారి కూరగాయల సంత జరుగుతుంది ఇక్కడికి వేరే గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు పండించిన కూరగాయలు తీసుకవచ్చి అమ్ముతుంటారు ఎప్పుడు నిత్యం రద్దీగా ఉండే కూడలిలో ఈ పబ్లిక్ టాయిలెట్స్ లోకి పోవాలంటే దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిందే అందులో నీటి సౌకర్యం కూడా లేకపోవడం చుట్టుపక్కల గ్రామాల నుండి మండల పనుల నిమిత్తం వచ్చేవారు ఈ పబ్లిక్ టాయిలెట్స్ చూసి గంభీరావుపేటలో గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది ఉన్నారా అంటూ చర్చించుకుంటున్నారు గ్రామ ప్రజలు అధికారులకు
ఎన్నిసార్లు విన్నవించిన వారు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు ఈ పబ్లిక్ టాయిలెట్స్ ను శుభ్రపరచి అందులో నీటి సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## చెల్లని చెక్కు ఆరు నెలల జైలు శిక్ష

**కోదాడ: జూలై 03 ( తెలంగాణ పత్రిక)** :చెల్లని చెక్కు ఇవ్వడంతో 6 నెలల జైలు శిక్ష విధించిన సంఘటన కోదాడ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు నిచ్చింది. కోదాడ కు చెందిన కొదుమూరి ప్రవీణ్ అనే వ్యక్తి నుండి రంగాపురపు ఉమామహేశ్వర్ అనే వ్యక్తి తన అవసరాల కోసం డబ్బు అప్పుగా తీసుకోగా ఆ అప్పు తిరిగి చెల్లించాలని ప్రవీణ్ అడగగా పట్టించుకోకపోవడంతో ఉమామహేశ్వర్ చివరకు 2014లో 5లక్షల రూపాయలకు అప్పు తీసుకున్న సమయంలో 5 లక్షల రూపాయల చెక్కును ఇవ్వడంతో చెక్కును బ్యాంక్ లో ఇవ్వగా చెల్లకపోవడంతో ప్రవీణ్ కోర్టు ను ఆశ్రయించాడు. సుదీర్ఘ విచారణల అనంతరం కేసును విచారించిన ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. భవ్య గురువారం తీర్పు వెలువరించారు. ఇచ్చిన చెక్కు తాలూకా 5 లక్షలు ఇవ్వాలి, చెల్లని చెక్కు ఇచ్చినందుకు 6 నెలల జైలు శిక్ష విధించారు. ఈ కేసులో ప్రవీణ్ తరుపున సీనియర్ న్యాయవాది అక్కిరాజు యశ్వంత్ రామారావు తన వాదనలు వినిపించారు.

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ను కలిసిన నూతన సీఐ



**సత్తుపల్లి, జులై 03 (తెలంగాణ పత్రిక)** :సత్తుపల్లి నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన టి. శ్రీహరి గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లను సత్తుపల్లి పట్టణంలో గల మట్టా రాగమయి దయానంద్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## టిల్ ఫ్లవర్ స్కూల్ బస్ తృటిలో తప్పిన పెను ప్రమాదం

- 40,మంది విద్యార్థుల బస్సులో విల విల ఫిట్నెస్ లేని బస్సులు స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని విమర్శల వెల్లువ




**కల్లూరు జులై 3 (తెలంగాణ పత్రిక)** : కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ బస్సు కు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది సుమారు 40 మంది విద్యార్థిని విద్యార్థులు సీట్లకు మించి ఎక్కువగా ఉన్న విద్యార్థులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యంతో ఫిట్నెస్ లేని బస్సులు అర్హత లేని డ్రైవర్లకు ఇచ్చి విద్యార్థుల ప్రాణాల మీదకు తీసుకు వస్తున్నారని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలకు విద్యార్థుల పట్ల కనీస బాధ్యత కూడా లేదని విమర్శల. వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి సంఘటన పునరావృతం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. వివరణ కోసం ఎంఈఓ నివేదితను చరవాణిలో సంప్రదించగా ఆమె ఫోన్ కట్ చేస్తున్నారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విమర్శలు వెల్లువెత్తుతున్న చోద్యం చూస్తున్న అధికారులు.

## ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ శాఖకు కమిషనర్ రామచంద్రమోహన్ ను దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక జూలై 03 :** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మా దాయ శాఖకు ఇం చార్జి కమిషనర్ కె. రామ చంద్ర మోహన్ ను బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీ శీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతకిరి మహారాజ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం దత్తగిరి మహారాజ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుమతిగా అందించారు.



## ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్, అసంక్రమిక వ్యాధులు, మిషన్ మధుమేహ కార్యక్రమంపై సమీక్ష

- మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, వందరోజుల టిబి లపై సమావేశం
- నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ ఎంపికైన ఉపకేంద్రాలలో
- రికార్డులు అప్డేట్ చేయాలని ఎఈఎఎన్ఎం లకు సూచన
- వనపర్తి జిల్లా వైద్యాధికారి డా.అల్లే శ్రీనివాసులు

**తెలంగాణ పత్రికవనపర్తి జిల్లా ప్రతినిధి జులై 03:** వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్యాధికారి డా.అల్లే శ్రీనివాసులు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, వందరోజుల టిబి కార్యక్రమం, ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్, అసంక్రమిక వ్యాధులు, మిషన్ మధుమేహ కార్యక్రమంపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించబడింది. ప్రధాన సూచనలు: గర్భవతుల నమోదు వంద శాంతం పూర్తిగా చేయాలని, ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా సూపర్వైజర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాలు: పుట్టిన ప్రతి







శిశువుకు సకాలంలో అన్ని టీకాలు వేయించాల్సిన బాధ్యత ఏఎన్ఎంలపై ఉందని పేర్కొన్నారు. టైప్ 1 డయాబెటిస్: జిల్లాలోని బాధితుల వివరాలు సేకరించి జిల్లా కార్యాలయానికి పంపించాలని సూచించారు. హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఫాలోఅప్: మందుల పంపిణీ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోగికి అబ్బా ఐడి జెనరేట్ చేసి, ఎన్ సి డి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. టెలిమెంటల్ హెల్త్: మానసిక సమస్యలు కలిగిన వారు 14416 నంబర్‌కు కాల్ చేసి ఉచిత మానసిక వైద్య సలహాలు పొందవచ్చని తెలియజేశారు. వృద్ధుల ఆరోగ్యం: ప్రతినెలా ఆరోగ్య తనిఖీలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని, అవసరమైతే జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ (ఎన్ క్యువు ఎన్ ఎస్): ఎంపికైన ఉపకేంద్రాలలో అన్ని రికార్డులు అప్డేట్ చేయాలని ఎఈఎఎన్ఎం లకు ఆదేశించారు.్డాటా ఎంట్రీ: నెలవారీ నివేదికలు సకాలంలో అప్లోడ్ చేయాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమలో డా డిఎం, హెచ్ ఒ బి.శ్రీనివాస్డా.శ్రీ సాయినాథ్ రెడ్డి (జిల్లా ప్రోగ్రాం అధికారి), డా.పరిమళ, శ్రీ.వెంకట కృష్ణారెడ్డి (జిల్లా డాటా మేనేజర్), శ్రీ చంద్ర శేఖర్, (జిల్లా ప్రోగ్రాం అధికారి), శ్రీనివాస్ కొండ (జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ

- ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి జిల్లా విపత్తును
- ఎదుర్కొనే చర్యలపై అధికారులతో సమీక్షించిన ఎన్డీఎంఏ అధికారుల బృందం

**వరంగల్ జిల్లా జులై 03 తెలంగాణ పత్రిక** :విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ సాధ్యమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్డీఎంఏ) సీనియర్ అధికారుల బృందం పేర్కొంది. ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ , అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్లు వసీం ఇక్బాల్, డాక్టర్ గౌతమ్ కృష్ణ, సంద్రా, అనుపమా, గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక నవీకరణ, డిజాస్టర్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ కార్యకలాపాలు, విపత్తు ముప్పు తగ్గింపుతో పాటు భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనే వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ సామర్థ్య నిర్మాణంపై అధికారులకు శిక్షణ, సమన్వయం వంటి అంశాల్లో జిల్లాలో చర్యలపై కూడా చర్చించారు. వరదల సమయంలో బాధితులకు చేయూతనివ్వడం, పునర్నిర్మాణ చర్యల్లో అధికార యంత్రాంగం చూపిన చొరవను కూడా బృందం సభ్యులు ప్రశంసించారు.ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సరైన సన్నద్ధత విషయంలో ప్రతి శాఖా తమదైన ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం కీలకమని చెప్పారు. చట్ట ప్రకారం కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రకృతి వైపరీత్యాలపై రియల్టైమ్ హెచ్చరికల వ్యవస్థలో సచేత్ కీలక మైలురాయి అని, ఈ యాప్ పై అధికారులతో పాటు ప్రజలకు ముఖ్యంగా గ్రామస్తులలో అవగాహన కల్పించాలని సూచించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఏఐ, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను పొందుపరచడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఆపద మిత్ర, ఇతర వలంటీర్ సేవలకు ముఖ్యంగా యువతను ప్రోత్సహించాలని ఎన్డీఎంఏ అధికారుల బృంద సభ్యులు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణ ప్రణాళికలతో పాటు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి జాతీయ విపత్తు తగ్గించే నిధిని కూడా అందిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు,జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక




రూపొందించడం జరిగిందని,విపత్తుల సమయంలో చేపట్టే . చర్యలు, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలపై వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వరదల వల్ల ఆకేరు వాగు నీటి వరద వల్ల 40 మంది ప్రయాణికులతో ఉన్న బస్సు నీటిలో దిగ్బంధం కాగా స్థానికుల సహకారంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా బయటికి రావడం జరిగిందన్నారు. గోదావరి కృష్ణ నదుల మధ్యలో వరంగల్ జిల్లా ఎత్తైన ప్రదేశంలో ఉన్నందున వరద ముప్పులేదని, అధిక వర్షాలు కురవడం వల్ల వరద సంభవించే అవకాశం ఉందని, అందుకు నగరంలోని ప్రధాన నాలాలను డీసిల్టేషన్ చేయడం జరిగిందన్నారు. గతంలో రాజులు నిర్మించిన గొలుసు చెట్టు చెరువులలో వర్షపు నీరు చేరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నగరం ముంపు గురి కాకుండా స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని తొలగించడం జరుగుతున్నదని అన్నారు. వర్షపు నీరు చేరుకొనుటకు గాను చెరువులలో పూడికలు తీయడం జరిగిందన్నారు. ఇటీవల భూకంపం సంభవించినప్పుడు జిల్లాలో రిచెట్ స్కేల్ పై 3.5 నమోదైందని, ప్రభుత్వం ద్వారా జిల్లాలో నిర్మిస్తున్న 10 వేల ఇందిరమ్మ గృహాలకు భూకంపం వల్ల నష్టం వాటిల్లకుండా సాంకేతికత అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు సహాయం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా ఆపద మిత్ర కింద 179 వాలంటీర్లను శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.
ఈసారి జిల్లాలో ముందస్తుగా జూన్ నుంచి వర్షాలు కురుస్తున్నందున అధికంగా వర్షాలు పడే అవకాశం ఉందని, విపత్తులు రాకముందే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాస్థాయిలో అన్ని మండలాలు, గ్రామస్థాయిలో కమిటీలను తహసీల్దార్ అధ్యక్షతన ఏర్పాటు చేశామని, అదనపు కలెక్టర్‌ను విపత్తుల జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.



వరద ముంపు ప్రాంతాల్లోని గ్రా మాలపై ప్రత్యేక దృష్టి సారించామని. శిథిలావస్థలో ఉన్న గృహాలను, పాఠశాలలను ముందస్తుగానే గుర్తించి అవరమైతే వారిని ఇతర ప్రాంతాలకు తరలిస్తామని కలెక్టర్ అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు గ్రామాల్లో టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. పీహెచ్సీలలో తగినంత ఔషధాలు అందుబాటులో ఉంచినట్లు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్ల భవనాల శాఖ ద్వారా బ్రిడ్జిలు, కల్వర్ట్ లు ఇరువైపులా బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ద్వారా నగరంలో విపత్తును తక్షణమే ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 27 మంది, సిబ్బంది వాహనాలు బోట్లు రోప్స్ తదితర అన్ని ఎక్విప్మెంట్తో సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రేటర్ వరంగల్లో 170 చెరువులు ఉన్నాయని, 5 ప్రధాన నాలాలను డిసిల్టేషన్ చేయడం జరిగిందని, ప్రభుత్వ నిధులచే నాలాలను అభివృద్ధి, బలోపేతం చేయడం వల్ల నగరంలో ముంపు తగ్గిందన్నారు. తక్షణ సహాయార్థం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో రెస్పాన్స్ టీమ్లను చేయడం జరిగిందన్నారు. నగరంలో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి, నోటీసులు అందించి, గృహాలను తొలగించడం జరుగుతుందన్నారు. 2023లో వరదలు సంభవించినప్పుడు 2200 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఉచితంగా భోజనం, దుప్పట్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.అగ్నిమాపక, పంచాయతీ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ, పోలీస్, వ్యవసాయ శాఖల ద్వారా వరదలు సంభవించినప్పుడు చేపట్టే చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4 తేదీన హైదరాబాద్ లో ఏఐసీసీ,అధ్యక్షులు ఖర్గే సభ కు కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరండి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**కొత్తగూడెం ఆర్ సి జులై 3 (తెలంగాణ పత్రిక ):** కొత్తగూడెం :-4 తేదీన,అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు,మల్లికార్జున ఖర్గే హైద్రాబాద్ వస్తున్న సందర్భంగా జరిగే కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయలి సమ్మేళనానికి కార్యకర్తలు తరలిరావాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమారు,15 వేల,మందితో హైదరాబాదులోని,లాల్ బహదూర్ స్టేడియం( ఎల్ బి స్టేడియం)లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నారన్నారు. రాబోయే స్థానిక సంఘ ఎన్నికల్లో, కార్యకర్తలు చేపట్టే ప్రచార కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేయనున్నారని,కొత్వాల అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో,ఖర్గే, తో పాటు,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తో పాటు రాష్ట్ర మంత్రులు పిసిసి కమిటీ సభ్యులు పాల్గొననున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మీయ



సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని,కొత్వాల,కోరారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ ఎస్విఆర్కె ఆచార్యులు,
ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, బద్దికిషోర్, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, షేక్ చాంద్ పాషా, పులి సత్యనారాయణ, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి మాలోత్ కోటి నాయక్, వాసుమల్ల సుందర్రావు, అలెక్స్, ఓ శెట్టి సాంబయ్య, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, బోధ శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, భవాని, బండి నాగరాజు, కొత్తపల్లి రవి, లింగయ్య నాయక్,
దాసరి యాకయ్య, దేవీలాల్ ,కామాచారి, కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**(తెలంగాణ పత్రిక)జూన్3 కూసుమంచి :** నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్ధిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...



కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు. కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు.

ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ .... నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.... శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాధిక్ అలీ జ్ఞాపకార్థం డెస్కుల వితరణ



**కల్లూరు, జులై 03 (తెలంగాణ పత్రిక) :**కల్లూరు పట్టణం కు చెందిన ప్రముఖ సేవకుడు, తోపుడు బండి ఫౌండేషన్ ఫౌండర్ కీ.శే. సాధిక్ అలీ జయంతి సందర్బంగా గురువారం కల్లూరు మండలం, కొర్లగూడెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో వారి జ్ఞాపకార్థం వారి సతీమణి ఉషా సాధిక్ విద్యార్థుల కొరకు కొర్లగూడెం ప్రాథమిక పాఠశాల కు 16 డెస్కులు, ఖాన్ ఖాన్ పేట ప్రాథమిక పాఠశాల కు 21 డెస్కులు, కల్లూరు ఎన్ ఎస్ పై ప్రాథమిక పాఠశాల కు 18 డెస్కులను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పాఠశాలలకు అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ కీ.శే. సాధిక్ అలీ ఆనాడు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు గురించి కొర్లగూడెం ప్రజలు,

పాఠశాల ఉపాధ్యాయులకు గుర్తు చేసుకున్నారు. సాదిక్ అలీ అనంతరం మళ్ళీ ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్బంగా ఉషా సాధిక్ ని అభినంధించారు. మా పాప ఆశా జ్ఞాపకార్థం మా కుటుంబం కూడా ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద ప్రజలకు ఎంతో సహాయం చేసాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సిసిఎస్ చైర్మన్ నరేంద్ర, ఎసై హరిత, ప్రిన్సిపాల్ చక్రవర్తి, ఉపాధ్యాయులు, సాధిక్ అలీ సతీమణి ఉషా, వారి కుటుంబ సభ్యులు, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నిషేధించాలి పర్యావరణాన్ని కాపాడాలి

- నాయకన్ గూడెం లో హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- రీసైక్లింగ్ చేయగలిగే వాటిని మాత్రమే ఉపయోగించాలి : ప్రాజెక్టు మేనేజర్ బాలసుబ్రమణ్యం



**(తెలంగాణ పత్రిక)జూన్ 3 ఖమ్మం జిల్లా :** కూసుమంచి మండలం, నాయకన్ గూడెం గ్రామంలో, హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం, అవగాహన మీటింగ్ జరిగింది, ఈ సందర్భంగా జరిగిన మీటింగ్ లో ప్రాజెక్టు మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణంలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలు చైతన్య పరిచే అవగాహన కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా నాయకనగూడెం. గ్రామంలో అవగాహన ర్యాలీ తీయడం జరిగింది . ఈ కార్యక్రమంలో. ప్రాజెక్టు మేనేజర్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ , ప్లాస్టిక్ నిషేధించవలసిందిగా, అలాగే రీసైక్లింగ్ చేయగలిగే వాటిని మాత్రమే ఉపయోగించాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందించాల్సిందిగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థులు మరియు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది . ఈ కార్యక్రమంలో .ప్రాజెక్టు ఇన్సిడెంట్ మేనేజర్ కొండల రావు . హైవే సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

# సారంగాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికల నిర్వహణ త్వరగా పూర్తి చెయ్యాలి

- మండల ఆర్యవైశ్య సంఘము, సారంగాపూర్

**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూలై 3 :**జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అనుబంధము), (గ్రా పెంబట్ల మం? సారంగాపూర్, జగిత్యాల అధ్యక్షులు మర్యాల రాజన్న , ప్రధాన కార్యదర్శి యాసాల మల్లికార్జున్ ,గంప శ్రీనివాస్ ,తేదీ 26-06-2025, మైలారపు లింబాద్రి ,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జగిత్యాలకి,సారంగాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికల నిర్వహణ గురించి సారంగాపూర్ మండల ఆర్యవైశ్య సంఘము కార్యవర్గ పదవీ కాలము ముగిసి చాలా కాలము గడిచినది. ఇందువలన మండల సంఘ సభ్యులు ఎన్నికలు నిర్వహించవలెనని కోరుతూ చేసిన సంతకముల ప్రతిని జతపరుచుచున్నాము. కావున ఇట్టి విషయమును మీరు పరిశీలించి, సత్వరమే నూతన కార్యవర్గమును ఎన్నుకొనుటకు ఎన్నికలు నిర్వహించగలరని మాయొక్క మనవి. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే. సదా వాసవి మాత సేవలో...జతపరిచినవి మండల సంఘ సభ్యులు ఎన్నికలు నిర్వహించుటకు ఆమోదించిన సంతకముల లిస్టు. యాసాల మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శి,గంప శ్రీనివాస్ కోశాధికారి బొడ్ల వీరేశం సభ్యులు.





# అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది మంత్రి పొంగులేటి



**(తెలంగాణ పత్రిక)జూన్ 3 కూసుమంచి :** మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ

- డిసిహెచ్ ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్





**హుజురాబాద్ జూలై 03 (తెలంగాణ పత్రిక):** హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ హాస్పటల్లోని ల్యాబ్ ను క్యాజువాలిటీలను వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలు వైద్యుల పనితీరు ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను తెలుసుకోవడం జరిగింది. సీజనల్ వాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని డాక్టర్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. రోగులకు వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పాటు హాస్పిటల్ సూపర్డెంట్ వెంకట్ రెడ్డి, డాక్టర్లు ఉన్నారు.

# గురుపౌర్ణమి వేడుకల కరపత్రం ఆవిష్కరణ



- దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు

**కోదాడ : జూలై 03 ( తెలంగాణ పత్రిక) :** కోదాడ మండల పరిధిలోని షిరిడి నగర్ నల్లబండగూడెం గ్రామంలో వేంచేసియున్న శిరిడీ సాయిబాబా మందిర దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా జూలై 09, 10 ఈ రెండు రోజులు కార్యక్రమాలను నిర్వహించుటకు దైవజ్ఞులు కమిటీ పెద్దలు భక్త బంధువులు నిర్ణయించారని మన సనాతన ఆచారంతో ప్రతి సంవత్సరం వ్యాస పౌర్ణమి గా జరుపుకొను ఆషాడ శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని శిరిడి సాయిబాబా మందిరం నల్లబండ గూడెంలో 10 వేల మంది భక్తుల నడుమ గురు పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొని స్వామి వారి వేడుకలను విజయవంతం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. దాతల సహకారంతో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దేవుని ప్రసాదాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయి భక్త బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయులు




**కొడిమ్యాల, జూలై 3 (తెలంగాణ పత్రిక):**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వరూపకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కొడిమ్యాల మండల శాఖ సభ్యులు గురువారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో, నవంబర్ 2024లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సంబంధించి, వారు పనిచేసిన రోజులకు డ్యూటీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని అభ్యర్థించారు. తెలంగాణ ప్రభుత్వం ఆ సర్వేను ఉపాధ్యాయులచే నిర్వహించగా, వారి సేవలను గుర్తించి తగిన రీతిలో సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఆదిరెడ్డి, సభ్యులు గుడి భూపతిరెడ్డి, సాయిని ఐలయ్య, మిట్టపల్లి దేవరాజం తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి గణపేశ్వరాలయంలో వనమహోత్సవ కార్యక్రమం



**కూసుమంచి, జులై 3 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :**కూసుమంచి మండల కేంద్రంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి (గణపేశ్వరాలయం) లొ వన సమహొత్సవం కార్యక్రమం నిర్వహించారు, శివాలయంలో మొక్కలను నాటారు, ఆలయానికి వచ్చి పోయే భక్తులకు మంచి వాతావరణం కలిగించే విధంగా పూల చెట్లు, పండ్ల చెట్లు, వివిధ రకాల మొక్కలను నాటారు, ఈ కార్యక్రమానికి హాజరైన ఈవో,కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్స్ అలాగే ప్రధాన అర్చకులు జూనియర్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కూసుమంచి గ్రామ ప్రజలు, శివ భక్తులు ఆలయ కమిటీకి, అర్చకులకు, ఈవో కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మంచిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి



**తుర్కపల్లి, జూలై 3 (తెలంగాణ పత్రిక) :**నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఈ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు హాజరు కావాలని కోరారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నిదానంతో బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్న తరుణంలో నేడు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని, రాబోవు స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మోహన్ బాబు, దేవరుప్పల ఐలయ్య పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరం కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్



**తెలంగాణ పత్రిక జూలై 03రాయికోడ్ :** మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప్పట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరం అని మండల సీనియర్ నాయకుడు మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్ అన్నారు

## నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని

- విద్యార్థినిని అభినందించిన మిలీనియం స్కూల్ పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి




**జమ్మికుంట, జూలై 03 (తెలంగాణ పత్రిక)** :జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న మేకప్ సరయు నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిందని న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ మిలీనియం హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న సరయు రాష్ట్రస్థాయి హిందూ ప్రచార వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో నిర్వహించిన నృత్య పోటీలలో తన సత్తాను చాటి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థాయిలో బహుమతి సాధించడం అభివృద్ధి చేయమని వారు తెలిపారు. ఇటు చదువులోనూ ఎప్పుడూ ముందు వరుసలో ఉండే సరయు తనకు చిన్నప్పటినుండి అలనాటి ప్రాచీన కలయినటువంటి కూచిపూడి నాట్యాన్ని పట్టణంలోని జోషిక నాట్య కళాక్షేత్రం గురువు బాధెల స్వప్న వద్ద నేర్చుకొని రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావడం శుభసూచకమని భవిష్యత్తులో ఆ బాలిక మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమెలోని కళా నైపుణ్యాన్ని గుర్తించి ఆమెను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి విశ్వనాథరెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా డా.యలమంచి ఉదయ్ కిరణ్ కి సత్కారం



**రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 03,(తెలంగాణ పత్రిక) :** మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మకమైన హానరి డాక్టరేట్ , నేషనల్ సేవారత్న అవార్డుల పురస్కారం లు అందుకున్న సందర్భంగా తమ బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి యలమంచి ఉదయ్ కిరణ్ విశిష్టమైన ప్రజాసేవా దృక్పదం తో చేసిన కార్యక్ర మాలను గుర్తించి రెండు అవార్డుల పురస్కారం లకు గాను శాలువాతో సత్కరించి, ఆయనకు ఇటీవల లభించిన క్రింది గౌరవాలను అభినందించారు. సేవారత్న నేషనల్ అవార్డు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ఇది యలమంచి ఉదయ్ కిరణ్ సేవా పయనానికి గౌరవప్రదమైన గుర్తింపు. ప్రజల సంక్షేమం కోసం నిబద్ధంగా నడిచే ఆయన మార్గం, ఈ గౌరవంతో మరింత స్ఫూర్తిని పొంది ప్రజా సేవలో నిబద్ధత కలిగిన సేవలు అందించాలని అభిలషించారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం అందించాలి

**- కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి**



**పినపాక,, జులై (తెలంగాణ పత్రిక) :**మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం అందించాలని జానంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం పినపాక మండలం జానంపేట కాంప్లెక్స్ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల కొత్త గుంపు, ప్రాథమిక పాఠశాల దుబ్బ గుడంను ఆమె సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మధ్యాహ్న భోజన పథకం ప్రతిరోజు మెనూ ను పరిశీలించారు . ఫ్రీ టెస్ట్ బుక్స్ యూనిఫామ్ అందించారా లేదే అనే వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు భద్రాద్రి జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా విత్తనాల సేకరణ ప్రతి పాఠశాలలో చేపట్టాలని తెలిపారు పిల్లల చేత విత్తనాలను సేకరించాలని ఆ విత్తనాలను విద్యార్థుల చేతనే నాటించి పెంచేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ సందర్శనలో సందర్శనలో కాంప్లెక్స్ సిఆర్పి ముకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజా

- అన్నదాన కార్యక్రమం నిర్వహించినవారు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు



**శివంపేట/తెలంగాణ పత్రిక03 :**శివంపేట మండలం,గూడూరు శ్రీ గురు పీఠంలో గురువారం రోజున దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా అభిషేకం, అర్చన,విశేష పూజలు, పూజ అనంతరం భక్తులకు అన్నా ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. అన్న వితరణ కార్యక్రమాన్ని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మరియు భక్తుల, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో వివిధ సమస్యలపై ఏంపిడిఓ కు వినతి పత్రం అందజేత



**మంగపేట,జులై ,03(తెలంగాణ పత్రిక)** :మండలంలో మంగపేట బీజేపీ బూత్ అధ్యక్షులు ఎడ్లపల్లి సాయిరాం ఆధ్వర్యంలో బుధవారం మండలంలో వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు సీసీ రోడ్లు వర్షాకాలంలో మంచినీటి సమస్య రెవిన్యూ సదస్సు రేషన్ కార్డ్స్ రాజీవ్ యువ వికాసం అనేక ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందాలని పలు సమస్యలపై బీజేపీ మండల శాఖ నాయకులు మండల ఎంపీడీఓ బద్రు నాయక్ ను కలిసి గ్రామ సమస్యలపై వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది మండల ఎంపీడీఓ పలు సమస్యల మీద సానుకూలంగా స్పందించడం జరిగింది ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందేటట్టు పథకాలు పొందే విషయంలో ఎలాంటి అక్రమాలు అవినీతి కి తావు లేకుండా తగు చర్యలు వీలైనంత తొందరగా తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా ,జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు మాజీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్లా రాంకీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య బాలగాని కొమరయ్య కర్రి శ్రీనివాస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటీ నవీన్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ గోమాస సావిత్రి పాల్గొన్నారు.

## రహదారులపై దమ్ము చక్రాలు నడపరాదు ఎస్సై అశోక్

- అబ్దుల్లాపూర్ లో దమ్ము చక్రాలు తరలించే వాహనాన్ని ఏర్పాటు చేసిన గ్రామస్తులు
- గ్రామస్తులను అభినందించిన ఎస్సై




**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 3 (తెలంగాణ పత్రిక):** రహదారులపై దమ్ము చక్రాలు నడపడం వల్ల ఏళ్ల పాటు మన్నికగా ఉండాల్సిన రహదారులు అనతి కాలంలోనే చెడిపోవడం జరుగుతుందని ఇకముందు తమ గ్రామంలో అలా జరగకూడదనే ఉద్దేశంతో మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామస్తులు దమ్ము చక్రాలను తరలించటానికి ఒక ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గురువారం స్థానిక ఎస్సై అశోక్ ను ఆహ్వానించి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్సై అశోక్ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రజలు, ప్రయాణికుల రాకపోకల సౌకర్యార్థం కోట్ల నిధులు మంజూరు చేసి రహదారుల నిర్మాణం చేపడుతుందని కానీ వాటిపై దమ్ము చక్రాలు(కేజీ వీల్స్)నడపడం వల్ల ఐదు సంవత్సరాలపాటు మన్నికగా ఉండాల్సిన బీటీ రోడ్లు సంవత్సర కాలంలోనే అధ్వానంగా మారుతున్నాయని అన్నారు. ఇలా రహదారులపై కేజీ వీల్స్ నడపడం చట్టరీత్యా కూడా నేరమని ఇలా రోడ్లపై ఇష్టారీతిన కేజ్వీల్స్ నడిపే ట్రాక్టర్ల యజమానులపై రెవెన్యూ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఈరోజు అబ్దుల్లాపూర్ గ్రామస్తులు కేజీ వీల్స్ ని ఒక చోటు నుంచి మరో చోటుకు తరలించడానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఈ ఆలోచన చేసిన గ్రామస్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల రైతులు, ట్రాక్టర్ల యజమానులు అబ్దుల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని రహదారులపై నిబంధనలకు విరుద్ధంగా కేజీ వీల్స్ ను నడపకుండా వాటి తరలింపుకై ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సజ్జు భాయ్ నియామకం

- బీసీ సంఘం కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటాను



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జులై 3 :**బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పంజా సజావర్ అలీ సజ్జు భాయ్ ని నియమిస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సమక్షంలో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్య గురువారం నాగారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో నియామక పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు న్యాయం జరిగేంత వరకు వివిధ పద్ధతులలో ఉద్యమాలు చేయడమే తమ విధానం అన్నారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదని 76 ఏళ్ల తర్వాత కూడా చట్టసభలలో వాటా కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందన్నారు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సజావుగా జరగాలని అన్నారు, చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని. గ్రామా మండల జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామన్నారు, తెలంగాణ ఉద్యమం తరహాలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎల్లయ్య పిలుపునిచ్చారు. పంజా సజ్జు భాయ్ మాట్లా డుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపారు, తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు, బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని బీసీ కులాల ఐక్యత కోసం బీసీల హక్కుల సాధన కోసం వారి సంక్షేమానికి అభ్యున్నతికి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెలిదే నాగేశ్వర్ పోలు నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలి



**మునగాల - ప్రతినిధి, జూలై 3, (తెలంగాణ పత్రిక) :** రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో గురువారం నిక్షయ్ శివిర్ క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించడం జరిగింది. టీబి నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ వారానికి మించి దగ్గు, దగ్గినప్పుడు కళ్ళే పడటం, చాతిలో నొప్పి, బరువు తగ్గడం రాత్రిపూట జ్వరం రావడం, ఆకలి ముందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి స్థానిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేపించుకోవాలనీ తెలియజేశారు. క్షయ వ్యాధి సోకిన వారు 6 నెలల మందులు వాడటం ద్వారా పూర్తిగా నయమవుతుంది దీనినీ నిర్లక్ష్యం చేయడం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణించవచ్చు. ముందు జాగ్రత్తగా ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ వ్యాధి శరీరంలో అన్ని అవయవాలకు వ్యాపిస్తుంది. ముఖ్యంగా వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బిపి షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు వృద్ధులకు ఈ వ్యాధి త్వరగా సోకుతుంది కాబట్టి పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాలి. ప్రస్తుతం 12 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నాము, వైద్య శిబిరంలో జిల్లా కేంద్రం నుండి తీసుకొని వచ్చిన డిజిటల్ ఎక్స్ రే ద్వారా 100 మందికి పరీక్షలు చేశాము 38 మంది నుండి కళ్ళే సేకరించి పరీక్షల కోసం జిల్లా కేంద్రం లాబరేటరికి పంపించాము క్షయ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం నుండి ఉచితంగా 6 నెలలు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్లు అందిస్తాము. ప్రజలు ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 8 వ తారీకు మాధవరంలో 10 వ తారీకు నర్సింహులగూడెంలో వైద్య శిబిరాల ను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ జయమ్మ , టీబి సూపర్వైజర్ సుభాషిని, టీబీ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, జిల్లా టీబీ కోఆర్డినేటర్ బడుగు ప్రసాద్, డి ఈ ఓ మాధవ్ ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, ఏఎన్ఎంలు బి పద్మ , కె పద్మ, ఆశ వర్కర్లు రమణ, జ్యోతి, లక్ష్మి, నాగమ్మ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల కోసమే కాంగ్రెస్ నాయకుల ఆరాటం

- శిలపలకాలు జీవోలు ఏజెన్సీ పేరు లేకుండా నే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు
- అభివృద్ధి అంటే లాభం వచ్చే రోడ్లు పనులు మాత్రమే చేయడం కాదు అసంపూర్తిగా ఉన్న రోడ్లు
- ఇతర పనులను కూడా పూర్తి చేయాలి
- మెడికల్ కళాశాలలో ఉద్యోగాల పేరుతో దందాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.
- రైతులకు మహిళలకు వృద్ధులకు బాకీ ఉన్న సొమ్మును చెల్లించిన తర్వాతనే ఎన్నికలలో కాంగ్రెస్
- పార్టీ నాయకులు ఓట్లు అడగాలి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట జులై 03 తెలంగాణ పత్రిక :**నర్సంపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిటిజెన్ ఫంక్షన్ లో నిర్వహించడం జరిగింది...ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు ..నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా, చంద్రాయపల్లి, గురజాల గ్రామాల నుంచి పలు కుటుంబాలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ సమక్షంలో చేరిక...ఈ సందర్భంగా మాట్లాడుతూ....నేను తెచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో బ్రిడ్జిలు, చెక్ డ్యాంలు ,బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నా గెలిచినా ఎమ్మెల్యే...నేను తెచ్చిన జీవో లు దొంగ జీవోలు అన్న ఎమ్మెల్యే నేడు అదే నిధులతో రోడ్లు వేసి ప్రారంభోత్సవాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారని హడావుడిగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ..ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు ...శిలాఫలకాలు, జీవోలు,ఏజెన్సీ పేరు లేకుండానే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయాల్సిన అవసరం ఏముందో చెప్పాలి...అభివృద్ధి అంటే లాభం వచ్చే రోడ్ల పనులు మాత్రమే చేయడం కాదు అసంపూర్తిగా ఉన్న రోడ్లు ఇతర పనులను కూడా పూర్తి చేయాలి...తండాలకు గ్రామపంచాయతీలకు నేను తీసుకువచ్చిన రోడ్లను రద్దు చేసిన ఎమ్మెల్యే వాటి పనులను వెంటనే ప్రారంభించాలి..గోదావరి నీటిని మాదన్నపేట చెరువుతో అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతుల ,వ్యవసాయ అభివృద్ధికి పనిచేసినా..పేద ప్రజల వైద్యం, విద్యా కోసం, మెడికల్ కళాశాలను,జిల్లా హాస్పిటల్, తీసుకువచ్చిన నేను ఈరోజు దాన్ని కాపాడుకునే దిక్కు లేకుండా పోయింది..మెడికల్ కళాశాలలో ఉద్యోగాల పేరుతో దందాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..రైతులకు ,మహిళలకు, వృద్ధులకు బాకీ ఉన్న సొమ్మును చెల్లించి నాకే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలి..గత ఎన్నికల్లో నాకోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను నాయకున్నీ రానున్న ఎన్నికల్లో గెలిపించే పూర్తి బాధ్యత నాది..నేను తీసుకువచ్చిన స్పెషల్ ఎస్డిఎఫ్ నిధుల తో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకం, మహిళా సంఘ భవనాలు, కమ్యూనిటీ హాల్స్ ,గ్రామపంచాయతీ భవనాలు ,సెంట్రల్ లైటింగ్,మాజిద్,చర్చి,దేవాలయాల పనులను కూడా పూర్తి చేయాలి ..కక్షపూరితంగా మెజార్ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి...గ్రామాలలో మహిళలు,వృ ద్ధులు, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీణవంక ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**వీణవంక ప్రతినిధి, జులై 3( తెలంగాణ పత్రిక)** :వీణవంక మండల కేంద్రంలోని అంకుస్ పల్లి పరిధిలో ఇటీవలే యాక్సిడెంట్ కు గురైన,బేతిగల్ గ్రామ మాజీ సర్పంచ్ సారయ్య, వార్డ్ మెంబర్ సంపత్ లు హనుమకొండ లోని మాక్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా, గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రమాద బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

## తిప్పాయపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఉదారత

**కొడిమ్యాల, జూలై 03.తెలంగాణ పత్రిక :** కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యం,వారి కూతుళ్లు మౌనిక, మాన సలతో కలిసి ఒక గొప్ప ఉదారతకు ఉదాహరణగా నిలిచారు.వారి పాఠశాలలో చదువుతున్న రీషిక అనే విద్యార్థిని కుటుంబం అత్యంత బీదవ్యవస్థలో జీవిస్తోంది.ఆమె తండ్రి మరణించగా,తల్లి బీడీలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది.ఈ పరిస్థితిని తెలుసుకున్న సత్యం, రీషిక పేరుతో స్థానిక పోస్టాఫీసులో రూ.20,000 ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఇంతేకాదు,సత్యం కుమార్తెలు పాఠశాల విద్యార్థులకు



ఉచితంగా నోట్‌బుకులు,పెన్నులు, పెన్సిల్స్, తెలుగు మరియు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ బుక్స్ ,పలకలు తదితర విద్యా సామగ్రిని అందజేశారు.వారు చేసిన ఈ సేవా కార్యక్రమం ఇతరులకు స్ఫూర్తిదాయకం.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# శంకుస్థాపనలు సరే పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు

- హుస్నాబాద్ పట్టణంలో పలు వార్డుల్లో ప్రారంభం కాని బిటి రోడ్డు పనులు
- వార్డుల్లో రోడ్లన్నీ బురదమయం
- అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బి ఆర్ ఎస్
- నియోజకవర్గ అధికార ప్రతినిధి



**హుస్నాబాద్, జూలై 03 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వార్డుల్లో పి.టి రోడ్లకు ప్రాణులను ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఆ పనులను ప్రారంభించే నాధుడే కరువయ్యాడని దీంతో వర్షాకాలంలో రోడ్లన్నీ బృందమయం కావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయని హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు మల్లికార్జున్రెడ్డి ఆరోపించారు గురువారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో వారు తమ నాయకులతో పర్యటించి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణం లో కొన్ని వార్డుల్లో గుంతలపడి రోడ్లన్ని అధ్వానంగా తయారయ్యాయని, దింతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు మరియు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకునే పరిస్థితిలో లేరని గతం లో మిషిన్ భగీరథ పైపుల కోసం కాంట్రాక్టర్లు రోడ్ల అన్ని తవ్వి పైపులు వేసిన తరువాత వాటి గుంతలు పూడ్చకుండా కాంటాక్టర్ వదిలిపెట్టాడని వారు ఆరోపించారు తరువాత 2023 సంవత్సరం లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తరువాత హుస్నాబాద్ పట్టణం లో ని ప్రతీవార్డు అభివృద్ధి పనుల కోసం నిధుల కేటాయించారని అ పనుల కోసం మంత్రి శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడిచిన ఇంకా కొన్ని వార్డుల్లో పనులు ప్రారంభం కాలేదని పెండింగ్ లో ఉన్న పనులను ఎందుకు ప్రారంస్తలెరో చెప్పాలని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు పనులపై దృష్టి పెట్టి వెంటనే ప్రారంభించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారుఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, పార్టీ నాయకులు గడ్డం సదన%శ్రీ%దాం బత్తుల జీవన్ కందుకూరి సతీష్, కాలని వాసులు రామన్న రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పనులలో జాప్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం
- నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ హైమవతి సమీక్ష






**హుస్నాబాద్, జులై 03 (తెలంగాణ పత్రిక) :**గురువారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
హుస్నాబాద్ నుండి కొత్తపల్లి 4 వరసల రహదారి నిర్మాణం పనులు ఆయా శాఖల అధికారులు వేగంగా పర్మిషన్ లు ఇవ్వాలని టెండర్ విధానం పూర్తి చేసి రోడ్లు ఇరువైపుల చెట్లు నరకడం, తొలగించడం ఈ నెల చివరకల్ల పూర్తి చేయాలని రోడ్డు పనులు మొదలవ్వాలని ప్రతి పని ఒక టైం ఫ్రేమ్ పెట్టుకుని పనిచేయాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అంతక్క పేట లో 220కెవి విద్యుత్ జంక్షన్ 10 ఎకరాల స్థల తహసిల్దార్ దగ్గర రెడీ గా ఉందని ట్రాన్స్కో అధికారులు వెంటనే ఆయా అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లెల గడ్డ వద్ద శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల కు సంబంధించిన స్థల సేకరణ పూర్తీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని అనుమతులు రాగానే ఇంజనీరింగ్ అధికారులకు అందిస్తామని తెలిపారు.కొత్తచెరువు బండ్ డెవలప్మెంట్ కోసం ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వాలని తెలిపారు. రంగనాయక సాగర్ నుండి నీటిని అందించడం కోసం బస్వాపూర్, పోరెడ్డి పల్లి లో కాలువల భూ సేకరణ ప్రక్రియ అవార్డ్ స్టేజ్ పూర్తయిందని తెలిపారు.హుస్నాబాద్ నుండి జనగాం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణం ప్రపోజల్ స్టేజ్ లో ఉందనీ నాక్ సెంటర్ కోసం స్థల సేకరణ పూర్తయిందని తెలిపారు.హుస్నాబాద్ రింగ్ రోడ్డు ప్లానింగ్ చేసి మూలమలుపులు ఎక్కువగా లేకుండా వాహనదారులు సులభంగా వెళ్లేందుకు మ్యాపింగ్ చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు .హుస్నాబాద్ లో అర్టిఏ యూనిట్ ఆఫీస్ కోసం ల్యాండ్ అందించామని ప్రపోజల్ స్టేజ్ ఉందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో పి జి కోర్సెస్ ఏం.కామ్ కోర్సు 60 సీట్లు మజూరైయ్యాయని, ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయిన ఇల్లు గ్రౌండింగ్ కలవాలని ఏంపిడిఓ, మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు.150 పడకల ఆసుపత్రి, కోహెడ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్యాంప్లెక్స్ నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్కు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సింగరాయకొండ ప్రాజెక్ట్ ద్వారా కొత్త ఆయకట్టుకు నీరు అందించడం కోసం కాలువల భూ సేకరణ పనుల, స్పోర్ట్స్ స్టేడియం లో ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్, జిమ్ ప్రపోజల్ గూర్చి తదితర అభివృద్ధి కార్యక్రమాల గూర్చి అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్మూర్తి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- చనిపోయిన కార్మిక కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలి
- నిర్లక్ష్యం వహించిన సిగాచి పరిశ్రమ యజమాన్యను కఠినంగా శిక్షించాలి
- జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్


పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సిగాచి కంపెనీ యొక్క నిర్లక్ష్యం

**సదాశివపేట, జూలై 3,( తెలంగాణ పత్రిక) :**పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సిగాచి పరిశ్రమ యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వలన నలభై రెండు మంది కార్మికులు చనిపోయారని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలని ఇంతటి ప్రమాదానికి కారణమైన కంపెనీ యజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని సి ఐ టి యు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఆయన మాట్లాడుతూ పాషా మైలారం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఇంతటి ఘోరమైన ప్రమాదం జరిగిందంటే ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు పరిశ్రమలను సరైన సమయంలో తనిఖీలు చేయకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి ఇప్పటికి ఇంకా అనేకమంది ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య ఉన్నారు అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రమాదానికి కారణమైన కారణాలు ఏమిటో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమ యజమాన్యంపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు ఇలాంటి ప్రమాణాలు జిల్లాలో ఏ పరిశ్రమలో జరగ కుండా అధికారులు తనిఖీలు నిర్వహించి తగు జాగ్రత్తలు వహి ంచే విధంగా యజమానాలకు చెప్పాలని ఆయన అన్నారు ఆస్పత్రిలో ఉన్న కార్మికుల కుటుంబాలను కూడా యాజమాన్యం ఆదుకోవాలని చనిపోయిన ప్రతి కార్మిక కుటుంబానికి తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఘనంగా కింగ్ డోమ్స్ కల్చర్ మినిస్టీస్, రక్తదాన శిబిరం

- ఎస్ కే అం జుమనార బేగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పినపాక
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు జులై 3/ తెలంగాణ పత్రిక న్యూస్ :**తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఏరియా వంద పడకల ఆసుపత్రి లో గురువారం కింగ్ డోమ్స్ కల్చర్ మినిస్ట్రీస్ మరియు ఎస్.కె అంజుమనారా బేగం ఆధ్వర్యంలో డాక్టర్ కె సునీల్, మజ్దూనేకర్, మెడికల్ సూపరింటెండెంట్, సహాకారం తో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్ కే అంజుమనార బేగం బిటిపియేస్ లో ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తూ సామాజిక సేవ చేయడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. అదేవిధంగా యాక్సిడెంట్, ఆపరేషన్ సమయాలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వాకి రక్తం లభించక చాలా ఇబ్బంది పడిన సంఘటన ఎన్నో సందర్భాలు ఉన్నాయని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్త శిబిరాలలో యువకులు పాల్గొని రక్త దానం చేస్తే,
ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేసిన వారవుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.
రక్తదానం చేసిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ పండ్లు, పండ్ల రసాలను అందజేశారు. అనంతరం క్యాజువాలిటీ లో రోగులని కలిసి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వంద పడకల హాస్పిటల్ కి వచ్చే పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని శానిటైజింగ్ తరచుగా చేయాలని, సిబ్బంది రోగుల పట్ల ఆప్యాయయతతో మెదలాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.

కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ఉపాధ్యక్షులు చైతన్య నాయుడు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సుబ్బారెడ్డి ,మం డల ముఖ్య నా య కులు, కార్యకర్తలు, వైద్యులు, వైద్య సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలలో పారిశుద్ధ్యం పనులు శూన్యం

- గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉన్నది
- పంచాయతీ ట్రాక్టర్ లు ఎప్పుడో ఒకసారి వస్తున్నాయి
- విధి దీపాలు వెలగడం లేదు
- అధికారులు మొద్దు నిద్ర విడాలి



**పినపాక,, జులై 03(తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఏజెన్సీ మండలంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉన్నది. ముసురు వానలు కురుస్తుండడంతో ఎక్కడపడితే అక్కడ బురద నీరు నిల్వ ఉంటుంది. ఏజెన్సీ గ్రామాలు రోగాలు విజృంభిస్తున్నాయి. తో గూడెం గ్రామ ంలో ఇప్పటికే 20 మంది డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. గ్రామాలలో బ్లీచింగ్ దోమల మందు కొట్టించకపోవడంతో ప్రజలు జ్వరాలతో నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ ప్రభుత్వానికి పారిశుధ్య పై ఎలాంటి సోయి లేకుండా పోయింది. బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ తరపున త్వరలోనే అన్ని గ్రామాలలో పర్యటిస్తా. నిజా నిజాలను అధికారులకు తెలియపరుస్తా.

## సానుభూతి చాటుకున్న స్విగ్గి ఇన్‌స్టామార్ట్ రైడర్స్



**కరీంనగర్ టౌన్, జూలై 3(తెలంగాణ పత్రిక ) :**కరీంనగర్ లోని స్విగ్గి ఇన్‌స్టామార్ట్ రైడర్స్ తమ తోటి రైడర్స్ కి ఆసరాగా నీల్చారు.ప్రమాదవాశాత్తు ఈగాలా కిరణ్, నిజాంపేట్ శ్రీనివాస్ అనారోగ్య బారినపడ్డారు. రైడర్స్ కట్టారాంపూర్ లోని మైదానంలో క్రికెట్ మ్యాచ్ ఆడి ప్రైజ్ మనీ 8000 రూపాయలు అనారోగ్య బారిన పడిన వారికీ అందించారు.వర్షకాలంలో రైడర్స్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమం లో ఇన్‌స్టామార్ట్ రైడర్స్ పాల్గొన్నారు.

# పురుగుల అన్నం తినలేం



**బోథ్, జులై3,తెలంగాణ పత్రిక :**బోథ్ మండల కేంద్రంలోని ఎస్.టీ. హాస్టల్ లో విద్యార్థులకు పెట్టె భోజనంలో పురుగులు వస్తున్నయని విద్యార్థులు హాస్టల్ ఇంచార్జ్ ని తెలపగా, సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారి ఆ విద్యార్థికి టీసీ ఇస్తానని బెదిరించాడని బాధ పడుతున్నారు. తమ సమస్య ఎవరితో చెప్పుకోవాలో తెలియక విద్యార్థులు సతమతమౌతున్నారు. అన్నం సుద్ద లాగా అవుతుందని, పప్పు కూడ నీళ్ల మాదిరిగా ఉంటుందని ప్రతీ రోజు నాణ్యత లేని భోజనం చేయలేక పోతున్నామని బాధపడుతున్నారు.

## పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**ఆమనగల్లు జులై 3 తెలంగాణ పత్రిక :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలని కడ్తాల్ తహసిల్దార్ ముంతాజ్ వినతి పత్రం అందించడం జరిగింది . రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం విలేకరుల సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లను ,ఫీ రేయంబర్సుమెంట్ విడుదల చెయ్యడం లేదన్నారు. పేద ,మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ పైన ఆధార పడి చదువుకుంటున్నారు. వారికి సకాలంలో స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ అందక చదువుకు దూరం అవుతున్నారనీ తెలిపారు. కళాశాలలు ఫీజు కడితేనే పరీక్షలకు అనుమతిస్తున్నాయి. ఫీజులు కట్టలేక విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారన్నారు. .ఫీజు కట్టని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. దానితో వారు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారనీ తెలిపారు. .ఇప్పటికి అయినా ప్రభుత్వం మేల్కొని వెంటనే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలన్నారు.లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పవన్ నాయకులు రమేష్ ,సందీప్ ,హరీష్ గౌడ్ ,హేమంత్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి గ్రామంలో చిన్నారులకు స్కూల్ బుక్స్, పెన్నుల పంపిణీ





**కొడిమ్యాల, జూలై 03 ఎ తెలంగాణ పత్రిక :**గాజుల శ్రీనివాస్ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో, ఇటీవలే తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు శన్ముఖ ప్రియ (12), రిషికేష్ (11) అనే పిల్లలు, వారి మేనత్త వకుల వద్ద నివసిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ తరఫున,గాజుల శ్రీనివాస్ ధర్మపురిలో తల్లిదండ్రులను కోల్పోయిన ఈ చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగ్‌లు మరియు షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గాజుల శ్రీనివాస్ (మెకానిక్ అంతర్గం) మరియు శ్రీనివాస్ మిత్రుల సహాయంతో ఆలయ సూపరింటెండెంట్ కిరణ్, నంబి జయశ్రీ (రికార్డ్ అసిస్టెంట్) సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గాజుల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, భోగ శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "ఇలాంటి మంచి కార్యక్రమాలు శ్రీనివాసుల గ్రూప్ సభ్యులు ఇంకా కొనసాగించాలి"అని అభినందనలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## సినిమా టెక్నాలజీ, సాఫ్ట్వేర్ కోర్సులపై అవగాహన

**సిద్దిపేట / చిన్నకోడూరు, జూలై 03 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఇబ్రహీం నగర్ లో సినిమా టెక్నాలజీ, సాఫ్ట్వేర్ కోర్సులపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్మీడియట్ తరువాత ఆసక్తిగల విద్యార్థులు ఈ రంగంలో త్వరగా స్థిరపడవచ్చు అని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విశ్వనాథం, రాము, కళాశాల ప్రిన్సిపల్ పి .సతీష్ కుమార్, మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
తెలంగాణ తల్లి
శుక్రవారం, జూలై 04, 2025
కరీంనగర్



## అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



**నల్లబెల్లి జులై 03 తెలంగాణ పత్రిక** :నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కానుగంటి సుమన్ తండ్రి గారైన కాను గంటి సమ్మయ్య నిన్న అనారోగ్యంతో మృతి చెందగా గురువారం రోజు వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబం సభ్యులను పరామర్శించి వారి అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చేట్టుపల్లి మురళీధర్ . గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు శ్రీధర్, ఆర్ఎస్ఎస్ గ్రామ మాజీ కో ఆర్డినేటర్ జంగిలి వెంకట్రాజు, అడ్డా రాజు, కొమ్ముురాజు, హింగే లింగమూర్తి, గాజుల పాటి బిక్షపతి, కొల్లూరి శంకర్,నత్తి శ్యామ్, దూడేల రాజేశ్, నమిండ్ల కమలాకర్, దూడేల మహేష్, ఇస్లావత్ రాజ్ కుమార్, పూరేళ్ళ మల్లయ్య ల తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పార్టీ నాయకులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు చేయూత



**మణుగూరు జులై 3, తెలంగాణ పత్రిక న్యూస్** :మణుగూరు లోనిశ్రీశ్రీ నగర్ ప్రాంతానికి చెందిన వృద్ధురాలు వూకే లక్ష్మీ ( 80) గురువారం మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న రేణుక చౌదరి క్యాంపు కార్యాలయం, రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనమ్ సరోజ, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆదేశానుసారం మృతురాలి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి దాన సంస్కారాల నిమిత్తం ఐదువేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నూరుద్దీన్, షరీఫ్, ఎండీ షబానా, బొడ్డు సౌజన్య, శ్యామల దేవి, రమ, రేణుక సోషల్ మీడియా శివకుమార్ లు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 3 (తెలంగాణ పత్రిక)** :కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గురువారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ సభను విజయవంతం చేయాలి



**నార్సింగి జులై 03 తెలంగాణ పత్రిక** :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రెడ్డి సంఘంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ మండల కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్ అధ్యక్షతన మండల కాంగ్రెస్ నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో ఏఐసిసి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ సభను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరు అవుతారని తెలిపారు.సభను విజయవంతం చేసేందుకు మండల, గ్రామ,పట్టణ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు,మహిళా సంఘాలు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు సుధాకర్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,టెలికాం బోర్డు మాజీ సభ్యుడు రాజేష్, మైనార్టీ నాయకులు షఫీ, జహీర్, పార్టీ నాయకులు బాచి స్వామి,కృష్ణ గౌడ్, ఆటోజానీ,మోతిలాల్,మైసయ్య,గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం




**నల్లబెల్లి జులై 03 తెలంగాణ పత్రిక** :నల్లబెల్లి మండలమునకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులకు బి ఎల్ వో లకు గురువారం రోజు జడ్పీఎస్ఎస్, నల్లబెల్లి నందు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమము ఏ ఎల్ ఎం టి ఎస్ చే నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి, పి. ఉమారాణి, తహశీల్దార్, ముప్పు కృష్ణ. పాల్గొని బి ఎల్ ఓ సూపర్ వైజర్ లకు శిక్షణ కార్యక్రమం ఈ కార్యక్రమంలో మండల గిర్దావరి కార్తిక్ ,చామంతి, ఎల్ సుధాకర్ రావు ,ఎస్ సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పలకల పంపిణీ



**అక్కన్నపేట జులై 3 తెలంగాణ పత్రిక** :అక్కన్నపేట మండలంలోని మసిరెడ్డి తండా ప్రాథమిక పాఠశాలలో టిఆర్ అసోసియేట్స్ అండ్ ఇంజనీర్స్ హుస్నాబాద్ వారు గురువారం తండా విద్యార్థులకు ఇంజనీర్ మాలోతు రఘుపతి ఉచితంగా నోటు బుక్స్ పలకలను పంపిణీ చేయడం జరిగింది ఇలాంటి సామాజిక సేవ చేయడం తనకెంతో ఆనందాన్నిస్తుందని రఘుపతి తెలిపారు సామాజిక కార్యక్రమాల తోటి మనము ప్రజల మన్నలను పొందవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు గ్రామ కార్యదర్శి తండావాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సంప్రీత్ మృతికి, సింగరేణి యాజ మాన్యమే బాధ్యత వహించాలి

- ఆయనకు పదవిపై ఉన్న శ్రద్ధ, యవత సంక్షేమంపై లేదు
- మురళి మాన్ పవర్ సింగరేణి (సెక్యూరిటీ) పై కఠిన చర్యలు తీసుకోవాలి
- సామాజిక కార్యకర్త,న్యాయవాదిజి కర్నే రవి





**మణుగూరు జులై 3/ తెలంగాణ పత్రిక న్యూస్** :సింగరేణి జిఎం నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలైందని, ఆయనకు పదవిపై ఉన్న శ్రద్ధ ఏరియాలోని నిర్వాసిత, యవత సంక్షేమంపై లేదని,సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మురళి మాన్ పవర్ సింగరేణి (సెక్యూరిటీ) స్థానిక యువత ప్రాణాలను బలి తీసుకుంటుందని ఆగ్రహించారు.అమాయక గిరిజన బిడ్డ సంప్రిత్ కు ప్రైవేటు సెక్యూరిటీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ దళారీ లక్ష 1.50 వేలు తీసుకోని ఉద్యోగం ఇవ్వకపోగా తరసు డబ్బుల కోసం మురళి మాన్ పవర్ (సెక్యూరిటీ) ఉద్యోగుల వేధింపులకు గురి చేయడం వల్ల మోసపోయానని తెలుసుకొన్న సంప్రీత్ఉద్యోగం రాక, మనస్థాపంతో పురుగుల మందు తాగి మృతి చెందడం బాధాకరమన్నారు.గురువారం రవి సంప్రిత్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి అధికారులు, భూ నిర్వాసిత, యువత సంక్షేమాన్ని విస్మరించారని, ఏరియా జిఎం కు తన పదవి పై ఉన్న శ్రద్ధ నిర్వాసి త యువత, సంక్షేమం ప్రాణాలపై ఉండడం లేదన్నారు. సంప్రీత్ మృతికి సింగరేణి యాజమాన్యం, స్థానిక జిఎం బాధ్యత వహించాలని, ఆయన డిమాండ్ చేశారు. సెక్యూరిటీ ఉద్యోగాల పేరుతోయువతను మోసం చేసి, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మురళి మాన్ పవర్ సింగరేణి (సెక్యూరిటీ) పై చట్టరీత్యా కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అలాగే యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. మృతుని కుటుంబానికి సింగరేణి యాజమాన్యం రూ. కోటి రూపాయలు చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి సింగరేణి ఉద్యోగం ఇచ్చి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ, సింగరేణి సీఅండ్ ఎండిబలరాం నాయక్, సింగరేణి డైరెక్టర్(పా) లకు విజ్ఞప్తి చేశారు.పూనెం సంప్రీత్ కుటుంబానికి న్యాయం చేసేందుకు కార్మిక సంఘాల నాయకులు కలిసి రావాలని కోరారు.మరో వైపు సింగరేణిలో ఔట్సోర్సిం గ్ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకొని,రాజ్యాంగంలో ఉన్న హక్కులను అమలు చేయడం లేదని అన్నారు.సింగరేణి యాజమాన్యంలో కొందరు అధికారుల తీరుతో కార్మికులు ను బజారున పడుతున్నారని, ఈ నేపథ్యం లోనే యువత ఆత్మహత్యలు చేసుకుంతున్నారని తెలిపారు.ఏరియాలో సింగరేణి అధికారుల తీరు అస్తవ్యస్తంగా మారిందని, సంప్రీత్ మృతి పై సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేకపోతే యువతతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, సింగరేణి యాజమాన్యాన్ని కి హెచ్చరించారు.

## ఉద్యమ నాయకునికి ఘన నివాళులు అర్పించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ





**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జులై 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో సుదీర్ఘకాలంగా సిపిఐ ( ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించి, పేద ప్రజల కొరకు రాజిలేని పోరాటాలు చేస్తూ.. అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ నేడు మృతి చెందిన, కామ్రేడ్ యాదగిరి యుగంధర్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియపరచిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా, జిల్లా నాయకులు మహమ్మద్ అజ్మీర్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సాగర్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ఉబ్బని శ్రీహరి, గంగిశెట్టి రాకేష్, శర్మ, రాజు కుమార్, చాపల శ్రీనివాస్, భిక్షపతి, దామెర అశోక్, తదితరులు పాల్గొని పూలదండ వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ప్రజాస్వామిక తెలంగాణ కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం యాదగిరి యుగంధర్ ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని, ఆశయ సాధన కోసం అసువులు బాసిన ప్రజాయోధుడికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ పక్షాన జోహార్లు అర్పిస్తోందని , యాదగిరి యుగంధర్ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అని ఐజేయూ మండలాధ్యక్షులు సల్మాన్ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి నిందితులను రిమాండ్ చేసిన పోలీసులు

- 100 గ్రాముల గంజాయి స్వాధీనం. గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
- దుబ్బాక సీఐ పి.శ్రీనివాస్



**దుబ్బాక, జూలై03 (తెలంగాణ పత్రిక)**:గంజాయి విక్రయిస్తూ, తాగుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, దుబ్బాక ఎస్ఐ గంగరాజు, సిబ్బందితో రైడ్ చేసి పట్టుకున్నారు. దుబ్బాక సీఐ పి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి...దుబ్బాక పట్టణంలోని బాలాజీ దేవాలయం వెనకాల గల వెంచర్ లో నలుగురు నిందితులు గంజాయి విక్రయించి, సేవిస్తూ పడేస్తూ, పారిపోయే ప్రయత్నం చెయ్యడంతో పోలీసులు వారిని పట్టుకొని విచారించగా ఒరిస్సా లో గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకొని వచ్చామని తెలిపినారు.వారి నుండి 100 గ్రాముల గంజాయి ప్యాకెట్లను, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ పంపినట్లు సీఐ తెలిపారు. నిందితులు మహమ్మద్ అజారుద్దీన్ (26) దుబ్బాక, పోతరాజు సింహాద్రి (22) దుబ్బాక పట్టణం, పల్లటి దినేష్ (22) తోర్నాల, మాదుగుల నరహరి (23) తోర్నాలకు చెందిన వారని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాలలో హోటళ్లలో, కల్లు డిపోలలో, ఇతర ప్రదేశాలలో గంజాయి అమ్ముతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపి చెరువు, చాకలిచెరువులు సుందరీకరణ పనులు

- సుందరీకరణతో చెరువులకు పూర్వ వైభవం
- చెరువులోకి మురుగు నీరు రాకుండా చర్యలు
- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేర్లింగంపల్లి (తెలంగాణ పత్రిక) జులై 3** :చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా పరిరక్షిస్తామని శుద్ధ జలాలతో ఉండేలా చర్యలు చేపడతామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ప్రత్యేక ఛానల్ల ద్వారా మురుగు నీటిని దారి మళ్లిస్తామన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి చెరువు, చాకలి చెరువులను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు, చాకలి చెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. ప్రత్యేక డైవర్షన్ ఛానల్లను ఏర్పాటు చేసి మురుగునీరు చేరకుండా చూస్తామని, అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ నళిని, ఏఈ శశాంక్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీకాంత్ దేవులపల్లి, గఫర్, వెంకట చారీ, శివయ్య, సత్యనారాయణ, నర్సింహా, కృష్ణ, ఖాదర్, షైబాజ్, సాయి, ఆనంద్, ముజ్జు, మహిళలు స్వరూప, దీప, వీణ, రాణి, స్వరూప, వాక్షయిని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ రికార్డులు పరిశీలన

- రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 3**:సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఏ ఎన్ సి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ ,ఓపి, మాత, శిశుమరణాల రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. తగినన్ని మందులు స్టాక్ ఉన్నాయా? అలాగే సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్షాల కారణంగా రాబోయే 3 నెలలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ,ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆమె చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ పీఏ పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతి పై తీసుకున్న చర్యలు, సంబంధిత వ్యక్తులకు జారీచేసిన నోటీసుల వివరాలు, తదితర వివరాలను తహసిల్దార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కింద వచ్చిన అన్ని దరఖాస్తులకు ముందుగా నోటీసులు జారీ చేయాలని, అన్ని వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, నోటీసును సైతం పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులలు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు.అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీబాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల పరిశుభ్రతను,వంట గదిని,టాయ్ లెట్లు, విద్యార్థుల చదువు,భోజనం,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

RNI No. APTEL/2000/23808
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చాలా ఆనందంగా ఉంది:ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, జులై3(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో 2.40 కోట్ల నిధులతో మిషన్ భగీరథ ఇల్ల్ నీటి కనెక్షన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.... సకల సదుపాయాలతో టిజీఐఐసిని ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు .ఇప్పటికే ఒక కంపెనీ ని తీసుకొచ్చాను.అది కూడా వచ్చే నెలలో ప్రారంభం కాబోతుంది అని అన్నారు.మరిన్ని కంపెనీలతో కూడా మాట్లాడుతున్నామని తెలియచేశారు.రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలు రావడం వల్ల మన నియోజకవర్గంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఎన్నో సార్లు జాబ్ మేళాలు పెట్టి యువతకు ఉపాధి కల్పించాను అని గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులకు 23 కోట్ల నిధులను విడుదల చేసాము అని





అన్నారు.కాళేశ్వరం 22వ ప్యాకేజ్ నిర్మాణ పనుల్లో భాగంగా భూంపల్లి,మోతె,తాటివాడి జలశాల నిర్మాణాలకు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో %ఆ% చీఫ్ ఇంజనీర్ గారితో మాట్లాడి అవసరమైన పెండింగ్ లో ఉన్న క్లీరెన్స్ చేపించాము అని అన్నారు.ఆర్థిక శాఖ నుండి ఫైనల్ అప్రూవల్ వస్తే జలాశయాల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయి అని రైతులకు తెలిపారు.భూములు కొలిపోయిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతాను అని అన్నారు.రైతుల వివరాలు రిపోర్ట్ తయారు చేసి ఒక వారం రోజుల్లో అందించాలని తహసీల్దార్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మండల అధ్యక్షులు మండల మిషన్ భగీరథ అధికారులు,మండల సీనియర్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కమిటీసభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.ఇట్టి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎల్లారెడ్డి నియోజకవర్గం.

# రెండు కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు





పరకాల నియోజకవర్గం జులై 03 తెలంగాణ పత్రిక : గీసుకొండ గ్రామానికి చెందిన పొగాకు ఎల్లమ్మ భర్త రాములు మరణించిందని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి అలాగే మేకల అనారోగ్యాని గురైందని ( బైపాస్ హార్ట్ సర్జరీ) జరిగిందని తెలుసుకొని ప్రజా సేవకులు, పేదల పెన్నిధి అల్లం బాలకిషోర్ రెడ్డి ఒక్కొక్కరికి 5,000 /- చొప్పున మొత్తం 10000 /- రూపాయల.ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ , రడం భరత్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు , కోల కుమార స్వామి మేకల యాకుబ్ పొగాకు భిక్షపతి, పొగాకు కృష్ణయ్య,దౌడు సునీల్, రామా కుమారా స్వామి , మారుపాక శ్రీనివాస్ రెడ్డి,కురిమిల్ల వేణు, శంకర్, బోడకుంట్ల రాజు ,సుదయ్య ప్రభాకర్ ,దౌడు రాజేష్ , కోట ఐలయ్య ,దౌడు రాజు , మేకల సుమన్ ,దౌడు రాంబాబు , యాదగిరి కుమార్, వీరగోని అనిల్, ఖలీల్ ,దౌడు రవి, దౌడు,కుమార్, కోట నగేష్,మేకల అజయ్ , మేకల ఐలయ్య మేకల నాగరాజు

# 7.75 లక్షలతో బోర్ మోటార్ల పనులు ప్రారంభం

చిగురుమామిడి,జులై 03, (తెలంగాణ పత్రిక):చిగురుమామిడి మండల కేంద్రములో గతములో జిల్లా పరిషత్ నిధులతో మంజూరు చేయబడ్డ 4 బోర్ బావి మోటార్ల బిగింపు పనులను గురు వారం ప్రారంభించారు.చర్చి, ముదిరాజ్ స్మశాన వాటిక, వైకుంఠ ధామం,పల్లె ప్రకృతి వనంలో 7.75లక్షల నిధులతో మంజూరు కాబడినవి.నీటిసమస్య తీర్చు టకు బోర్లు మంజూరు చేయించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ కు, నిధులు విడుదల చేసిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గార్లకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# యుపిహెచ్సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జులై 03 : నిజామాబాద్ డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు,జిల్లా ఆరోగ్య సమస్యలు మరియు అధిక ప్రమాద గల జనాభాకు ఆరోగ్య సంరక్షణ అవసరం నేపథ్యంలో నిజామాబాద్ నగరంలోని నీలకంఠ నగర్ స్లమ్ ప్రాంతంలో గురువారం స్థానిక చంద్రశేఖర్ కాలనీ లోగల యుపిహెచ్సి వైద్యాధికారి మరియు వారి స్టాఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచిత అవుట్‌పేషెంట్ కన్సల్టేషన్,ల్యాబ్ సేవలు, మందుల పంపిణీ, అవసరమైతే రిఫరల్ వంటి సేవలు అందించారు.ఋతువుల అనుసారంగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. లార్వా ఉన్న కంటైనర్ల తొలగింపు,శుభ్రత, చేతులు కడుగుడం పద్ధతులు వివరించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించడానికి ప్రోత్సహించారు.మత్తు పదార్థాలవల్ల కలిగే వ్యసనం నివారణ మరియు సమతుల్య మానసిక ఆరోగ్య అవసరం గురించి అవగాహన కల్పించారు.మానసిక ఆరోగ్య సమస్యల కోసం 14416 టోల్-ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని అన్నారు. ప్రజలతో డాక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని,ప్రభుత్వము ఉచితంగా అందిస్తున్న అన్ని ఆరోగ్య సేవలను ఉపయోగించుకోవాలనే సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ మలేరియా ఆఫీసర్ డాక్టర్: తుకారాం రాథోడ్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్:అంజనా,డిస్ట్రిక్ మెంటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్:రవితేజ,చంద్రశేఖర్ కాలనీ యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్:ఎస్.శిఖర, హెచ్ఈ,సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్,ఏఎన్ఎం ఆశా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

## ఎంపీడీఓ సంతోష్ కుమార్



ఎల్లారెడ్డి, జులై3(తెలంగాణ పత్రిక):మొక్కలు నాటేందుకు సమయం సమీపిస్తున్న సందర్భంగా గ్రామాలలోని అన్ని నర్సరీలలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఎంపీడీఓ సంతోష్ కుమార్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలోని ప్లాంటేషన్ ను ఎంపీడీఓ పరిశీలించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు.నర్సరీల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించి నాణ్యమైన మొక్కలను అందించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు ఉన్నారు.

# మేడిపల్లి మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

మేడిపల్లి-భీమారం (తెలంగాణ పత్రిక) జులై 3 :చిన్నారుల ఉజ్వల భవిష్యత్ కు అంగన్వాడీలే పునాది అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉమ్మడి మేడిపల్లి లో పర్యటించారు.. భీమారం మండలం గోవిందారం మన్నెగూడెం, భీమారం మండల కేంద్రంలో,గ్రామంలో 36 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, ఒడ్యాడ్ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన రాష్ట్ర ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు..అనంతరం వెంకట్రావుపేట గ్రామంలో డిపిఆర్ నిధులతో నిర్మించిన ప్రహరీ గోడ ను ప్రారంభించారు..మేడిపల్లి మండల కేంద్రంలో 10 లక్షల విలువ గల 30 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు...వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారు..గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు సిలిండర్,10 లక్షల ఆరోగ్య శ్రీ,నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం





జరుగుతుందన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన పనులు చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు.. గోవిందారం గ్రామంలో ఊర చెరువు లోకి నూరమ్మ ప్రాజెక్టు నుండి నీటిని తీసుకువచ్చే విధంగా పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు..ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రజా ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిరని అన్నారు.. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.నెరవేరుతున్న పేద ప్రజల స్వంత ఇంటి కల గత పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్న స్వంత ఇంటి నిర్మాణం నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుందన్నారు..అనాడు ఇందిరమ్మ హయంలో ఇంటి కల సాకారం అయితే నేడు మళ్ళీ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు.మొదటి దశలో ఇల్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. మరో విడతలో ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు.వేణుగోపాల స్వామి సేవలో ప్రభుత్వ విప్‌మేడిపల్లి మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఇటీవలే మంజూరు చేసిన 45 లక్షల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు..

# విశ్వహిందూ మహా సంఘటన శివశక్తుల పూజారుల జిల్లా అధ్యక్షులు నియమకం

సత్తుపల్లి జులై 3 (తెలంగాణ పత్రిక) :ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి విశ్వహిందూ మహా సంఘటన జాతీయ పీఠాధిపతులు యోగి ఆదిత్యనాథ్, జాతీయ కోఆర్డినేటర్ మహంతు ముఖేష్ నాథ్, జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మీ దాగూర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వైభవ్ సూర్య సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలో శివశక్తుల పూజారుల జిల్లా అధ్యక్షులు నియమకం చేపట్టడం జరిగింది. ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా జారే సీతమ్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలుగా దాసరి సారమ్మ, వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా రాజులపాటి విమల ను విశ్వ హిందూ మహా సంఘటన దక్షిణ భారత్ రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రకృతి వ్యవసాయ రైతుల పొలాలలో మట్టి నమూనాల సేకరణ



మునగాల - ప్రతినిధి, జులై 3, ( తెలంగాణ పత్రిక) :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా ముకుందాపురం, బరాకత్ గూడెం గ్రామాలలోని ఆసక్తి గల 125 మంది రైతుల పొలాల నుండి మట్టిన నమూనాలు సేకరించడం జరిగింది. ఈ రైతులకు ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులు, మెళకువలు గురించి కేవీకే గడ్డిపల్లిలో రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. రెండు సంవత్సరాల తర్వాత ఈ రైతులకు ప్రకృతి వ్యవసాయ సర్టిఫికెట్ కూడా ప్రభుత్వంచే ఇప్పించడం జరుగుతుంది. ఈ మట్టిన మూలా సేకరణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రేష్మ, నాగు, రమ్య, భవాని పాల్గొన్నారు

# ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు వసూలు చేస్తే నిషేధించాలి

- ఫీజు బకాయిలు
ఇవ్వకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటే
- విద్యార్థులకు స్కూటీలు
ల్యాప్టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి




కామారెడ్డి, జులై 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను నిషేధించాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం! భయపడుతుందని, ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడికి రాష్ట్ర ప్రభుత్వం ,విద్యాశాఖ వత్తాసు పలుకుతున్నాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆరోపించారు ఈ సందర్భంగా కామారెడ్డిలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలంటూ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు ప్రభుత్వానికి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తారని, ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారని, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు స్థానిక కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కన్వీనర్ పసుల శివ ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ హాజరైనారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నారని ,ప్రభుత్వం అధిక ఫీజులను నియంత్రించకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా వ్యవహరిస్తుందని, అధిక ఫీజులు వసూలు చేసే సీజ్ చేయాలని ఆ దమ్ము ధైర్యం విద్యాశాఖ అధికారులకు లేదని, రాష్ట్ర విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఒక్క రూపాయి ఎక్కువ ఫీజు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థను నిషేధించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగంపై సమీక్ష చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విద్యారంగం గాడి తప్పిందని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ గురుకులాలకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు బిల్లులు చెల్లించక అందులో చదివే విద్యార్థుల ఇంటి వద్ద ఉండే పరిస్థితి ఉందని, పాఠశాల కళాశాలలో యూనివర్సిటీలలో టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గురుకులాలు మోడల్ స్కూల్స్, కేజీబీవీ లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వం సీఎం నిత్యం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అద్భుతంగా నిర్మించాలని, వందల కోట్ల నిధులు ఇస్తున్నామని అంటున్నారు తప్ప ప్రస్తుతం ఉన్న గురుకులాలు, మోడల్ స్కూల్ ,కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకై నిధుల కేటాయింపు పై దృష్టి సాధించడం లేదని, రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాల,కళాశాలల గుర్తింపు రద్దు చేసే విధంగా కఠిన చట్టం తేవాలని, ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో ఆ విద్యాసంస్థల ముందు ధర్నాలు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నఫీజురీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల పై ఇచ్చిన మాట తప్పుతున్నారని, ప్రభుత్వానికి గాలి మోటార్లలో తిరగడానికి డబ్బులు ఉంటాయి తప్ప విద్యార్థులు చదువుకు ఇవ్వడానికి డబ్బులు లేవా అని, విద్యార్థులకు ఓట్లు లేకపోతే వారి తల్లిదండ్రులకు ఉన్నాయని అన్నారు. వెంటనే పెండింగ్ ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకున్నారని వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని , అన్ని రకాల బకాయిలను విడుదల చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్న నేపథ్యంలో అన్ని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇంజనీరింగ్ కళాశాలల్లో బి కేటగిరి సీట్లను లక్షల రూపాయలకు అమ్ముతున్న కళాశాలలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోతు రఘురాం నాయక్,నాయకులు సంపత్,వంశీ సుమన్, గణేష్ , విష్ణు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీఓ ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



యాచారం జులై 03 (తెలంగాణ పత్రిక ):-యాచారం మండలంలో నూతన ఎంపీడీవో రాధారాణి ని మాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఐట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ..ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా కృషి చేస్తూ,మండల అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ యొక్క కార్యక్రమంలో మాల్ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐట్టు శ్రీనివాస్ ముదిరాజ్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు గుడు గుంట్ల రమేష్,టౌన్ అధ్యక్షులు గిరి గాలయ్య,జిల్లా పరిషత్ హై స్కూల్ మాజీ చైర్మన్ గుడు గుంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



**మునగాల – ప్రతినిధి, జూలై 3, (తెలంగాణ పత్రిక ) :** మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి ప్రభుత్వని డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత పజాతంత్ర మహిళా సమైక్య ఐద్వా ఆధ్వర్యంలో మునగాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అనేక సమస్యలు మా సర్వే దృష్టికి వచ్చినాయి అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేరని లేడీ మెడికల్ ఆఫీసర్ లేరని దోపి వాటర్ మెన్, ఎంఎన్ ఓ ఆఫీస్ సబర్డి నేట్ ఏఎన్ఎం ఇన్ఫ్రా స్ట్రక్చర్, అత్యవసర 104 అంబులెన్స్ ను వెంటనే ఏర్పాటు చే యాలి. ఈ మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు
అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వా హాస్పటల్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బచ్చలకూర మంగమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు అభివృద్ధి కి ప్రత్తిపాదనలు





**బోథ్, జూన్ 3,తెలంగాణ పత్రిక :** బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మార్కెటింగ్ చీఫ్ ఇంజనీర్ గణేష్ అధికారులతో కలిసి కొలతలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు మూడు కోట్ల డెబ్బై రెండు లక్షల రూపాయలు ప్రతిపాదనలు పంపామన్నారు. అయితే పంపిన ప్రతిపాద నలను గురువారం మార్కెట్ యార్డ్ ను సందర్శించిన మార్కెటింగ్ చీఫ్ ఇంజనీర్ గణేష్ కొలతలు చేపట్టి పరిశీలించారని, అనంతరం మార్కెటింగ్ చీఫ్ ఇంజనీర్ గణేష్ ను బోథ్ వ్యవసాయ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మార్కెట్ సెక్రెటరీ విటల్,తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మట్టా ఆశా వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి, జులై 03 (తెలంగాణ పత్రిక) :** ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతుల ముద్దుల కుమార్తె కీ.శే.లు చి.మట్టా ఆషా వర్ధంతి వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లీతండ్రులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పొంగులేటి మాధురి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు ఆశా జ్ఞాపకాలు స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం మొక్కలు నాటి అనంతరం కీ.శే.లు ఆశా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

# వృద్ధ దంపతులను బహిష్కరించిన కులస్తులు



**కామారెడ్డి , జూలై 3,తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కులస్తులు వృద్ధ దంపతులను కుల బహిష్కరణ చేసిన సంఘటన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన అంకం కిష్టయ్య-పుష్ప అనే వృద్ధ దంపతులను కులం నుంచి బహిష్కరించి మూడు సంవత్సరాలు గడుస్తుంది. ఓ కేసు విషయంలో తమ దగ్గరి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారని ఆరోపిస్తూ తమ కులస్తులు కులం నుంచి బహిష్కరణ చేసినట్లు తెలిపారు. కులంలో సభ్యత్వం తీసుకోవాలంటే 50 వేల జరిమానా చెల్లించాలంటూ కుల పెద్దలు హుకుం జారీ చేసినట్లు బాధితుడు కిష్టయ్య తెలిపారు. ఈ విషయమై స్థానిక సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో వారి పై ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.తనకు న్యాయం చేయాలని బాధితుడు కిష్టయ్య వేడుకున్నాడు. తమని శు భకార్యాలకు, అశుభకార్యాలకు కులస్తులు పిలవడం లేదని తెలిపారు. మూడు సంవత్సరాలుగా కులానికి చెందిన చందా డబ్బులు కూడా కట్టించుకోవడం లేదన్నారు. వెంటనే స్పందించి కుల బహిష్కరణ చేసిన వారి పై చర్యలను తీసుకోవాలని బాధితుడు కిష్టయ్య కోరారు. వృద్ధాప్యంలో ఇలా మమ్మల్ని చిన్నచూపు చూడడం పట్ల మనోవేదనకు గురైనట్లు బాధితులు వాపోయారు. ఈ విషయమై సదాశివనగర్ ఎస్సై రంజిత్ ను వివరణ కోరగా కుప్రియాల్ గ్రామానికి చెందిన కిష్టయ్య కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసిన విషయమై దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు నలుగురి పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# స్పందించి సమస్యను పరిష్కరించి పరిష్కరించిన చట్ల ఉమేష్

- సొంత డబ్బులతో సమస్యకు పరిష్కారం







**బోథ్, జులై 3,తెలంగాణ పత్రిక :** బోథ్ మండల కేంద్రంలోని ఒకటో వార్డులో పిచ్చి మొక్కలు, ముళ్లపోదాలు ఏపుగా పెరిగడం తో రాత్రుల్లో అడవి పందులు వస్తున్నాయి. చెత్తాచెదారం పేరుకుపో వడంతో మురుగు వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కాలనీ యువకులు పెద్దలు సొసైటీ డైరెక్టర్, సామాజిక సేవకులు చట్ల ఉమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఉమేష్. సమస్యకు పరిష్కారం చూపుతానని వారికి హామీ ఇవ్వడమే కాకుండా తన సొంత డబ్బులతో సమస్యను పరిష్కరించారు. రోడ్డు పక్కన పెరిగిన ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ తో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. దీంతో కాలనీవాసులు యువకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# అక్రమంగా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల ను సీజ్ చేయాలి



**డోర్నకల్ జులై 03(తెలంగాణ పత్రిక) :** గుర్తింపు లేకుండా ఎస్వి పాఠశాల పేరుతో నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై విద్యార్థి సంఘాల ఆగ్రహం చెలరేగింది. డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శాంతికుమార్, సాయికుమార్, గుగులోతు సూర్యప్రకాశ్ల ఆధ్వర్యంలో పాఠశాల గేటు ఎదుట ధర్నా చేపట్టారు. వారితో వాగ్వాదానికి దిగిన పోలీసులను, మోసపూరిత విధానాలను ప్రజల్లో ఉంచేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ సంఘీభావం ప్రకటించారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టకపోతే విద్యా రంగం నాశనమవుతుంది అంటూ హెచ్చరించారు.విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కిన యాజమాన్యంవిద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అనుమతులు లేకుండానే శ్రీ చైతన్య పేరుతో విద్యార్థులకు బోధన చేపడుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డి ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. ఫ్లెక్సీలు, ఐడీ కార్డులు అన్నీ శ్రీ చైతన్య పేరుతో ఉండటమే కాకుండా, పుస్తకాలు కూడా అదే సంస్థ పేరుతో ఉండడం చట్ట విరుద్ధమని నేతలు విమర్శించారు. ఈ విషయంపై స్పందించిన ఎంఈఓ విచారణ జరిపి, డీఈవో కి నివేదిక పంపినట్లు తెలిసింది. పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, భీమా నాయక్ ఈ చర్యలను తక్కువగా అభివర్ణిస్తూ, చర్యలు లేకపోతే కలెక్టరేట్ ముట్టడి తప్పదు అని హెచ్చరించారు. మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యం శాశ్వతంగా సీజ్ చేయాలివిద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై శాశ్వత నిషేధం విధించాలని డి ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాల విద్యా నిబంధనలకు విరుద్ధమని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ కూడా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, విద్యా రంగాన్ని మాఫియా లా మార్చే వారికి తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు.విద్యా రంగంలో మోసాలకు తావులేని పోరాటం.డి ఎస్ ఎఫ్ ఐ నేతృత్వంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాలు ఐక్యంగా నిలిచాయి. గేటు ముందు ధర్నా, నినాదాలతో గగనాన్ని మోగించారు. అనుమతి లేకుండా టెక్నో స్కూల్ పేరుతో ప్రచారం చేసి ప్రజలను తప్పుదారి పడేస్తున్నారు అని మండిపడ్డారు. పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, భీమా నాయక్ మాట్లాడుతూ, విద్య కేవలం వ్యాపారంగా మారిన ఈ పరిస్థితిని తక్షణమే నిలిపివేయాలి. విద్యార్థి సంఘాలు దశలవారీగా పోరాటానికి సిద్ధం అని స్పష్టం చేశారు.మోసాలపై ఉద్యమం విద్యార్థి సంఘాల ఘాటు హెచ్చరికఎస్ వి స్కూల్ గుర్తింపుతో శ్రీ చైతన్య పాఠశాల నడపడం అనేది పూర్తిగా అక్రమం అని డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. ఫీజులు వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్న విషయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. నిజమైన విద్యా సంస్కరణల కోసం ఉద్యమం మొదలైంది అని ప్రకటించారు. ఈ ఉద్యమానికి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ చురుకుగా మద్దతు ప్రకటించారు. ఇది ఒక నియమాల పాఠశాల కాదు, కమర్షియల్ స్కామ్ అంటూ ధ్వజమెత్తారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ




**హుజురాబాద్ జూలై 03 (తెలంగాణ పత్రిక) :** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గండ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ చందు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పినారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. అలాగే వసతి గృహంలోని వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.
ఈ కార్యక్రమములో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ఝాన్సీ,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరా, సూపర్ వైజర్ కుసుమ కుమారి, పంచాయతీ సెక్రెటరీ రాము,ఏఎన్ఎం మనీ,ఆశా కార్యకర్తలు సంపూర్ణ,దీపిక, పుష్పలత మ,ఉపాధ్యా యురాళ్లు,విద్యాలయ బాలికలు పాల్గొన్నారు

# వర్షాకాలంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

- ట్రాఫిక్ పోలీసులకు రెయిన్ కిట్స్ అందజేత
- హెూం గార్డ్ సంక్షేమ నిధి నుండి పలువురు
- హెూం గార్డ్స్ కి ఆర్థిక చేయూత
- జిల్లా ఎస్పీ- శరత్ చంద్ర పవార్( ఐపిఎస్)










**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 3:** వర్షాకాల నేపథ్యంలో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అన్నారు.వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు తమ విధి నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బందికి రెయిన్ కోట్స్,కండ్ల అద్దాలు,రేడియం రిఫ్లెక్టివ్ జాకెట్స్ , గొడుగులు,బూట్లను సిబ్బందికి అందజేస్తూ కొన్ని సూచనలు చేశారు.పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో ప్రధాన పాత్ర పోషిస్తారని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులు నిర్వర్తించాలని అప్పుడే ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం లభిస్తుందని సూచించారు.ప్రజల భద్రత లో భాగంగా వారు రోడ్ ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా,ట్రాఫిక్ రూల్స్ పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రెగ్యులేట్ చేయాలని అన్నారు.తమకి అప్పగించిన ట్రాఫిక్ పాయింట్ వద్ద డ్యూటీ టైమ్ లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ ను నియంత్రించాలని అన్నారు.వర్షకాలం నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో, రాత్రిపూట విధుల్లో బందోబస్తు వంటి విధులను నిర్వహించుటకు ట్రాఫిక్ కిట్స్ సహాయపడుతాయి అన్నారు. అనంతరం విధినిర్వహణ విధులు నిర్వహిస్తూ చనిపోయిన ముగ్గురు హెూం గార్డ్ కుటుంబ సభ్యులకు హెూం గార్డ్స్ సంక్షేమ నిదుల నుంచి15 వేల రూపాయలు,అనారోగ్య కారణంగా మెడికల్ చికిత్స పొందిన ఐదుగురి హెూం గార్డ్స్ కి 10 వేల రూపాయలు, హెూం గార్డ్ పిల్లల మ్యారేజ్ కొరకు ఇద్దరికి 5 వేల రూపాయలు,మెరిట్ స్కాలర్షిప్ క్రింద ముగ్గురికి 5 వేల రూపాయల చెక్ లను జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసు శాఖలో భాగమై విధి నిర్వహణలో క్రమ శిక్షణా విధులు నిర్వర్తిస్తున్న హెూం గార్డ్స్ సంక్షేమం కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ ,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ ఆర్ డీఎస్పీ శ్రీని వాసులు,ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐలు సం తోష్, శ్రీను, సూరప్ప నాయుడు, హరిబాబు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి పన్ను వసూళ్లపై గ్రామాలలో చర్చ



**కామారెడ్డి, జులై 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాల్లో స్థానిక సిబ్బంది మిషన్? భగీరథ నీళ్లు వాడుకుంటున్న ప్రజల నుంచి ముక్కుపిండి మరీ పన్నులు వసూలు చేస్తుండడంతో ప్రజలు అసలు నీటి పన్ను కట్టాలా? వద్దా? అనే చర్చ గ్రామాల్లో మొదలైంది.మిషన్ భగీరథ, పంచాయతీ అధికారుల విభిన్న సమాధానాలతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించారు. కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చందర్? నాయక్? క్షేత్రస్థాయిలో విచారణ ప్రారంభించారు. తాడ్వాయి మండలం కృష్ణాజివాడిలోజిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్ గురువారం తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో విచారణ చేపట్టారు. పన్ను వసూలు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చింది..? నీళ్లు సరిపడా రాకపోవడానికి గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు ఏ మేరకు సరఫరా అవుతున్నాయి పంచాయతీలకు సంబంధించిన బోర్లు ప్రారంభం చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే దానిపై విచారణ చేపట్టారు.నీళ్లు సరిపోవట్లేదు..
'మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదు. అందుకే పంచాయతీ బోర్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయుటకు నల్ల టాక్సు వసూలు చేస్తున్నట్లు పంచాయతీ సిబ్బంది చెప్తున్నారు కాగా గత ప్రభుత్వం మిషన్ భగీరథ నీరు 100% ఉచితంగానే పంపిణీ చేస్తామని చెప్పుకోచ్చారు కాగా గ్రామపంచాయతీలలోని సిబ్బంది ప్రభుత్వం చెప్తున్నా వారు ప్రతి సంవత్సరం నల్ల టాక్స్ వసూలు చేస్తున్న పోయారు వసూలైన లక్షలాది రూపాయలు అయినట్లు వాటిపై పూర్తి విచారణ జద్పాల్సిన అవసరం ఉందని యువకులు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు

# కోటగిరి పాఠశాలలో ఎనర్జీ డ్రింక్స్ అందజేత

- లైన్స్ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్




**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 3 :** లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి లైన్స్ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్స్ మిర్జాపూర్ బీసీ కాలనీ మాలివాడ కోటిగల్లి ఎస్సీ కాలనీ యుపిఎస్ కోడిగిరి పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్ 300 మంది విద్యార్థిని విద్యార్థులకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ తో పాటు సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ కార్యదర్శి సాయి శ్రీనివాస్ కోశాధికారి హనుమంతరావు సభ్యులు అశ్విన్ అనిల్ ఉదయ్ బీర్కూర్ శ్యామ్ ఆనంద్ కాపుడాండ్ల శ్రీనివాస్ ఆనంద్ పాకల లక్ష్మణ్ చిత్తరాజు కొండారాజు తదితరులు పాల్గొన్నారు

# భీంగల్:రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకోవాలి: ఎస్ఐ సందీప్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 03 :** రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకోవాలని భీంగల్ ఎస్సై కె.సందీప్ హెచ్చరించారు.గురువారం భీంగల్ పోలీస్టేషన్ లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలు కఠిన నిబంధనలు అమలు చేస్తామన్నారు.రౌడీషీటర్లు ఎక్కడా కూడా తమకు సంబంధం లేని విషయాల్లో తల దూర్చవద్దని హెచ్చరించారు.గొడవల జోలికి వెళ్లవద్దని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్కు విధిగా హాజరు ఇవ్వాలని చెప్పారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తే చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అర్ధరాత్రి స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

- ప్రజలకు 24 గంటలు రక్షణ కల్పించాలి
- సీసీటీవీ లపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 3:**దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండమల్లె పల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో నేర నియంత్రణలో భాగంగా సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు.ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట కొండమల్లె పల్లి సి.ఐ నవీన్ కుమార్, యస్.ఐ అజ్మీరా రమేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# చిన్నారుల సంరక్షణ ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్

- పిల్లలకు ఆధార్,హెల్త్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా సాగాలి
- ఆపరేషన్ ముస్కాన్ లో సమన్వయంతో కలిసి పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి




**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 03 తెలంగాణ పత్రిక :** చిన్నారుల సంరక్షణ ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాల కార్మికులు, చిన్నపిల్లలచే బిక్షాటన, వెట్టిచాకిరీల నుంచి చిన్నారుల కు విముక్తి కల్పించి,పునరావాస కేంద్రాలలో రక్షణ కల్పించడమే ముస్కాన్ ఆపరేషన్-(11) ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం విజయవంతం అవ్వటానికి పోలీస్, రెవెన్యూ, కార్మిక శాఖ,వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఇతర స్వచ్ఛంద సంస్థల తో ఆపరేషన్ ముస్కాన్ (11) పై డిసిపి లావణ్య, అదనపు కలెక్టర్ కదిరవన్ పలని తో కలసి ఆపరేషన్ ముస్కాన్ (11)లో చేపట్టవలసిన విధి విధానాలు,చర్యలపై సమీక్షించారు.ఈనెల 30వ వరకు ఆపరేషన్ ముస్కాన్ కొనసాగు తుందని,ఇందుకు జిల్లాలో 25 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికులు, పిల్లలతో బిక్షాటన, వెట్టిచాకిరి చేసే చిన్నారులను, అనాధ పిల్లలను గుర్తించి,వారిని పునరావాస కేంద్రాలలో లేదా వారి తల్లిదండ్రులకు అప్పగించుటలోఅనుబంధ శాఖలు,స్వచ్ఛంద సంస్థలు సభ్యులు సమన్వయతో విధులు నిర్వహించుటలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.హైదరాబాద్ మహానగరం అయినందున, వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు వచ్చే ఆస్కారం ఉన్నందున, బస్టాండ్ లలో, రైల్వే స్టేషన్లో,పారిశ్రామిక వాడలలో,పరిశ్రమలలో బాల కార్మికులు పనిచేసే అవకాశం ఉన్నందున అట్టి ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి, బాల కార్మికులను గుర్తించి విముక్తులను చేయాలని అలాగే సంబంధిత వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.బాల కార్మికులను,వెట్టి చాకిరి,భిక్షాటన భిక్ష చేసే చిన్నారులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి వారి ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు .పరిశ్రమలలోబాల కార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై నిబంధనల ప్రకారము కేసులు నమోదు చేయాలని సూచించారు.అలాగే స్పెషల్ డ్రైవ్ లో అనాధ పిల్లలను, వదిలి వేయబడిన పిల్లలను రక్షించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ద్వారా తదుపరి చర్యల మేరకు తల్లిదండ్రులకు అప్పగించాలని సూచించారు.

గుర్తించిన ప్రతి ఒక్క చిన్నారుల బాల కార్మికుల బిక్షాటన,వెట్టిచాకిరి,అనాధగుర్తించిన వారి యొక్క వివరాలను సంబంధిత పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు.పునరావాస కేంద్రాలలో చేర్పించిన పిల్లల సంరక్షణకు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వైద్యం అందించాలని అలాగే వారి ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆధార్ కార్డులు,హెల్త్ కార్డులు,కుల సర్టిఫికెట్లు జారీ చేయుటకు,చదువుకునే వారికి విద్యను అందించుటకు సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బాల కార్మికులు,అనాధ పిల్లలు,భిక్షాటన వెట్టిచాకిరీ చిన్నారులు లేని జిల్లా గా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కష్ట పడి పనిచేయాలని అన్నారు.గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా కనుగొన్న చిన్నారుల భవిష్యత్తు కోసం చేపడుతున్న ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు వివరించారు. ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్మన్ శైలజ, ఆర్డీవోలు రామకృష్ణ,సాయిరాం,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్,అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బి.జాసన్,డిఈఓ రోహిణి,డీసీపీ ఓ శ్రీనివాస్,తహల్దార్లు, జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ భాస్కర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 03 (తెలంగాణ పత్రిక) :**బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,ఆపరేషన్ ముస్కాన్,ఈ నెల 31 వరకు జిల్లా లో పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను కోరారు.గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఆపరేషన్ ముసా?న్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ,పోలీస్,కార్మిక, విద్యా, వైద్య శాఖ ల అధికారులతో ఆపరేషన్ ముస్కాన్,కార్యక్రమాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.బాలల హక్కులను కాపాడి వారికి మంచి భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. 2025-26 సంవత్సరం ప్రారంభమైన బడికి రాని పిల్లలు,మధ్యలో బడి మానేసిన పిల్లలు బాల కార్మికులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు.14 సంవత్సరాల వయసు కలిగిన బాల కార్మికులు ఏం పని చేస్తున్నారని గుర్తించినట్లయితే యజమానియాలపై కేసులు నమోదు చేసి పిల్లలకు నష్టపరిహారం అందించాలన్నారు. కార్మిక శాఖ అధికారులతో కలసి బృంద సభ్యులతో కలసి పరిశ్రమలు,దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలు,హాట్ స్పాట్ ప్రదేశాలను గుర్తించిన తర్వాత హాట్ స్పాట్ ప్రదేశాలు సందర్శించి బాల కార్మికులను గుర్తించాలన్నారు.బాల కార్మికులను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమని విషయాన్ని యజమానులకు తెలిపే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈనెల 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ ను అన్ని శాఖల అధికారుల సమన్వయతో నిర్వహించాలని పక్కా ప్రణాళిక రూపొందించుకొని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా కృషి చేయాలన్నారు.బాలల పరిరక్షణ సర్వతో ముఖాభివృద్ధికి అధికారులు తమ తోడ్పాటు అందించాలన్నారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చైల్డ్ హెల్ప్ లైన్ లోగో ను ఆవిష్కరించారు.చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్‌లిలి1098 ,112.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని నరసింహారావు,భువనగిరి రూరల్ సి ఐ చంద్రబాబు,జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ .జిల్లా ఉప వైద్య అధికారి యశోద.అసిస్టెంట్ లేబర్ కమీషనర్ అరుణ.బీ ఆర్ బీ కో ఆర్డినేటర్.అనంత లక్ష్మి. సిడిపిఓలు స్వరాజ్యం.వెంకట రమణ.జ్యోష్ణ.డీసీపి చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది. జిల్లా లో ఉన్న చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ సిబ్బంది పోలీస్ సిబ్బంది.సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రబీ 2024- 25 సీఎంఆర్ ను వేగవంతం చేయాలి

- రైస్ మిల్లర్ తో సమీక్ష సమావేశం
- అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 3:**రబీ 2023-24 కు సంబంధించి మిగిలిపోయిన కష్టం మిల్లింగ్ రైస్(సిఎంఆర్) లక్ష్యాన్ని వారంలోపు పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా రైస్ మిల్లర్లతో కోరారు.గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు.2023- 24 రబీ సీఎంఆర్ కు సంభందించి ఇంకా 73 ఏ సి కే లు చెల్లించాల్సి ఉందని, అందువల్ల రైస్ మిల్లర్లు వారంరోజుల్లో చెల్లించడంతోపాటు ,2024- 25 రబి కి సంబంధించిన సిఎంఆర్ ను సైతం వేగవంతం చేయాలని ఆయన కోరారు. సీఎం ఆర్ చెల్లింపులో నిర్లక్ష్యం చేయవద్దని ,జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తే ఇబ్బంది ఉండదని తెలిపారు.నిర్దేశించిన లక్ష్యాల మేరకు మిల్లర్లు సి ఎం ఆర్ చెల్లించాలని కోరారు. పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసిల్దారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు.జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ , రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్, రైస్ మిల్లర్లు ,పౌర సరఫరాల శాఖ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రేషన్ కార్డ్ లలో మార్పులు చేర్పులు ఏవైనా మీ సేవ ద్వారా దరఖాస్తులు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 3:** నిజామాబాద్ సౌత్, నార్త్ మండలాల పరిదిలోకి వచ్చే ఆయా గ్రామాల ప్రజలకు కొత్త రేషన్ కార్డ్ ల కొరకు, ఉన్న రేషన్ కార్డ్ లలో మెంబర్ అడిషన్ కొరకు, మరియు రేషన్ కార్డ్ లలో పేర్లు తొలగింపు కొరకు దరఖాస్తులను మీసేవ కేంద్రాల ద్వారా సమర్పించవలెను ఒక ప్రకటన ద్వారా బాలరాజు(సౌత్ తహసీల్దార్)విజయ్ కాంత్ (నార్త్ తహసీల్దార్)తెలిపారు. మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికముగా చెల్లించరాదు, మరియు దళారులు, మధ్యవర్తులను నమ్మరాదు. మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసిన దరఖాస్తులపై విచారణ అధికారులు తమ ఇంటి వద్దకే వచ్చి విచారణ జరిపి అర్హతను బట్టి కొత్త రేషన్ కార్డుల కొరకు, ఉన్న రేషన్ కార్డ్ లలో మెంబర్ అడిషన్ కొరకు కు సిఫారసు చేయడం మరియు రేషన్ కార్డ్ లలో పేర్లు తొలగింపు ప్రక్రియ జరుగుతుంది తెలిపారు.ఇట్టి విషయములో ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే తహశీల్దార్ కార్యాలయం, నిజామాబాద్ సౌత్, నిజామాబాద్ నార్త్ మండల కార్యాలయాలలో ఫిర్యాదు చేయవలసిందిగా తెలిపారు.

# ఖలీల్ భాయ్ బిర్యానీ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 3 తెలంగాణ పత్రిక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని. రామాంజనేయ కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఖలీల్ బాయ్ బిర్యానీ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం లో దినదిన అభివృద్ధి చెందాలని స్వీట్ తినిపించి దీవించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ వెంట మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి రమాకాంత్, పిల్లి కుమార్, బొందుగుల శ్రీధర్, హైమత్, కరాటే శీను, అచ్చ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం



**పరకాల నియోజకవర్గం జులై 03 తెలంగాణ పత్రిక :** గీసుకొండ మండలం విశ్వనాధపురం. గ్రామంలోని బాగాది. ఉప్పలయ్య. అనారోగ్యంతో నిన్న చనిపోవడంతో. ఆకుటుంబాన్ని పరామర్శించి. అల్లం. బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని 5.000/ ఐదు వేల రూపాయలను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. వీరగోని. రాజ్ కుమార్. రడం. భరత్, మండల నాయకులు. దౌడు. సునీల్. మాజి సర్పంచులు, కేలోత్. సరోజ స్వామీచౌహన్, బాధవత్. పంతులు రవీందర్,వంకుడోతూ. తిరుపతి, గుగులోత్. రాజు, దునికి. కొమురయ్య, రమేష్. కుచన. కృష్ణ, సురేందర్, భోగి. శ్రీను, ఎడ్ల. బాబు, సాయిలి. స్వామి, బానోత్. శ్రీనివాస్, వంకుడోత్. స్వామి, దారావత్, జ్యోతి,తిరుపతి మాధవరావు, భూక్యా. వెంకట్, సాంబయ్య,రాజు, పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేసిన సిఐటియు నాయకులు



**శంషాబాద్ ప్రతినిధి,జూలై 03, తెలంగాణ పత్రిక :**మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీ సు అందజేశారు. ఈ సంద ర్భంగా సిఐటియు మండల నాయ కుడు జగ్గల సామెల్ మాట్లాడుతూ జూలై 9న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, మున్సిపల్ కార్మిక ుల సమస్యలపై, మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉన్నటువంటి చట్టాలను నిర్వీ ర్యం చేసి 44 చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి 4 కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ జిల్లా సహాయ కార్యదర్శి డి నాగేష్,మండల మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్,మండల ఉపాధ్యక్షులు యాదమ్మ, ఇందిరా,దశరథ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 03 జూలై( తెలంగాణ పత్రిక) :**ఆసుపత్రులు సూపరింటెండెంట్లు, నర్సింగ్ సూపర్డెంట్లు, ఫార్మాసిస్టులతో ప్రత్యేక సమావేశం విష జ్వరాల నేపథ్యంలో వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో రాబోయే రోజుల్లో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ఆసుపత్రి సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఈరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల మందులు, రీఏజెంట్లు, టెస్టింగ్ కిట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు.వివిధ హోదాల్లో ఉన్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించి 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు .ఇప్పటికే అన్ని ఆసుపత్రులలో కావాల్సిన మందులు రీఏజెంట్లు ,మౌలిక వసతులు మరియు ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేసిన క్రమంలో రాబోయే రోజుల్లో రోగు లను ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రులలో ఎటువంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి తగిన పరిష్కార ఏర్పాట్లు తాను చేస్తానని , అవసరమైన నిధులు మంజూరు కి ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ఆసుపత్రిలో ఇన్సులిన్,
మలేరియా మందులు అందుబాటులో లేవని వాటి గురించి వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రాష్ట్ర అధికారులతో మాట్లాడి వాటిని అందుబాటులోకి తీసుకొనిరాడానికి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు .ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,ఫార్మసిస్టులు ,నర్సింగ్ సూపరింటెండెంట్ లు మరియు శానిటేషన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో భారీగా ఎస్సైల బదిలీ లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, జులై 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లాలో భారీగా ఎస్సైల బదిలీలు నిర్వహించారు. మొత్తం పది మందిని ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలపై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తన మార్కు చూపించినట్లుగా తెలుస్తోంది.వీఆర్‌లో ఉన్న నలుగురికి పోస్టింగ్ ఇద్దరు ఎస్సైలు వీఆర్‌కుబదిల్లీలో భాగంగా వీఆర్‌లో ఉన్న నలుగురికి పోస్టింగ్ ఇచ్చారు. అలాగే ఇద్దరు ఎస్సైలను వీఆర్‌కు పంపించారు. వీఆర్‌లో ఉన్న నవీన్ చంద్రను జుక్కల్‌కు బదిలీ చేశారు. రాఘవేంద్రను నస్రుల్లాబాద్ ఎస్సైగా నియమించారు. అరుణ్ కుమార్‌ను పెద్ద కొడప్‌గల్‌గా ఎస్సైగా ట్రాన్స్‌ఫర్ చేశారు. రాజారాంనకు కామారెడ్డి టౌన్ ఎస్‌ఐగా పోస్టింగ్ ఇచ్చారు.నస్రుల్లాబాద్ ఎస్సైపని చేసిన లావణ్యను రామారెడ్డికి బదిలీ చేశారు. రాజంపేట ఎస్సై పుష్పరాజ్‌ను సదాశివనగర్ ఎస్సైగా ట్రాన్స్‌ఫర్ చేశారు. సదాశివనగర్ ఎస్సై రంజిత్‌ను దేవునిపల్లి పీఎస్‌కు పంపించారు. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్‌ను దేవునిపల్లి-2 ఎస్సైగా బదిలీ చేశారు. కాగా దేవునిపల్లి ఎస్సై రాజు, పెద్ద కొడప్‌గల్ ఎస్సై మహేందర్‌ను వీఆర్‌కు పంపించారు.

## అర్హులైన జర్నలిస్టు లకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తా

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 3 :మాజీ మంత్రి జీవన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసినతెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం.అధ్యక్షుడు సంజీవరాజు, కార్యదర్శి మెన్నేని రవీంద్రావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్,పిప్పరి శ్రీనివాస్ , ఉత్తం మహేష్,కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మేన్నేని శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిల్ల సత్యనారాయణ, ములకల రాజేష్, వేముల కృష్ణకుమార్, ఎండి ఆజం, కడలి మోహన్ రావు, గోపని నరేందర్ రావు, అట్లా నగేష్, కొప్పుల శ్రీధర్ కామిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలను మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులందరికీ మాజీమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# అమెరికాలో తెలంగాణ కానిస్టేబుల్ కు అంతర్జాతీయ మడల్ బహుకరణ




కామారెడ్డి, జులై 3( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :అమెరికాలో తెలంగాణ కానిస్టేబుల్ కి అంతర్జాతీయ మెడల్ కామారెడ్డి పోలీస్ రావడం గర్వకారణం!కామారెడ్డి జిల్లాకు చెందిన కానిస్టేబుల్మొహమ్మద్ బాబా, ప్రస్తుతం ఐ జి పి స్పోర్ట్స్, హైదరాబాద్‌లో అటాచ్డ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తేది: 27.06.2025 నుంచి 06.07.2025 వరకు అమెరికా, బర్మింగ్‌హామ్ నగరంలో నిర్వహిస్తున్న వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ 2025లో పాల్గొ న్నారు.షాట్‌పుట్ ట్రాక్ అండ్ ఫీల్డ్ (35o వయో వర్గం) లో మన రాష్ట్రం నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన, బ్రాంజ్ మెడల్ సాధించి దేశానికి, రాష్ట్రానికి, మన జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఇది కామారెడ్డి జిల్లా పోలీస్‌కు గౌరవకారణం. ప్రతిభావంతులకు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది అంటూ అభినందనలు తెలిపారు.

## వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు

- షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం





వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 03 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గురువారం విద్యార్థులకు షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై దాడులు, ఫోక్సో చట్టం, బాల్యవివాహాలు, మొబైల్ ఫోన్ వాడకం వల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే 100, 1098కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి,కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య , వెల్దుర్తి ఏఎస్‌ఐ సాదత్ మియా,షీ టీం గంగామణి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ సౌమ్య, శ్రీలత, లావణ్య కళాశాల లెక్చరర్స్ నర్సింలు , మదన్ మోహన్, స్వామి, మహేష్ ,నాందేవ్, ప్రణవ్, రసజ్ఞ, శ్రీనివాస్, సునీల్, మాలతీదేవి, రేణుకా దేవి, అక్బర్ నాన్,పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, చార్లెస్, రాము,నర్సింహా రెడ్డి, అర్చన, వెంకట్ రెడ్డి, జయసుధ,శైలజ పద్మజ,నవనీత, అమూల్య, రాధిక, వాణిశ్రీ, మహేష్,రాజు, టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎల్లుండి రామచందర్ రావు బాధ్యతలు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 03 తెలంగాణ పత్రిక : తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రావు ఎల్లుండి చేపట్టనున్నారు. ఉ.10 గంటలకు బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.ముందుగా గన్పార్క్ అమరవీరులస్తూపం వద్ద నివాళి అర్పించిన అనంతరం బాధ్యతలు చేపడుతారు.అనూహ్య పరిణామాల మధ్య బిజెపి హైకమాండ్ ఆదేశాల మేరకే ఆయనను పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన విషయం తెలిసినదే..ఆ తర్వాత భాగ్యలక్ష్మి అమ్మవారిని రామచందర్‌రావు దర్శించి కోనున్నారు.

# కార్యదర్శి పై ఫిర్యాదు అవాస్తవం

- ఎంపీడీవో దామోదర్ కు వినతిపత్రం అందించిన గ్రామస్తులు



చిన్నశంకరంపేట జులై 3 (తెలంగాణ పత్రిక ) : చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో కొంతమంది గ్రామ కార్యదర్శి పద్మ పై ఫిర్యాదు చేశారని ఈ ఫిర్యాదు పై ఎలాంటి చర్యలు తీసుకోరాదని కోరుతూ గురువారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో దామోదర్ కు మాజీ ఎంపీటీసీ ఉప్పలపు శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గ్రామస్తులు తో వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 18 నెలల నుండి గ్రామపంచాయతీ సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో గ్రామాభివృద్ధి కోసం గ్రామ కార్యదర్శి గ్రామాభివృద్ధికి నిష్టతో, నిజాయితీతో ప్రజలలో మమేకమై పనిచేస్తున్నారని కొంతమంది గ్రామస్తులు అసత్యపు ఆరోపణలు ఫిర్యాదు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. స్వప్రయోజనాలు కోసం కొంతమంది అవినీతి చర్యలకు అడ్డుకట్ట వేయడానికి నిరోధించేందుకు తీసుకున్న ప్రతికార చర్యగా ప్రతిఘటిస్తూ, నీతి నిజాయితీగా నిష్పక్షపాతంగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి పద్మపై ఎలాంటి చర్యలు తీసుకురా తీసుకోవద్దని ఎంపీడీవో దామోదర్ వినతిపత్రం అందించినట్లు తెలిపారు

## ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి



(15000)రూపాయల చెక్కులను బాధితులకు అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 03) :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈ రోజు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం, ఆదేశాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, కట్ట మల్లవ్వ, (3600 0),మొం ఐనొద్దీన్,

# ఎస్సై సాయి కృష్ణను వెంటనే సస్పెండ్ చేయాలి

- సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్



కొత్తగూడెం ఆర్ సి జులై 3 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మాటాడుతూ సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ మరియు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి ఆధ్వర్యంలో సైదాబాద్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. సైదాబాద్ ఎస్సై సాయి కృష్ణ సింగరేణి కాలనీలోని ఒక గిరిజనుడి సివిల్ భూమి మ్యాటర్లో తల దూర్చి వారిని బెదిరించి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టారు ఈ అక్రమ అరెస్టు గురించి సైదాబాద్ పోలీస్ స్టేషన్ కి వెళ్లిన సేవాలాల్ బంజారా సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి ఎస్సై సాయి కృష్ణ ను ఇది సివిల్ మ్యాటర్ గిరిజనుడు ను ఎందుకు అరెస్టు చేశారని అడిగితే ఆమెతో అసభ్యకరంగా మాట్లాడి ఆమెను పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టి సెల్ ఫోను గుంజుకొని అవమానించాడు ఒక గిరిజన సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలను అవమానించిన ఎస్సై సాయి కృష్ణను వెంటనే సస్పెండ్ చేయాలి వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి లేని పక్షంలో సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతాం అని సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావణ్య ప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు

# ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డుకు ఇల్లంతకుంట మండల సమాఖ్య ఎంపిక

- ఆగస్టు 15న దేశ రాజధానికి రావాలని ఆహ్వానం
- అభినందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా






ఇల్లంతకుంట జూలై 3 తెలంగాణ పత్రిక :స్వయం సహాయక సంఘాలకు విశిష్ట సేవలందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైంది. వచ్చే నెల ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న అవార్డుల ప్రధాన ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానం అందింది. జిల్లాలోని మండల సమాఖ్య జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక అవడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. వారిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలోని ఆదర్శ మండల సమాఖ్య ఎస్ హెచ్ జి స్వయం సహాయక సభ్యులకు సేవలందిస్తోంది. ఈ మండల సమాఖ్య పరిధిలో 46 విలేజ్ ఆర్గనైజేషన్(వీ ఓ)లు ఉండగా 1103 స్వయం సహాయక సంఘాలు 11వేలకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు.ఆర్థిక, సామాజిక సేవలు అందిస్తూ.
ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదేళ్ల కు పైగా ఎస్ హెచ్ జి సభ్యులకు రుణాలు అందించడం వాటిని క్రమం తప్పకుండా చెల్లించేలా చూడడం సభ్యులకు భీమా కల్పించడం తదితర సేవలు అందిస్తుంది. ఎస్ హెచ్ జీ సభ్యులు వివిధ వ్యాపారాల్లో రాణించేలా నిరంతరం శిక్షణ, సలహాలు అందిస్తున్నారు. అలాగే సామాజిక బాధ్యత కింద అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, నీటి వనరుల సంరక్షణ ప్లాస్టిక్ వినియోగించవద్దని, సైబర్ మోసాలకు గురి కావద్దని తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు మహిళా సంఘాల సభ్యులు జీవనోపాదులు పెంచే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.22 సీఎల్ఎఫ్ లు ఎంపిక దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందిస్తున్న మండల సమాఖ్యలకు అవార్డులు అందించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమాఖ్యల పనితీరును పరిశీలించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ లో భాగంగా ఉత్తమ సేవలు అందిస్తున్న మండల సమాఖ్య లను గుర్తించి ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డు 2024 ప్రధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి 22 మహిళా సంఘాలను ఎంపిక చేసింది. అవార్డులకు దేశంలోని ఆరు రీజియన్ల పరిధిలో 22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు(సీఎల్ ఎఫ్)లు ఎంపిక కాగా.. సదరన్ రీజియన్ కింద రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య రెండో స్థానంలో నిలిచి ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు లేఖ అందింది. రానున్న ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట వద్ద నిర్వహించనున్న అవార్డుల ప్రదాన ఉత్సవానికి రావలసిందిగా ఆహ్వానం అందింది. ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అక్కడికి వెళ్లి అవార్డును స్వీకరించనున్నారు. కలెక్టర్ అభినందనలు
ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలందించి జాతీయస్థాయి అవార్డుకు ఎంపికవడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి, అలాగే మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. దీనికి కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

# ఏసీపీ మాధవిని మర్యాదపూర్వకంగా కలిసిన జయన్న ఫౌండేషన్

- ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి




హుజురాబాద్ జూలై 03 (తెలంగాణ పత్రిక): హుజూరాబాద్ ఏసీపీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత - జయపాల్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సరిత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడటంలో మాధవికి మంచి పేరు ఉందని, అలాగే భవిష్యత్ లో మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ నెల 7న మండలంలోని చెల్పూర్ లో జరిగే కంటి వైద్య శిబిరానికి హాజరు కావాలని ఏసీపీని కోరారు.

## హేమచంద్రపురం గ్రామపంచాయతీలో పాతూరు ముత్యాలమ్మ గుడి దగ్గర వల్లభు కృష్ణ జ్ఞాపకార్థం బల్లలు ఆవిష్కరణ






- ఏర్పాటు చేపించిన. టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు తరాలు మహేష్ యాదవ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. హేమచంద్రపురం గ్రామపంచాయతీ నందు. పాత ముత్యాలమ్మ గుడి వద్ద. వల్లభు కృష్ణ జ్ఞాపకార్థం సందర్భంగా. బల్లలు స్పాన్సర్ చేసిన వారికి. వారి కుటుంబ సభ్యులకు. అభినందనలు తెలియజేసిన. గ్రామ పెద్దలు. టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు తరాల మహేష్ యాదవ్. వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమంలో. ఎల్లావుల పాపారావు యాదవ్. మాగం నరేష్ యాదవ్. కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఖాతాదారులకు భీమ యువజన అవగాహన సదస్సు






తెలంగాణ పత్రిక: జులై 03 ఖమ్మం స్టాపర్/ఏన్కూర్‌బీ :ఏన్కూర్ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ బాదావత్ జగన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎస్బిఐ ఖాతా గురించి పూర్తి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది ప్రవీణ్ బ్యాంకు ఖాతాల యొక్క ఉపయోగాల గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు.అనంతరం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ గురించి వివరించారు. 20 రూపాయలకే రెండు లక్షల ప్రమాద బీమా 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు గల బ్యాంకు ఖాతాదారులందరికీ ఈ భీమా సౌకర్యం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రమాదం కారణంగా, శాశ్వత వైకల్యానికి కూడా ఈ భీమ వర్తిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయసు గల బ్యాంకు ఖాతాదారులందరికి ఒక సంవత్సరానికి 430 రూపాయలతో రెండు లక్షల జీవిత బీమా లభిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని చేరవేసి వెంటనే ఈ బీమా సౌకర్యాన్ని పొందాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు ఎస్బిఐ బ్యాంకులో ఖాతా తెరవకపోతే వెంటనే దగ్గరలో గల ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రంలో ఖాతాను తెరవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ప్రవీణ్, సతీష్, నరసింహ ,వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకులు సందీప్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో బర్రెంకల కుంట

- చెరువులు,కుంటలను పూడ్చేస్తున్న రియల్టర్లు
- శిఖం భూమిలో యథేచ్ఛగా పనులు
- రాత్రికి రాత్రే మట్టి పోసి చదును చేస్తున్న వైనం





**నార్సింగి జులై 03 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం నుంచి మీర్జాపల్లి వెళ్ళే దారిలో రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 624 లో 5 ఎకరాల 14 గంటల విస్తీర్ణం లో బర్రెంకల కుంట ఉండగా ప్రస్తుతం కుంట దాదాపు పూర్తిగా కబ్జాకు గురయ్యింది.కబ్జా కు కాదేదీ అనర్హం అన్నట్టుగా కొందరు స్వార్థ పరులు కుంటలను సైతం కబ్జా చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడి భూమి మార్కెట్ విలువ ఎకరాకు దాదాపు కోటి వరకు ఉంది,దీనితో రియల్టర్లు కబ్జా కోరులు కుంట పై కన్నేశారు.రాత్రికి రాత్రే కుంటను పూడ్చేసి అనుమానం కలగకుండా జేసిబి లతో చదును చేసి, పోలాలుగా చిత్రీకరిస్తున్నారు.కుంట కబ్జా విషయమై ఇరిగేషన్ శాఖ అధికారులకు ప్రశ్నించగా కొద్ది సంవత్సరాల క్రితం జియో ట్రాకింగ్ ద్వారా కుంటలను గుర్తించి తమ శాఖ రికార్డులలో పొందు పరచామని, అక్కడక్కడ సాంకేతిక లోపాల కారణంగా కొన్ని కుంటలు తమ రికార్డుల్లోకి రాలేవని తెలిపారు. రికార్డులలో రాని వాటిలో బర్రెంకల కుంట ఒకటని కుంట కబ్జా విషయం తమ దృష్టి వచ్చిందని అన్నారు. విషయం తెలిసిన అనంతరం కుంట క్షేత్ర స్థాయి పర్యటనలో కబ్జా విషయాన్ని గుర్తించామని అన్నారు.తమ రికార్డులలో లేకున్నా కుంట కబ్జా విషయాన్ని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ లకు తెలిపి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు.కుంట కబ్జా పై తహశీల్దార్ షేక్ కరీంను వివరణ కోరగా రెవెన్యూ రికార్డులో
కుంట విస్తీర్ణం 5.14 ఎకరాగా నమోదు అయి ఉందని దానిని ఇరిగేషన్ శాఖ కు బదిలీ చేయడానికి ఇరిగేషన్ శాఖ అధికారులకు బదిలీ కోరుతూ అధికారిక పత్రం సమర్పించాలని చెప్పామని దాని పై కలెక్టర్ కార్యాలయం లో సంప్రదించి కుంటను ఇరిగేషన్ శాఖ పరిధిలోకి బదిలీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ భూములు,చెరువులు,కుంటలు కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,కబ్జా కోరుల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎల్బి స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి

- జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు



**జమ్మికుంట జూలై 03 (తెలంగాణ పత్రిక) :**హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ అంబాల రాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.ఈ సభకు జమ్మికుంట మండలం నుండి మేధావులు కార్మికులు కర్షకులు దళితులు బీసీలు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు.జై బాపు.జై భీమ్.జై సంవిధాన్.అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో,రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న దళిత బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దళితలకు బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తున్నారు కేంద్రం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది మరియు బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పోటీ చేసే అభ్యర్థులకు 42% రిజర్వేషన్ అవకాశం కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసే ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ లాడ్జిని సీజ్ చేసిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి



OFFICE OF THE MUNICIPAL COUNCIL, VEMULAWADA
DISTRICT:RAJANNA SIRCILLA

TO WHOMSOEVER IT MAY CONCERN

G1/DTF/820/MCV/2025, Dt: 03-07-2025

Sub: Vemulawada Municipality - Town Planning Section - representation from office of the Asst. Superintendent of police to seize the S R R private lodge situated at opposite Nandhishwara choultri Vemulawada town- Requested to make it convenient to attend – Regarding

Ref: 1.. A letter from office of the Asst. Superintendent of police Cr. No.49/2025
2.Cr. No.49/2025 U/s.137 (2), 64 (2) (m), 65 (1), 88 r/w 49 BNS & Sec.5 (1) r/w 6 (1), 17 of POCSO Act-2012 and Sections 3 (1) (w) (i), (ii), 3 (2) (V) of SC/STS (POA) Amendment Act-2015 of PS Rudrangi.
4. Letter addressed to District Task Force and Kothapalli Sai @ Sai Charan S/o Late Ashok 01-07-2025

-oo0oo-

With regard to the above subject and reference cited, Asst. Superintendent of police, Vemulawada has submitted a representation to Commissioner, Vemulawada Municipality stating that the accused Kothapalli Sai @ Sai Charan S/o Late Ashok, 23 yrs, Caste: Goud (BC-B), Occ: lease holder of Sri Rajarajeshwara Private lodge (S.R.R) at Vemulawada, native of H.No.3-10, Arepalli, (v) Kothapalli Mandal of Karimangar district, residing at H.No. 1-2-14/5, S.R.R private lodge, Jathara Ground area, Vemulawada Town & Mandal has been taken a building bearing house No. 1-2-14/5, from it's owner as lease basis situated at opposite Nandhishwara Choultri, Vemulawada town in the name and style of S.R.R private lodge. But the above said lease holder indulging unlawful and illegal activities by giving rooms to the minors, vagabonds and unknown persons without taking nor verifying their identity and not maintaining proper records, resulting a criminal case registered vide reference cited above and he was arrested on 30.05.2025 and presently lodged in district prison, Karimnagar.and further requested to seize the above said SRR private lodge Vemulawada town to curb illegal and unlawful offences.

Therefore, Letters had been addressed to District Task Force, Vemulawada i.e., Deputy Superintendent of Police, Vemulawada, the Revenue Division Officer, Vemulawada, to the District Fire Officer, Vemulawada,



Executive Engineer, R&B Department, Rajanna Sircilla and also to Kothapalli Sai @ Sai Charan S/o Late Ashok regarding seizure of the subject building on 03-07-2025 @3.00 PM

The Seizing was conducted in the presence of

| | | | |
|---|---|---|---|
| 1. | G. Abhinav | TPO | |
| 2. | K. Srinivas | RI, o/o MPO Urban | |
| 3. | B Vinod | TPBO | |
| 4. | Pasha | PC, o/o SHO, Vmd | |
| 5. | | | |
| 6. | | | |

In this regard, it is informed that any attempt to break the official seal affixed on the premises without prior authorisation from the competent authority will be viewed seriously, and appropriate action will be initiated under the provisions of the Telangana Municipalities Act, 2019. Further, the matter will also be referred to the Station House Officer, Vemulawada, to take necessary legal action as per the rules in force.

Commissioner
Vemulawada Municipality

**వేములవాడ, జూలై, 03, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణంలో జాతర గ్రౌండ్ ఏరియాలో నందీశ్వర కాంప్లెక్స్ కు ఎదురుగా సాయి చరణ్ అనునాథుడు శ్రీ రాజరాజేశ్వర ప్రైవేట్ లాడ్జిలు నడుపుతూ గత కొద్ది రోజులుగా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని ఎటువంటి సరియైన ధృవపత్రాలు లేకుండా అధిక డబ్బులకు ఆశపడి కిరాయిలకు ఇస్తున్నాడని ఈ క్రమంలో గత కొద్ది రోజుల క్రితం తప్పుడు ధ్రువపత్రాలు చూపి ఒక మైనర్ అమ్మాయిని అట్టి లాడ్జికి తీసుకురాగా అట్టి గుర్తింపు పత్రాలు సరిగా చూడకుండా వారికి రూమ్ కిరాయికి ఇవ్వగా తదుపరి ఇట్టి విషయంలో రుద్రంగి పోలీస్ స్టేషన్ నందు పోక్సో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినదని పై అధికారుల ఉత్తరుల మేరకు ఈరోజు అట్టి లాడ్జిను సీజ్ చేయడం జరిగింది అని వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి తెలిపారు.

# గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా రెపరెప

- రవి మాదిగ ఆదేశాలతో జెండా దిమ్మెలు నిర్మాణాలు
- ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ వేడుకలు



**అశ్వరావుపేట జులై 3 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని పట్టణ మరియు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలు రెపరెప లాడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి ఇన్చార్జి రవి మాదిగ పిలుపునివ్వడంతో గురువారం మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో జెండా దిమ్మ పునాదులకు నాంది పలికారు ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధనకై మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేసి రిజర్వేషన్ ఫలితాలు సాధించుకున్నామని ఈ ఫలితాలన్నీ రాష్ట్రస్థాయిలో ఎస్సీ వర్గాలకు అందే విధంగా ప్రభుత్వ శాఖలు ప్రజాప్రతినిధులు పనిచేయాలని గ్రామస్థాయి వరకు జాతి బిడ్డలకు వందేళ్లు భవిష్యత్తు ఉండే విధంగా పోరాట ప్రస్తావం జరిగిందని అదే క్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అణగారిన కులాలకు హక్కులకై పోరాటం చేసి అనేక ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించామని కొని ఆడారు అలాగే గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు పునర్నిర్మాణం చేసే ప్రక్రియ ఉందని జులై ఏడో తారీఖున అలాగే 31 వ తారీకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం దినోత్సవం ఘనంగా జరిపించేందుకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొల్లేటి పకీరయ్య తో పాటు వేల్పుల నాగమల్లేశ్వరరావు సుదర్శన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలి

- ఉన్నత స్థానాలకు ఎదిగి తమ గ్రామాల పేరును కీర్తి ని పథాక స్థాయికి చేర్చాలి.
- చెడు వ్యసనాల బారిన పడకుండా, సన్మార్గం వైపు పయనించాలని సూచన





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జులై 03 :-** బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలి.మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్, ఆన్లైన్ బెట్టింగ్ల లపై అవగాహన కార్యక్రమం. బోథ్ మండలం కౌట బి గ్రామం లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం.పాల్గొన్న గ్రామ యువత, ప్రజలు, విద్యార్థులు.జిల్లా పోలీసు మరియు వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు, బహుమతులు అందజేత.యువత సన్మార్గం వైపు పయనిస్తూ చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు సాయంత్రం బోత్ మండలం కౌట బి గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని యువతకు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటగా జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు, ఆదిలాబాద్ జిల్లా నందు ప్రస్తుతం జరుగుతున్న స్థితిగతులపై మరియు బోథ్ మండలంలో ఉన్న యువత ప్రజలు మొబైల్ ఫోన్ వాడకం వినియోగం ఎక్కువగా జరుగుతున్న వాటిపై జిల్లా ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. గ్రామంలోని ఎందరో మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. యువతకు మాదకద్రవేయులపై అవగాహన కల్పించి వాటి బారిన పడితే కలిగే అనర్ధాలపై వివరించారు. ముఖ్యంగా విద్యార్థినిలకు అండగా ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఎలాంటి సహాయ సహకారమైన 871265953 నెంబర్ కి సంప్రదించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై గంజాయి మరియు మాదకద్రవ్యాలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి అవలంబించడం జరుగుతుందని. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు మెసేజ్ యువర్ ఎస్పీ అనే కార్యక్రమంలో ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కి సమాచారం అందించవచ్చని తెలిపారు. యాంటి డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులచే మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేయించి వారిని యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలని తెలిపారు. గంజాయి పండించిన వ్యాపారం చేసిన సేవించినా చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ప్రభుత్వం ద్వారా వచ్చే ఎలాంటి లబ్ది వారికి చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**ఇల్లంతకుంట జూలై 3 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపిన వివరాలు ప్రకారం
ఇల్లంతకుంట మండలం, గాలిపెల్లి గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్ తండ్రి పర్శయ్య వయసు 40 సంవత్సరాలు అను వ్యక్తి గతంలో పెళ్లి అయి విడాకులు అయినవి, గత 13 సంవత్సరాలుగా అతను చీర్ల వంచ గ్రామంలో తన అక్క అయిన రాజవ్వ వద్ద ఉంటున్నాడు , అతనికి కళ్ళు సరిగ్గా కనిపించవు మరియు ఒంటరితనంతో ఏ పని చేయకుండా ఉంటున్నాడు గత రెండు రోజుల క్రితం తన సొంత గ్రామం అయిన గాలి పెల్లి తన అన్న ఆయన ఫిర్యాదు దండు ఎల్లయ్య వద్దకు వచ్చినాడు. తేదీ 2. బుధవారం రాత్రి అందరూ నిద్రించిన తర్వాత జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఈ విషయం గురించి మృతుడి అన్న అయినా దండు ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేయుచున్నాము ఎస్సై తెలిపారు.

# అమరజీవి బరిగెల సాయిలు 72 వ జయంతి సందర్భంగా మొక్కను నాటిన సతీమణి బరిగెల సంపూర్ణ

- మొక్కను అందజేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే ప్రశంసలు పొందిన మొక్కల రాజశేఖర్






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 3 (తెలంగాణ పత్రిక) :**కొత్తగూడెం : ప్రజా నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు, కార్మి వర్గానికి అమరజీవి బరిగెల సాయిలు అందించిన సేవలు శాశ్వతమని, అయన జీవితం నేటితరం నాయకులకు ఆదర్శమని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే "మన్ కి బాత్"కార్యక్రమంలో ప్రశంసలు పొందిన కే ఎన్ రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సిపిఐ, ఏఐటియుసి, మాజీ రాష్ట్ర నాయకులు, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బరిగెల సాయిలు 72 వ జయంతి సందర్భంగా గురువారం బరిగల సాయిలు సతీమణి బరిగెల సంపూర్ణ నూరు వరాల మొక్కను ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యుల సమక్షంలో నాటి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో అమరజీవి బరిగెల సాయిలు కుటుంబ సభ్యులు సతీమణి సిపిఐ జిల్లా నాయకురాలు బరిగెల సంపూర్ణ, ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్, బరిగెల ప్రవీణ్ కుమార్, ఎస్.పద్మలత, బి.శ్రీలత, బి. హరీష్ కుమార్, బి. సాయి లోకేష్ కుమార్, ఎస్.సాయి వర్ధిని, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీ మియా పరీక్షలు డాక్టర్ శ్రీ హర్ష



**తెలంగాణ పత్రిక, జూలై 03 ఖమ్మం స్టాపర్ /వైరా:** జిల్లా కలెక్టర్, డీఎంహెచ్వో ఆదేశాల మేరకు సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు లోపు వయసు గల గిరిజన ప్రజలకు ఫస్ట్ పేజ్ లో సికిల్ సెల్ ఎనీ మియా స్క్రీనింగ్ టెస్ట్ లను నిర్వహించటం జరిగిందని వైరా ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు బత్తినేని శ్రీహర్ష అన్నారు. గురువారం మండలంలోని ముసలిమడుగు గ్రామంలో పేజ్ టు లో ముసలిమడుగు గిరిజన రెసిడెన్షియల్ లో సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మొదటి ఫేసులో 500 మందిని టెస్టులు చేయగా అందులో ముగ్గురు సికిల్ సెల్ ఎనీమియా ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని,
అలాగే రెండో పేజీలో తాటిపూడి గ్రామంలోనీ ఎస్ టి కాలనీలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా అందులో ఒకరిని గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు .మండల వ్యాప్తంగా ఉన్న 15 సబ్ సెంటర్లో మొత్తం 1315 మంది గిరిజనులను టెస్ట్ చేసామని, ఈ స్క్రీనింగ్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వ్యక్తులకు నిర్ధారణ కొరకు రక్త పరీక్ష నమూనాలను టీ హబ్ కి పంపించి పరీక్షలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ అక్షిత, ఏఎన్ఎం విజయ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# టైక్వాండోలో జాతీయ పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 03 :**టైక్వాండో ఫెడరేషన్ అఫ్ ఇండియా,తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత నెల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదోవ ఓపెన్ నేషనల్స్ ఛాంపియన్షిప్ లో మన జిల్లాకు మెడల్స్ సాధించిన ఆమె చూర్ టైక్వాండో అసోసియేషన్ కి చెందిన 38 క్రీడాకాలను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మెడల్స్ సత్కారించి అభినందించారు.
ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయిలో 24 గోల్డ్ మెడల్స్,11 సిల్వర్ మెడల్స్, 3 బ్రౌన్స్ మెడల్స్ సాధించడం ఇందూర్ జిల్లాకే గర్వకారణం అన్నారు.నిజామాబాద్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఇందూర్ క్రీడాకారులు తెలంగాణలో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.
క్రీడాకారులు క్రీడాలతో పాటు విద్యలో కూడా ఉత్తీర్ణత సాధించాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అవరోదించగలుగుతారని అన్నారు.క్రీడాకారులను ప్రోత్సాహించేల వారికి అండగా ఉంటానని త్వరలో మన జిల్లాలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించే క్రీడాకారులను తయారు చేసి ఇందూర్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న టైక్వాండో మాస్టార్ ను మనోజ్ ను అభినందించారు.
ఈ కార్యక్రమంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**సంగారెడ్డి జులై 3 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి. మాణిక్యం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ. దొడ్డి కొమురయ్య గారి వర్థంతి వేడుకలు జులై 4వ తేదీన శుక్రవారం ఘనంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేసినట్లు బీసీ సంక్షేమ అధికారి జగదీష్, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి హనుమాన్ ఆలయం సమీపంలో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి అధికారులు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని బీసీ సంక్షేమ అధికారులు పిలుపునిచ్చారు.

# ఎస్సై కి ఆత్మీయ సత్కారం

- గంభీరావుపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 3 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రమాకాంత్ ని గురువారం రోజున గంభీరావుపేట ముదిరాజ్ సంఘ అధ్యక్షులు పిట్ల నర్సింలు ఆధ్వర్యంలో ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఎస్సై ని కలిసిన వారిలో ముదిరాజ్ సంఘ సభ్యులు పిట్ల బాబు, నాగారపు దేవేందర్, ఈరవేణి సంజీవ్, దండవేని మీను, ఈరవేని నర్సింలు, కర్నాల శ్రీనివాస్, పిట్ల బాలరాజు, నాగయ్య తోపాటు సభ్యులు పాల్గొన్నారు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143